

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 16-3-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 347 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: విదియ సా.4.59 తదుపరి తదియ; నక్షత్రం: హస్త ఉ.11.45 తదుపరి చిత్త; వర్జ్యం: రా.8.45-10.33; అమృతఘడియలు: తె.ఉ.6.49; దుర్ముహూర్తం: సా.4.46-5.33; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.25; సూర్యాస్తమయం: 6.21 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



పన్ను పోటు తగ్గించే ఫిక్స్‌డ్ డిపాజిట్లు



తొందర పడితే బెటర్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ముగింపు దగ్గర పడుతోంది. దీంతో ట్యాక్స్ ప్లానింగ్ కూడా చివరి దశకు చేరిందని చెప్పాలి. పాత పన్ను చెల్లింపు విధానంలో ఉండి.. ఇంకా ఎవరైనా తమ ట్యాక్స్ ప్లానింగ్ పూర్తి చేయకపోతే వెంటనే బ్యాంకులు, పోస్టాఫీసులు అందించే పన్ను ఆదా చేసే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (టీఎస్‌బీఎఫ్‌డీ)పై దృష్టి పెట్టడం మంచిది. ఈ ఎఫ్‌డీలు పన్ను పోటు తగ్గించడంతో పాటు ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయాన్ని ఇస్తాయి.

దేశంలో వడ్డీ రేట్ల పెరుగుదలకు దాదాపుగా తెరపడింది. ఫిబ్రవరి నెల రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠ స్థాయి 3.6 శాతానికి దిగొచ్చింది. దీంతో ఏప్రిల్‌లో జరిగే ద్రవ్య పరపతి విధాన సమీక్ష (ఎంపీసీ) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రెపో రేటును మరో పావు శాతం (0.25%) తగ్గిస్తుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే బ్యాంక్ ఎఫ్‌డీల పైనా వడ్డీ రేట్లు తగ్గుతాయి. మరోవైపు ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో ఏ మాత్రం నష్టభయాన్ని (రిస్క్) భరించ లేని మదుపరులకు సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (టీఎస్‌బీఎఫ్‌డీ)పై దృష్టి పెట్టడం మంచిది.

అర్హత: ఇది కూడా ఒకరకమైన ఫిక్స్‌డ్ డిపాజిట్టే. కాకపోతే సెక్షన్ 80సీ కింద ఏటా ఈ ఎఫ్‌డీ పెట్టుబడులకు రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. అవిభక్త హిందూ కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), దేశంలోనే నివసించే భారతీయులు ఈ ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీల్లో మదుపు చేయవచ్చు. భాగస్వామ్య సంస్థలు, కంపెనీలు, ట్రస్టులకు మాత్రం ఈ ఎఫ్‌డీల్లో మదుపు చేసే అర్హత లేదు. వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా పన్ను చెల్లింపుదారులు ఈ ఎఫ్‌డీల్లో ఇన్వెస్ట్ చేయవచ్చు. మైనర్లు కూడా పెద్దలతో కలిసి ఈ ఎఫ్‌డీల్లో మదుపు చేయవచ్చు. అయితే ఉమ్మడిగా మదుపు చేస్తే ఫస్ట్ హోల్డర్‌కు మాత్రమే పన్ను మినహాయింపు లభిస్తుంది.

వడ్డీ చెల్లింపు: నెలనెలా లేదా మూడు నెలలకు ఒకసారి ఈ ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలపై వడ్డీ చెల్లిస్తారు. ఏ ఆప్షన్ కావాలన్నది డిపాజిటర్లే ఎంచుకోవాలి. ఎంచుకున్న ఆప్షన్ ప్రకారం ఆ టైమ్‌కు వడ్డీ ఆదాయం నేరుగా వారి ఖాతాల్లో జమవుతుంది. ఒకవేళ వద్దనుకుంటే ఈ మొత్తాన్ని అసలులో తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు.

పరిమితులు: ఈ ఎఫ్‌డీల్లో కనీస పెట్టుబడి రూ.100. ఆ తర్వాత రూ.100 చొప్పున ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షలు మించకుండా మదుపు చేయవచ్చు.

బదిలీ: ఈ ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీని ఒక ఊరి నుంచి మరో ఊరికి లేదా ఒక బ్యాంక్ లేదా పోస్టాఫీస్ బ్రాంచీ నుంచి మరో బ్రాంచీకి బదిలీ చేసుకోవచ్చు. కాబట్టి తరచూ బదిలీలు ఉండే ఉద్యోగులకు ఇది అత్యంత అనుకూలం.

వడ్డీ రేటు: ఈ డిపాజిట్లపై ఒక్కో బ్యాంక్ ఒక్కో వడ్డీ రేటు చెల్లిస్తుంది. ప్రస్తుతం బ్యాంకులు ఈ డిపాజిట్లపై 6.5 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ చెల్లిస్తున్నాయి. నాన్-సీనియర్ సిటిజన్లతో పోలిస్తే ఆరు పదుల వయసు పైబడి సీనియర్ సిటిజన్లకు ఈ ఎఫ్‌డీలపై అర శాతం (0.5%) వరకు అధిక వడ్డీ చెల్లిస్తారు.

లాక్ ఇన్ పీరియడ్

ఈ ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీల లాక్ ఇన్ పీరియడ్ ఐదేళ్లు. అంటే ఈ ఐదేళ్ల పాటు ఈ ఎఫ్‌డీలను వెనక్కి తీసుకునే అవకాశం ఉండదు. అలాగే ఈ ఎఫ్‌డీల హామీపై ఎలాంటి రుణాలు గానీ, ఓవర్ డ్రాఫ్ట్ గానీ తీసుకునే అవకాశమూ లేదు. వీటికి ఆటో-రెన్యూవల్ ఆప్షన్ కూడా ఉండదు. కాబట్టి గడువు ముగిసిన వెంటనే ఈ ఎఫ్‌డీలను వెనక్కి తీసుకోవాలి. అయితే గడువు ముగిసిన వెంటనే మరో ఐదేళ్లకు ఎఫ్‌డీని రెన్యూవల్ చేసుకోవచ్చు.

ఎవరికి అనుకూలం ?

ఆయా వ్యక్తుల వయసు, ఆర్థిక లక్ష్యాలు, నష్టాలు భరించే శక్తి (రిస్క్), వేచి ఉండగల కాలం, ప్రస్తుత-భవిష్యత్ ఆదాయ అంచనాల ఆధారంగా మదుపరులు ఈ ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలను ఎంచుకోవాలి. అసలుకు ఏ మాత్రం ఢోకా లేకుండా పన్ను ఆదా కోరుకునే మదుపరులకు ఈ ఎఫ్‌డీలు అత్యంత అనుకూలం. సీనియర్ సిటిజన్లు, రిటైర్మెంట్‌కు దగ్గర పడుతున్న వారికి ఇవి అనుకూలమని చెప్పాలి. ఇక పాత పన్ను చెల్లింపు విధానంలో ఉండి, పెట్టుబడుల అసలుకు ఢోకా లేకుండా పన్ను ఆదా కోరుకునే ఉద్యోగులు, వృత్తి నిపుణులూ ఈ ఎఫ్‌డీలపై ఒక కన్నేయడం మంచిది.

జాగ్రత్తలు: అన్ని గుడ్లూ ఒకే బుట్టలో పెట్టకూడదనేది సామెత. ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలకూ ఇది వర్తిస్తుంది. అధిక వడ్డీకి ఆశపడి ఉన్న నాలుగు రాళ్లూ ఒకే బ్యాంకులో కాకుండా రెండు మూడు బ్యాంకుల్లో ఎఫ్‌డీ చేయడం మంచిది. దీనివల్ల ఎంత డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం కవరేజీ ఉన్నా, ఒక బ్యాంక్ దివాలా తీసినా మరో బ్యాంక్ ఎఫ్‌డీ ఆదుకుంటుంది.

పన్ను ప్రభావం

ఈ ఎఫ్‌డీలపై వచ్చే వడ్డీ ఆదాయాన్ని 'ఇన్‌కమ్ ఫ్రమ్ అదర్ సోర్స్'గా పరిగణించి ఆయా వ్యక్తుల ఆదాయ శ్లాబుల ప్రకారం పన్ను విధిస్తారు. సీనియర్ సిటిజన్లకు వచ్చే వార్షిక వడ్డీ ఆదాయం రూ.లక్ష మించినా, ఇతరులకు వచ్చే వడ్డీ ఆదాయం రూ.50,000 మించితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. పాన్ నంబరు సమర్పించకపోతే మాత్రం 20 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే నాన్-సీనియర్ సిటిజన్లు ఫామ్ 15జీ, సీనియర్ సిటిజన్లు ఫామ్ 15హెచ్ సమర్పించడం ద్వారా ఈ టీడీఎస్ పోటు నుంచి తప్పించుకోవచ్చు.

ఏప్రిల్ నుంచి కొత్త టీడీఎస్ నిబంధనలు

సీనియర్ సిటిజన్లకు మరింత ఊరట

ఏప్రిల్ 1 నుంచి మూలంలో పన్ను కోత (టీడీఎస్)కు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ఈ నిబంధనలు సీనియర్ సిటిజన్లతో పాటు సాధారణ పన్ను చెల్లింపుదారులకూ మేలు చేయనున్నాయి. లాటరీల్లో జాక్‌పాట్ కొట్టే వాళ్లు, బీమా ఏజెంట్ల పైనా కొత్త నిబంధనలతో టీడీఎస్ భారం తగ్గనుంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

2025-26 కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ టీడీఎస్‌కు సంబంధించి పలు మార్పులు ప్రకటించారు. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులకు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు చాలా మేలు జరగనుంది. కమిషన్ ఏజెంట్లు, ఇన్వెస్టర్లకి కూడా ఈ కొత్త నిబంధనలు మేలు చేయనున్నాయి. ఈ మార్పులు ఏంటంటే ?



సీనియర్ సిటిజన్లకు: మధ్య తరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్ల చేతిలో మరిన్ని డబ్బులు ఉంచాలన్నది 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రధాన లక్ష్యం. ఇందుకోసం టీడీఎస్ పరిధిలోకి వచ్చే సీనియర్ సిటిజన్ల వార్షిక వడ్డీ ఆదాయాన్ని ఆర్థిక మంత్రి రెట్టింపు చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఒక బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ), రికరింగ్ డిపాజిట్ల (ఆర్‌డీ)పై వీరికి వచ్చే వార్షిక వడ్డీ ఆదాయం రూ.లక్ష లోపు ఉంటే ఆ ఆదాయానికి టీడీఎస్ వర్తించదు.

సాధారణ ప్రజలకూ ఊరట: సాధారణ ప్రజల వడ్డీ ఆదాయానికీ మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో కొద్దిగా ఊరట లభించింది. 2025 ఏప్రిల్ 1 నుంచి ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక నాన్-సీనియర్ సిటిజన్ వార్షిక వడ్డీ ఆదాయం రూ.50,000 మించకుండా ఉంటే బ్యాంకులు, ఆ వడ్డీ ఆదాయంపై టీడీఎస్ కట్ చేయవు.

లాటరీ టిక్కెట్లు, గుర్రప్పందాల ఆదాయం: లాటరీ టిక్కెట్లు, క్రాస్‌వర్డ్ పజిల్స్, గుర్రప్పందాల జాక్‌పాట్ ఆదాయానికి ఏప్రిల్ 1 నుంచి కొద్దిగా ఉపశమనం లభించనుంది. గతంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ మార్గాల్లో వచ్చే మొత్తం ఆదాయం రూ.10,000 మించితే టీడీఎస్ పడేది. ఇప్పుడు నిబంధనలు మార్చి ఒక్కో దానిపై వచ్చే వార్షిక ఆదాయం రూ.10,000 మించకుండా ఉంటే చాలని స్పష్టం చేశారు. అంటే ఒక వ్యక్తికి ఒక ఆర్థిక సంవత్సరంలో లాటరీ టిక్కెట్‌పై రూ.8,000, క్రాస్ వర్డ్ పజిల్ ద్వారా రూ.8,000, గుర్రప్పందంపై బెట్టింగ్ ద్వారా రూ.8,000 ఆదాయం వచ్చిందనుకున్నాం. పాత నిబంధనల ప్రకారం ఈ మూడింటిని కలిపి రూ.10,000కు మించిన ఆదాయంపై టీడీఎస్ కట్ అయ్యేది. ఇప్పుడు ఒక్కోదానిపై రూ.8,000 చొప్పున రూ.24,000 వార్షిక ఆదాయం వచ్చినా పైసా టీడీఎస్ కూడా కట్ కాదు.

బీమా ఏజెంట్లు, బ్రోకర్లకూ ఊరట: వివిధ రకాల కమిషన్ల ఆదాయానికి సంబంధించిన టీడీఎస్ నిబంధనలనూ బడ్జెట్‌లో సవరించారు. గతంలో ఈ వార్షిక కమిషన్ ఆదాయం రూ.15,000 మించితే టీడీఎస్ వర్తించేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.20,000కు పెంచారు. బీమా ఏజెంట్లు, స్టాక్ బ్రోకర్లకు ఇది ఎంతో కొంత మేలు చేస్తుందనడంలో సందేహం లేదు.

ఎంఎఫ్‌లు, షేర్లపై టీడీఎస్: మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) సంస్థలు, కంపెనీల నుంచి యూనిట్ హోల్డర్లు, వాటాదారులకు అందే వార్షిక డివిడెండ్ ఆదాయం గతంలో రూ.5,000 మించితే టీడీఎస్ వర్తించేది. ఏప్రిల్ 1 నుంచి ఈ మినహాయింపు పరిమితి రూ.10,000కు పెరగనుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

16వ తేదీ			
హైదరాబాద్	385	విజయవాడ	420
వరంగల్	387	గోదావరి	395
చిత్తూరు	443	విశాఖపట్నం	400
		డజను గుడ్లు రూ. 60	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	78	విజయవాడ	85
వరంగల్	78	గుంటూరు	85
కరీంనగర్	78	ఒంగోలు	85
మహబూబ్‌నగర్	78	చిత్తూరు	92
కర్నూలు	78	నెల్లూరు	97
విశాఖపట్నం	79	అనంతపురం	97
గోదావరి	85		

సన్‌రైజర్స్‌తో సీయూబీ జట్టు

కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల విడుదల



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రైవేట్ రంగంలోని సిటీ యూనియన్ బ్యాంక్ (సీయూబీ).. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్)కు ప్రత్యేక బ్యాంకింగ్ భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ మేరకు ఎస్‌ఆర్‌హెచ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఎస్‌ఆర్‌హెచ్ అభిమానులు, క్రికెటర్లు, సిబ్బంది కోసం కస్టమైజ్డ్ సేవలతో పాటు ప్రత్యేక ఆఫర్లను అందించనున్నట్లు సీయూబీ ఛైర్మన్ మహాలింగం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ ఆనంద్ తెలిపారు. ఎస్‌ఆర్‌హెచ్ అభిమానుల కోసం ప్రత్యేక పొదుపు ఖాతాలు, రుణాలు, కో-బ్రాండెడ్ క్రెడిట్, డెబిట్ కార్డులను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు విజయ్ చెప్పారు. అలాగే ఎస్‌ఆర్‌హెచ్‌కు చెందిన జెర్సీలు, క్యాప్స్, ఇతర వస్తువుల కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఎస్‌ఆర్‌హెచ్ కో-బ్రాండెడ్ క్రెడిట్, డెబిట్ కార్డుల కోసం రూపే, మాస్టర్ కార్డ్‌తో జట్టు కట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా తొలిసారిగా రూపే వర్చువల్ క్రెడిట్ కార్డ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మొత్తం నాలుగు రకాల క్రెడిట్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు విజయ్ వెల్లడించారు. ప్రస్తుతం సీయూబీ దేశవ్యాప్తంగా 840 శాఖలను నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో 90 శాఖలను కలిగి ఉందన్నారు.

ఇండస్‌ఇండ్ ఖాతాదారులూ ఆందోళన వద్దు..

బ్యాంక్ ఆర్థిక పరిస్థితి స్థిరంగానే ఉందన్న ఆర్‌బీఐ

ముంబై: హిందూజా గ్రూప్‌నకు చెందిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ తగినంత మూలధన నిల్వలను కలిగి ఉందని, బ్యాంక్ ఆర్థిక పరిస్థితి స్థిరంగానే ఉందని ఆర్‌బీఐ శనివారం ప్రకటన జారీ చేసింది. బ్యాంక్ కార్యకలాపాలనూ తామూ నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది. అలాగే, బ్యాంక్‌లో వెలుగు చూసిన అకౌంటింగ్ లోపాలకు సంబంధించి ఈ నెలాఖరులోగా నివారణ చర్యలను పూర్తి చేయాలని ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు, యాజమాన్యాన్ని ఆదేశించింది. తమ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో రూ.2,100 కోట్ల అకౌంటింగ్ వ్యత్యాసాన్ని గుర్తించామని, ఇది బ్యాంక్ విలువను దాదాపు 2.35 శాతం వరకు ప్రభావితం చేయవచ్చని ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఈ వారంలో వెల్లడించింది. దాంతో బ్యాంక్ షేరు భారీగా క్షీణించడంతో చిన్న మదుపరులు, ఇతర ఇన్వెస్టర్లు నష్టపోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఆర్థిక పరిస్థితిపై ఖాతాదారుల్లోనూ ఆందోళనలు పెరగడంతో ఆర్‌బీఐ రంగంలోకి దిగింది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	89,670 ▼	82,200 ▼	1,12,000 ▲
విజయవాడ	90,500 ▲	85,500 ▼	1,02,500 ▼
విశాఖపట్నం	88,300 ▼	80,940 ▼	1,00,900 ▼
రాజమండ్రి	89,670 ▼	82,200 ▼	1,03,600 ▲
ప్రొద్దుటూరు	89,100 ▼	82,510 ▼	1,00,800 ▲
ముంబై	86,843 ▲	79,548 ▲	98,322 ▲

కంగారు పడకండి.. ఆ ఆలోచనే లేదు

వీడ్కోలు వార్తలపై విరాట్ కోహ్లి



బెంగళూరు: క్రికెట్‌కు గుడ్‌బై చెప్పే ఆలోచన లేదంటూ ఇటీవల చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేయగా.. తాజాగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా తన రిటైర్మెంట్ వార్తలపై స్పందించాడు. ఆట నుంచి వైదొలగాలని తాను అనుకోవడం లేదని.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ జరిగిన స్పోర్ట్స్ సమ్మిట్‌లో పాల్గొన్న సందర్భంగా విరాట్ వెల్లడించాడు. 'కంగారు పడకండి. నేనెలాంటి ప్రకటనలు చేయడం లేదు. రిటైర్మెంట్‌పై ఎలాంటి ఆలోచనా చేయలేదు. ప్రస్తుతానికైతే అంతా బాగుంది. క్రికెట్ ఆడడాన్ని నేనింకా ఆస్వాదిస్తున్నా' అని 36 ఏళ్ల కోహ్లి చెప్పుకొచ్చాడు. అయితే, ఆ మధ్య ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీనే ఆస్ట్రేలియాలో తన చివరి పర్యటనగా భావిస్తున్నానని ఈ సందర్భంగా విరాట్ తెలిపాడు. 'నాలో మరో ఆసీస్ పర్యటన మిగిలి ఉండకపోవచ్చు. అందుకే గడచిన జ్ఞాపకాలతో ఎంతో ప్రశాంతంగా ఉంటా. కెరీర్‌కు వీడ్కోలు పలికాక ఏం చేయాలో కూడా నాకు తెలియదు. ఈ మధ్య సహచరులు కొందరిని రిటైర్మెంట్ ప్లానింగ్ గురించి అడిగితే.. వారి నుంచి కూడా ఇదే సమాధానం. బహుశా పెద్ద ఎత్తున పర్యటనలు చేస్తానేమో' అని విరాట్ అన్నాడు.

ఆ ఒక్క మ్యాచ్ కోసం రిటైర్మెంట్ వెనక్కి తీసుకుంటా!

ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పిన కోహ్లి.. ఒకవేళ భారత జట్టు 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో గనక ఫైనల్ చేరితే, రిటైర్మెంట్ వెనక్కి తీసుకుంటా అని సరదాగా అన్నాడు. 'ఆ విశ్వక్రీడల్లో టీమిండియా ఫైనల్ చేరితే, ఆ ఒక్క మ్యాచ్ ఆడేందుకైనా టీ20ల్లో రిటైర్మెంట్ వెనక్కి తీసుకుంటా. ఒలింపిక్స్‌లో పతకం గెలవడమంటే అద్భుతమే కదా' అని విరాట్ చమత్కరించాడు.

టెస్టు కెప్టెన్‌గా రోహిత్ ఓకేనా?

గంభీర్ చేతిలో భవితవ్యం!



న్యూఢిల్లీ: భారత టెస్టు జట్టు సారథిగా రోహిత్ శర్మ భవితవ్యం ఇప్పుడు కోచ్ గౌతం గంభీర్ చేతుల్లో ఉందా? అంటే అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లపై టీమిండియా వరుసగా టెస్టు సిరీస్‌లను కోల్పోవడంతో రోహిత్ సారథ్యంపై విమర్శలు చెలరేగాయి. అలాగే ఆటగాడిగానూ అతను విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ ఫార్మాట్‌కు కూడా రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని కథనాలు వినిపించాయి. కానీ వాటిని రోహిత్ తోసిపుచ్చాడు. అయితే జూన్‌లో భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాలి. ఆ సిరీస్‌కు సారథిగా ఎవరనేది బీసీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బహుశా ఐపీఎల్ మధ్యలో ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఈ సిరీస్‌కు రోహిత్‌నే కొనసాగించే చాన్సుందని సమాచారం. కానీ అంతకంటే ముందు కోచ్ గంభీర్ అభిప్రాయం కూడా తీసుకోవాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. 'ఆస్ట్రేలియా టూర్ తర్వాత భారత్ టెస్టులు ఆడలేదు. అలాగే కెప్టెన్సీ మార్పు కూడా జరగలేదు. సాంకేతికంగా రోహితే ఇప్పటికీ టెస్టు కెప్టెన్. అయితే, రోహిత్‌ను కొనసాగించే విషయంలో గంభీర్ నిర్ణయం కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశముంది' అని బీసీసీఐ అధికారి గుర్తుచేశాడు.

నితీశ్‌కు లైన్‌క్లియర్



బెంగళూరు: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా నితీశ్ పక్కటెముకలనొప్పికి గురైన సంగతి తెలిసిందే. అయితే, నితీశ్ తాజాగా జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందినట్టు సమాచారం. యోయో టెస్టు కూడా అతను పాస్ అయ్యాడట. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు నితీశ్‌కు మార్గం సుగమమైంది. ఈ ఆంధ్ర క్రికెటర్ త్వరలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో చేరనున్నాడు.

స్పోర్ట్స్

ముంబై అ'ద్వితీయం'

బౌలర్ల విజృంభణ ● హర్మన్ కెప్టెన్ ఇన్నింగ్స్ ● ఫైనల్లో ఢిల్లీకి మళ్లీ నిరాశే



లో స్కోరింగ్ థ్రిల్లర్‌తో డబ్ల్యూపీఎల్‌కు అదిరే ముగింపు.. బ్యాటింగ్ పవర్‌హౌస్‌గా పేరున్న ముంబై ఇండియన్స్ చేసిందే 149 పరుగులు.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మినహా అంతా విఫలమయ్యారు. కానీ తమ బ్యాటర్లు రాణించలేని చోట బౌలర్లు విజృంభించారు. ఆరంభం నుంచే టపాటపా వికెట్లు పడగొడుతూ ఢిల్లీ క్యాపిటల్స్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. చివర్లో మరిజానె కాప్ ఢిల్లీ విజయంపై ఆశలు రేపినా.. సివర్ బ్రంట్ దెబ్బ తీయడం మలుపు తిప్పింది. దీంతో రెండోసారి ముంబై టైటిల్‌తో మురిసిపోగా.. అటు సువర్ణావకాశాన్ని చేజార్చుకున్న ఢిల్లీకి వరుసగా మూడోసారీ ఫైనల్ ఫోబియా వదల్లేదు.



హర్మన్‌ప్రీత్ (66)

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది. జరిగిన మూడు సీజన్లలో ఏకంగా రెండో టైటిల్‌తో అదరగొట్టింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 66) ఒంటరి పోరాటానికి బౌలర్ల నుంచి గట్టి మద్దతు లభించింది. దీంతో శనివారం జరిగిన ఫైనల్లో ఢిల్లీ జట్టు స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 8 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ప్రతీ సీజన్‌లోనూ ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచి నేరుగా ఫైనల్‌కు వెళ్లినా.. అన్నిసార్లూ రన్నరప్‌గానే నిలవడం గమనార్హం. ముందుగా ముంబై 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ (66), సివర్ బ్రంట్ (30) మాత్రమే రాణించారు. కాప్, జొనాసెన్, శ్రీచరణిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులు చేసి ఓడింది. కాప్ (40), జెమీమా (30), నికీ ప్రసాద్ (25 నాటౌట్) పోరాటం సరిపోలేదు. సివర్‌కు 3, అమేలియా కెర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.

ఒత్తిడికి చిత్తు: 150 పరుగుల స్వల్ప ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కాస్త కుదురుకుంటే చాలనే ఆలోచన లేకుండా పేలవ షాట్లతో వికెట్లను సమర్పించుకుంది. కాప్, జెమీమా పోరాటం ఏమాత్రం సరిపోలేదు. పవర్‌ప్లేలో ముంబైకన్నా మెరుగ్గానే ఆడి 37/2 స్కోరుతో నిలిచినప్పటికీ.. ఆరంభం నుంచి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవడం ఒత్తిడిలో పడేసింది. ఓపెనర్లు లానింగ్ (13), షఫాలీ (4).. 17 పరుగులకే పెవిలియన్ చేరారు. కాస్త బ్యాట్ ఝుళిపిస్తున్న జెమీమా 11వ ఓవర్‌లో వెనుదిరగడంతో డీసీ 66/5 స్కోరుతో ఇక కష్టమే అనిపించింది. అయితే చివర్లో కాప్ జట్టును విజయ తీరాలకు చేర్చే ప్రయత్నం చేసింది. 16వ ఓవర్‌లో 4,6,4తో 17 రన్స్ రాబట్టి ముంబై శిబిరంలో గుబులు రేపింది. ఇక గెలుపునకు 27 పరుగులు కావాల్సిన వేళ కాప్‌ను సివర్ అవుట్ చేయడం మ్యాచ్ పూర్తిగా ముంబై వైపు మళ్లింది. నికీ ప్రసాద్ కాస్త బ్యాట్ ఝుళిపించగా.. ఆఖరి ఓవర్‌లో 14 రన్స్ అవసరమయ్యాయి. అయితే సివర్ ఐదు పరుగులే ఇచ్చి ముంబైని సంబరాల్లో ముంచింది.

హర్మన్ పోరాటం: 28/2.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై తొలి 8 ఓవర్లలో చేసిన పరుగులివి. పేసర్ మరిజానె కాప్ ధాటికి ఓపెనర్లు హేలీ మాథ్యూస్ (3), యాస్తిక భాటియా (8) ఐదు ఓవర్ల లోపే వెనుదిరిగారు. అయితే, పేలవంగా ఆరంభమైన వీరి ఇన్నింగ్స్ గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి కెప్టెన్ హర్మన్ దూకుడే కారణం. హర్మన్‌కు సివర్ నుంచి కాస్త తోడ్పాటు లభించింది. ఆరంభంలో మాత్రం బౌలర్ల కట్టడితో హర్మన్, సివర్ పరుగుల కోసం చెమటోడ్చారు. దీంతో తమ డబ్ల్యూపీఎల్ కెరీర్‌లోనే రెండో నెమ్మదైన పవర్‌ప్లే (20)ను ముంబై నమోదు చేసుకుంది. కానీ ఓపిగ్గా అదను కోసం చూసిన ఈ జోడీ మధ్య ఓవర్లను తమకు అనుకూలంగా మార్చుకుంది. తొమ్మిదో ఓవర్‌లో సివర్ రెండు ఫోర్లతో స్కోరులో కాస్త కదలిక తెచ్చింది. ఇక పదో ఓవర్‌లో హర్మన్ 6,4తో పాటు తర్వాతి ఓవర్‌లో ఆమె హ్యాట్రిక్ ఫోర్లతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. తానే ఎక్కువగా స్ట్రయిక్ తీసుకుని ఎదురుదాడికి దిగిన కెప్టెన్ 33 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసింది. మరో ఎండ్‌లో భారీ షాట్లు ఆడలేకపోయిన సివర్‌ను 15వ ఓవర్‌లో స్పిన్నర్ శ్రీచరణి అవుట్ చేసింది. దీంతో రెండో వికెట్‌కు 89 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఒక్కసారిగా ముంబై ఇన్నింగ్స్ కూడా తడబడింది. 16వ ఓవర్‌లో అమేలియా కెర్ (2), సజన (0)లను పేసర్ జొనాసెన్ అవుట్ చేయడంతో ఢిల్లీదే పైచేయి అయ్యింది. అటు ఒత్తిడి పెరిగిన హర్మన్ భారీ షాట్‌కు యత్నించి సదర్లాండ్‌కు చిక్కింది. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ సాధించిన ముంబై ప్రత్యర్థికి 150 పరుగుల టార్గెట్‌ను విధించింది.

1
డబ్ల్యూపీఎల్ చరిత్రలో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా సివర్ బ్రంట్.
డబ్ల్యూపీఎల్‌లో ఎక్కువ టైటిళ్లు (2) గెలిచిన జట్టుగా ముంబై. 2023లో తొలిసారి విజేతగా నిలిచింది.

స్కోరుబోర్డు

ముంబై: యాస్తిక (సి) జెమీమా (బి) కాప్ 8; హేలీ మాథ్యూస్ (బి) కాప్ 3; సివర్ (సి) మిన్ను (బి) శ్రీచరణి 30; హర్మన్ (సి) కాప్ (బి) సదర్లాండ్ 66; కెర్ (సి) షఫాలి (బి) జొనాసెన్ 2; సజన (ఎల్బీ) జొనాసెన్ 0; కమలిని (స్టంప్) సారా (బి) శ్రీచరణి 10; అమన్‌జోత్ (నాటౌట్) 14; సంస్కృతి (నాటౌట్) 8; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 149/7.** **వికెట్ల పతనం:** 1-5, 2-14, 3-103, 4-112, 5-112, 6-118, 7-132. **బౌలింగ్:** కాప్ 4-0-11-2; శిఖా పాండే 4-0-29-0; సదర్లాండ్ 4-0-29-1; జొనాసెన్ 3-0-26-2; శ్రీచరణి 4-0-43-2; మిన్ను 1-0-10-0.

ఢిల్లీ: లానింగ్ (బి) సివర్ 13; షఫాలీ (ఎల్బీ) షబ్నిం 4; జొనాసెన్ (సి) యాస్తిక (బి) కెర్ 13; జెమీమా (సి అండ్ బి) కెర్ 30; సదర్లాండ్ (స్టంప్) యాస్తిక (బి) సైకా 2; కాప్ (సి) మాథ్యూస్ (బి) సివర్ 40; సారా (రనౌట్) 5; నికీ (నాటౌట్) 25; శిఖా (బి) సివర్ 0; మిన్ను (సి) సజన (బి) మాథ్యూస్ 4; శ్రీచరణి (నాటౌట్) 3; **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 20 ఓవర్లలో 141/9.** **వికెట్ల పతనం:** 1-15, 2-17, 3-37, 4-44, 5-66, 6-83, 7-123, 8-123, 9-128. **బౌలింగ్:** షబ్నిం 4-0-15-1; సివర్ బ్రంట్ 4-0-30-3; మాథ్యూస్ 4-0-37-1; కెర్ 4-0-25-2; సైకా 4-0-33-1.

చాంపియన్‌కు షాకిచ్చి ఫైనల్‌కు

ఇండియన్ వెల్స్‌లో ఆండ్రీవా జోరు



న్యూఢిల్లీ: రష్యా టెన్నిస్ సంచలనం, 17 ఏళ్ల మిర్రా ఆండ్రీవా.. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరుగుతున్న ఇండియన్ వెల్స్ మాస్టర్స్ డబ్ల్యూటీఏ టోర్నమెంట్‌లో జోరు కొనసాగిస్తోంది. డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ రెండో ర్యాంకర్ స్వియటెక్ (పోలెండ్)కు షాకిచ్చి సింగిల్స్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో 9వ సీడ్ ఆండ్రీవా 7-6 (1), 1-6, 6-3తో స్వియటెక్‌ను ఓడించి సబలెంక (బెలారస్)తో ఫైనల్‌ఫైట్‌కు సిద్ధమైంది. ఈ క్రమంలో 2001లో క్లియ్‌స్టర్స్ (బెల్జియం) తర్వాత ఇండియన్ వెల్స్‌లో తుదిపోరుకు చేరిన తొలి టీనేజర్‌గా ఆండ్రీవా రికార్డు సృష్టించింది.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 16-3-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 347 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: విదియ సా.4.59 తదుపరి తదియ; నక్షత్రం: హస్త ఉ.11.45 తదుపరి చిత్త; వర్జ్యం: రా.8.45-10.33; అమృతఘడియలు: తె.ఉ.6.49; దుర్ముహూర్తం: సా.4.46-5.33; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.25; సూర్యాస్తమయం: 6.21 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

కేసీఆర్.. నీ కుటుంబాన్ని

అదుపులో పెట్టుకో!

సహనం నశించిందంటే మా వాళ్లు గుడ్డలూడదీసి కొడ్తరు

ఆడవాళ్లపై పెయిడ్ ఆర్టిస్టులతో నీచభాష మాట్లాడిస్తారా?

తెలంగాణలో ఎప్పుడూ లేని పైశాచిక సంస్కృతి తెచ్చారు

సమాజానికి ఇదో చీడ పురుగులా మారే ప్రమాదం

సోషల్ మీడియా నియంత్రణకు అవసరమైతే చట్టం

జర్నలిస్టు ముసుగేసినా క్రిమినల్‌గానే చూస్తాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్

దుబాయ్ గుట్టు తన దగ్గర ఉందని హెచ్చరిక


అసెంబ్లీలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రెండో సారీ నేనే సీఎం!

మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో మాకు ఓటేశారు

రెండోసారి మాపై ప్రేమతో ఓటేస్తారు 11

నిజం చెప్పడానికే అప్పుల వెల్లడి: సీఎం

నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు రేవంత్

వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): యూట్యూబ్, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని, జర్నలిస్టుల ముసుగు వేసుకొని తన కుటుంబంపై నీచమైన భాష వాడుతూ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్న వారిని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కిరాయి మూకలను అడ్డం పెట్టుకొని పథకం ప్రకారం చేపడుతున్న ప్రచారం వెనుక కేసీఆర్ కుటుంబం ఉందని, ఆయనే వాళ్లను అదుపులో పెట్టుకోవాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇలాంటి పైశాచిక పోకడలను ప్రోత్సహిస్తే ఎవ్వరినీ వదిలేది లేదని, ఉప్పు పాతర వేయడం ఖాయమని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తన ఓపిక నశించిందని తెలిస్తే లక్షల మంది అభిమానులు రోడ్ల మీదకు వచ్చి ఒక్కొక్కడినీ గుడ్డలూడదీసి కొడతారని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న వారిని నీచమైన భాషతో మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలని చూస్తున్న

మిగతా 11వ పేజీలో...

పాత అప్పులకే రూ. లక్షన్నర కోట్లు

కేసీఆర్ చేసిన అప్పులు, వడ్డీల కోసం రూ.1,53,359 కోట్లు చెల్లించాం

నికరంగా మా అప్పు రూ.4,682 కోట్లే

మొత్తమ్మీద మా ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,58,041 కోట్లు

ఢిల్లీకి వెళ్లి ఆర్ఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్, రక్షణ భూములు సాధించా

మార్చురీకి వెళ్తుందన్నది బీఆర్ఎస్‌నే

కేసీఆర్ ఆరోగ్యంగా విపక్షంలో ఉండాలి

57 లక్షల జీతం.. వచ్చింది 2సార్లే: సీఎం

ఈ సమావేశాల్లోనే ఎథిక్స్ కమిటీ: శ్రీధర్‌బాబు 12

ట్రోల్స్ చేసేవారిని మా కార్యకర్తలు చూసుకుంటారు: కోమటిరెడ్డి

సోషల్ మీడియాకు కట్టడి అవసరం: సీతక్క

ఆ స్కాంలన్నీ బలాదూర్!

తాజాగా కేరళ, తమిళనాడులో చోటుచేసుకున్న మద్యం కుంభకోణాలు కలకలం సృష్టిస్తున్నాయి. అవన్నీ ఒక ఎత్తు కాగా ఆంధ్రప్రదేశ్‌లో జగన్ రెడ్డి పాలనలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణం లోతుల్లోకి వెళుతున్నప్పుడు విచారణ అధికారులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒకటి కాదు-రెండు కాదు.. ఐదేళ్లలో పది వేల కోట్లకు పైగా చేతులు మారినట్టు ఇప్పటివరకు జరిగిన విచారణలో స్పష్టమవుతోంది.

పేదలతో నాసిరకం మద్యాన్ని తాగించి పాపపు సొమ్ము మూటగట్టుకున్న వారికి పేదల ఉసురు తగలదా? నాసిరకం మద్యం తాగి ఎందరో మరణించగా, మరెందరికో కిడ్నీలు పాడయ్యాయి. వీరి ఉసురు ఊరికే పోతుందా? ఈ పాపంలో ఎవరి వాటా ఎంతో తేలడానికి మరికొంత సమయం పట్టవచ్చు.


కొత్త పలుకు

తెలుగు రాష్ట్రాల్లో మద్యం వ్యాపారం చేసిన కుటుంబాలు కూడా రెండవ తరం వచ్చేసరికి చితికిపోయాయి. అలాంటిది ఇంత దారుణంగా స్పిరిట్‌లో నీళ్లు, రంగు కలిపి నాసిరకం మద్యం సరఫరా చేసి తాగించిన వాళ్లు మాత్రం బాగుపడతారా? డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉంటాయి. ఇంత నీచానికి, అందునా అధికారంలో ఉన్నవారు పాల్పడ్డారంటే అది వారి మనో వికారాలకు అద్దం పడుతోంది.

ఆ పాపాలలో పాలు పంచుకొన్న వారే ఇప్పుడు వాటిని బయటపెడుతున్నారు. పాపం పండుతుంది అనడానికి ఇదొక నిదర్శనం. అది విజయసాయి రెడ్డి రూపంలోనా లేక మరొకరి రూపంలోనా అని తేలడానికి మరికొంత సమయం వేచిచూడాలి.

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు చావు భాష వినిపిస్తోంది. నిన్నటివరకు ఏపీలో వైసీపీ నాయకులు, శాసనసభ్యులు జుగుప్సాకరమైన భాషను వాడే వారు. తెలుగు ప్రజలు ఆ భాషను మౌనంగా భరిస్తూ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలను కేంద్రం నుంచి సాధించుకోవడానికి సీఎం రేవంత్ ఢిల్లీలో దీక్ష చేయాలని, అది కూడా చచ్చేవరకు దీక్ష చేయాలని కేటీఆర్ కటువుగా అన్నారు. ఆమరణ నిరాహార దీక్ష అనడం వేరు. చచ్చేవరకు దీక్ష అనడం వేరు.

సీఎం రేవంత్ కూడా తాజాగా నోరు జారారు. కేసీఆర్ స్ట్రేచర్ నుంచి స్ట్రెచర్ మీదకు వచ్చారని, ఇలాగే వ్యవహరిస్తే మార్చురీకి వెళతారని వ్యాఖ్యానించారు. రాజకీయాలు హుందాగా ఉండాలే గానీ రొచ్చుగా మారకూడదు. రేవంత్‌పై తనకు ఉన్న అక్కసును కేటీఆర్ దాచుకోలేకపోతున్నారు. రేవంత్ కూడా కేసీఆర్ కుటుంబంపై అంతే అక్కసుగా ఉంటున్నారు. 2

దూషణ భూషణల వల్ల నాయకుల స్థాయి గానీ, ఔన్నత్యం గానీ పెరగదు. ఏపీలో కొంతమంది మాజీ మంత్రులను ఇప్పటికీ బూతుల మంత్రులని పిల్లలు కూడా పిలుచుకోవడాన్ని తెలంగాణ రాజకీయ నేతలు గుర్తించి తమను తాము సంస్కరించుకుంటే మంచిది.



కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

సభలో మంత్రి ఉత్తమ్ పచ్చి అబద్ధాలు

మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత హరీశ్

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ ఆరోపించారు. "నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణకు 299 టీఎంసీల వాటా వచ్చింది. రాష్ట్రంలో 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి తెలంగాణకు ఆ మేరకే తాత్కాలికంగా కేటాయించారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దే" అన్నారు. అసెంబ్లీ లాబీలో

మిగతా 11వ పేజీలో...

తెలంగాణలో సంగీత దర్శకులు లేరా? 11

'జయజయహే..' ఆంధ్రా వ్యక్తితోనా?

సీఎం రేవంత్‌కు తెలంగాణ ఆత్మ లేదు

ప్రజల మనోభావాల్ని దెబ్బతీస్తున్నారు

శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత

హిందీ నేర్చుకోవాలని ఎవరినీ బలవంతపెట్టలేదు!

ఎన్నికల్లో లబ్ధికి భాష, డీ లిమిటేషన్ పేరుతో స్టాలిన్ దుష్ప్రచారం

జనగణనే జరగలేదు.. సీట్లు ఎలా తగ్గుతాయి?: కిషన్‌రెడ్డి

బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల పరిశీలన

డీఎంకేపై తమిళుల్లో అసంతృప్తి.. అందుకే డ్రామాలు: బండి

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి: లక్ష్మణ్


బేగంపేట రైల్వే స్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, అధికారులు

హైదరాబాద్, కరీంనగర్, బేగంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, తమిళనాడుల్లో ఏ ఒక్క వ్యక్తినీ హిందీ నేర్చుకోవాలని బలవంతపెట్టలేదని.. తమిళనాడు ఎన్నికల్లో భాగంగానే భాష పేరుతో, డీలిమిటేషన్ పేరుతో స్టాలిన్.. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా బేగంపేట రైల్వేస్టేషన్‌లో కొనసాగుతున్న పునరాభివృద్ధి పనులను శనివారం కిషన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో

మిగతా 8వ పేజీలో...



రాయలసీమ ఎత్తిపోతలకు.. పర్యావరణ అనుమతి నిరాకరణ

- మళ్లీ విధి విధానాల జారీకి కేంద్రం నిర్ణయం
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటిని తరలించడానికి ఉద్దేశించిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర అటవీ శాఖ నిపుణుల మదింపు కమిటీ(ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) అనుమతిని నిరాకరించింది. గతనెల 27న వివిధ ప్రాజెక్టుల అనుమతి కోసం జరిగిన ఈఏసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు మళ్లీ అనుమతి కోసం విధివిధానాల (టర్మ్ అండ్ రిఫరెన్స్)ను జారీ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ పర్యావరణ అనుమతి ఇవ్వరాదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ

మిగతా 12వ పేజీలో...

హెచ్-1బీ నిబంధనలు మరింత కఠినం!



'విదేశీ వ్యవహారాల' కిందకు ఇమ్మిగ్రేషన్ రూల్స్

అమెరికా విదేశాంగ మంత్రి రూబియో ప్రకటన

రాజధాని వాషింగ్టన్ రోడ్లపై గుంతలు, గోడలపై రాతలు మోదీకి, ప్రపంచ నేతలకు కనిపించొద్దు

అందుకే నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం: ట్రంప్

వైట్‌హౌస్ పరిశీలనలో 41 దేశాలపై 'ప్రయాణ నిషేధం'! 10

రాష్ట్ర బడ్జెట్ రూ.3.15 లక్షల కోట్లు? 12

ప్రస్తుత బడ్జెట్‌కు 7% మేర పెంచి రూపకల్పన

వాస్తవ రాబడుల ఆధారంగా తుదిరూపు

వ్యవసాయం, సంక్షేమానికి పెద్దపీట



పెళ్లి వేళ పసిడి వెలవెల

ఆకాశాన్ని తాకుతున్న బంగారం ధరలు

కొనుగోళ్లకు దూరంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు.. పెట్టిపోతల్లో తగ్గిపోతున్న బంగారం

వివాహాలు తదితర శుభకార్యాలప్పుడు నగదు, ఇతర కానుకలతో సరిపెడుతున్న ప్రజానీకం

ఇందుకు భిన్నంగా కిలోల కొద్దీ కొంటున్న సంపన్న వర్గాలు

'ఏం వదిన గారు..!! పెళ్లికి మా అమ్మాయికి మీరు ఎన్ని తులాల బంగారం పెడతారు? ఏయే నగలు ఇస్తారు?..' 'ఆ సంగతి సరే కానీ.. మా అబ్బాయికి మీరెన్ని తులాలు పెడతారో ముందు అది చెప్పండి?'.. పెళ్లి ఖాయం చేసుకున్నాక పెట్టిపోతల అంశంలో జరిగే చర్చల్లో సర్వసాధారణంగా వినిపించే మాటలివి.. ఎన్ని తరాలైనా ఈ మాటలు మారలేదు కానీ..వధూవరులకు పెట్టే బంగారం బరువు మాత్రం తులాల నుంచి ప్రస్తుతం గ్రాములకు తగ్గిపోయింది. బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతుండడంతో సామాన్య, మధ్య తరగతి ఇళ్లలో జరిగే పెళ్లి సందడిలో పసిడి కాంతులు తగ్గిపోయాయి..!!

'బంగారం ధరలు ఇలానే పెరుగుతూపోతే.. మంగళసూత్రాల ఫొటోను ఫోన్‌లో చూపించి మెడలో పసుపుతాడు కట్టాల్సిందే..!!'

'ఒకప్పుడు పెళ్లికి ఎంత ఖర్చవుతుందని లెక్కలేసుకుంటే ఆ బడ్జెట్ చూసి గుండెల్లో దడ పుట్టేది. కానీ, ఇప్పుడు పెళ్లి బడ్జెట్‌లో బంగారం లెక్క చూస్తేనే బీపీ, షుగర్ వచ్చేస్తున్నాయి..'

రోజురోజుకి పెరుగుతున్న పసిడి ధరలను, పెళ్లి ఖర్చులతో లింక్ చేస్తూ చక్కర్లు కొడుతున్న జోకులివి..

నవ్వుకోవడానికి బాగానే ఉన్నా ప్రస్తుత పరిస్థితులు నిజంగా ఇలానే ఉన్నాయి. బంగారం ధరలు రోజురోజుకి పెరిగిపోతుండడంతో పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలు బంగారం పేరు చెబితేనే 'అయ్య బాబోయ్' అనేలా పరిస్థితులు మారాయి. భారతీయులు ముఖ్యంగా

మిగతా 10వ పేజీలో...


చంద్రునిపై ల్యాండర్ తీసిన సూర్యగ్రహణం ఫొటో

గ్రహణాలు తారుమారు!

భూమికి చంద్రగ్రహణమే 10


కానీ.. 'బ్లూ ఘోస్ట్'కు సూర్యగ్రహణం

శనివారం వేకువజామున రోదసిలో ఘటన


భూమి నుంచి చూస్తే కనిపించిన చంద్రగ్రహణం

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

■ ఆర్కే RK



కొత్తపలుకు |

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ఆ స్కాంలన్నీ బలాదూర్!

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలు ఇప్పుడు శాపాలుగా మారి ఆయనను చుట్టుకోబోతున్నాయా? నాటి పాపాలలో చేదోడు వాదోడుగా ఉండిన వాళ్లు ఇప్పుడు అడ్డం తిరిగి ఆయా కేసులలో కుండ-బద్దలు కొట్టినట్టు అప్పుడు ఏమి జరిగిందో విచారణాధికారులకు చెప్పేయబోతున్నారా? మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ప్రకటన ఈ అనుమానాలను రేకెత్తిస్తోంది. జగన్‌రెడ్డి హయాంలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖరరెడ్డి అని, కాకినాడ పోర్టు యాజమాన్యం చేతులు మారడంలో కర్త, కర్మ, క్రియ ప్రస్తుత ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి అని విజయ-సాయిరెడ్డి తేల్చిచెప్పారు. భయం అనేది తన రక్తంలో లేదని, అప్పట్లో ఏం జరిగిందో విచారణాధికారుల ఎదుట చెప్పేస్తానని కూడా ఆయన స్పష్టంచేశారు. మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. మద్యం కొనుగోళ్లలో అప్పట్లో కీలకంగా

> వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్నవారు ఒక్కొక్కరుగా చనిపోవడం ఆశ్చర్యంగా ఉంది. ప్రస్తుతానికి ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాత్రమే ప్రాణాలతో మిగిలి ఉన్నారు. సాక్షుల మరణాలు చూస్తుంటే పరిటాల రవి హత్య కేసులో నిందితులు కూడా ఒక్కొక్కరు చనిపోవడం గుర్తుకొస్తోంది. ఇప్పుడు వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులు కాకుండా సాక్షులు చనిపోతున్నారు. ఇంతే తేడా! చంద్రబాబు ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించని పక్షంలో దస్తగిరి ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడవచ్చు. అతను జీవించి ఉండని పక్షంలో వివేకానందరెడ్డి హత్య కేసు కథ కంచికి చేరుకుంటుంది. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత అలుపెరుగకుండా ఆరేళ్లుగా చేస్తున్న పోరాటం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

వ్యవహరించిన వాళ్లు ఒక్కొక్కరుగా న్యాయాధికారి ఎదుట 164 కింద వాంగ్మూలం ఇస్తున్నారు. ఈ క్రమంలో సత్యప్రసాద్ అనే అధికారి ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాతో పాటు కేసీఆర్ కుమార్తె కవిత ప్రభృతులు జైలుకు వెళ్లి వచ్చారు. తాజాగా కేరళ, తమిళనాడులో చోటుచేసుకున్న మద్యం కుంభకోణాలు కలకలం సృష్టిస్తున్నాయి. అవన్నీ ఒక ఎత్తు కాగా ఆంధ్రప్రదేశ్‌లో జగ-న్‌రెడ్డి పాలనలో చోటుచేసుకున్న మద్యం కుంభకోణం లోతు-ల్లోకి వెళుతున్నప్పుడు విచారణ అధికారులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒకటి కాదు—రెండు కాదు.. ఐదేళ్లలో పది వేల కోట్లకు పైగా చేతులు మారినట్టు ఇప్పటివరకు జరిగిన విచారణలో స్పష్టమవుతోంది. యావత్ దేశం బిత్తరపోయేలా చోటుచేసుకున్న ఈ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖరరెడ్డి అని విజయసాయిరెడ్డి చెబుతున్నప్పటికీ సొమ్ములు మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రవహించాయని తేటతెల్లమవుతోంది. 2019లో అధికారంలోకి వచ్చిన నెల రోజుల నుంచే ఈ కుంభకోణానికి సంబంధించిన స్కెచ్‌ను అమలు చేశారు. దీన్నిబట్టి తాము అధికారంలోకి వస్తే ఏయే రంగాలలో ఎంతెంత దోచుకోవచ్చో జగన్ అండ్ కో ముందు-గానే స్కెచ్ రూపొందించుకున్నారని అర్థమవుతోంది. అవినీతి కేసులలో అరెస్టయి పదహారు నెలలు జైల్లో గడిపిన జగన్‌రెడ్డి, ఆ సమయంలో భవిష్యత్తులో అధికారం లభిస్తే ఏం చేయాలో బ్లూ ప్రింట్ రూపొందించుకున్నారని ఆయనతో అప్పట్లో సన్ని-హితంగా ఉన్నవాళ్లు చెబుతారు. సంక్షేమం పేరిట ప్రజలను మాయ చేస్తూ చాటుగా ఎలా దోచుకోవాలో ప్రణాళికలు రూపొందించుకున్నారట. ఈ కారణంగానే 2019లో అధికారం-లోకి వచ్చిన వెంటనే ఆయా రంగాలలో దోపిడీకి తెర తీశారు. మామూలుగా అయితే కొత్తగా అధికారంలోకి వచ్చినవాళ్లు పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి కనీసం ఆరు నెలలు సమయం పడుతుంది. దోచుకోవడానికి ఉన్న అవకాశాలను గుర్తించడానికి కూడా సమయం పడుతుంది. ముఖ్యమంత్రిగా పద్నాలుగేళ్ల పాటు పనిచేసిన చంద్రబాబు కూడా ఇప్పుడు పరిస్థితులను చక్కదిద్దడానికి ఆరు నెలలకు పైగా సమయం పట్టిందని చెబుతున్నారు. అలాంటిది ముఖ్యమంత్రిగా ఏ మాత్రం అనుభవం లేని జగన్‌రెడ్డి మాత్రం ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన నాటి నుంచే తాను రూపొందించుకున్న దోపిడీ స్కెచ్‌ను అమలు చేయడం మొదలు పెట్టారు. ఈ స్కెచ్ అమలులో సహకరించే అధికారులను గుర్తించి అంతే వేగంగా ఆయా స్థానాలలో నియమించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఏయే అధికారులను ఏయే పోస్టులలో నియమించాలో నిర్ణ-యించుకొని అంతా సెట్ చేసుకున్నారు. అందుకే ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా అధికారంలోకి రాగానే దోపిడీ మొదలుపెట్టారు. మద్యం కుంభకోణం ఒక్కటి చాలు నాటి పాలకులు ఎంతటి ఘనాపాటీలో చెప్పడానికి! రజత్ భార్గవ వంటి సీనియర్ ఐఏఎస్ అధికారులు కూడా ఈ కుంభకోణం సాఫీగా జరగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించారంటే ఆ స్కాం లోతు తెలుస్తోంది. పైనుంచి కింది వరకు ఎవరి వాటాలు వారికి నెలవారీగా అందేవట. ఏపీ బ్రూవరీస్ కార్పొరేషన్‌ను ప్రభుత్వ సంస్థగా కాకుండా ప్రైవేటు సంస్థలా నడిపారు. భారతి సిమెంట్‌లో పనిచేస్తున్న కిరణ్‌కుమార్ రెడ్డి అనే వ్యక్తి తన మనుషులతో మద్యం అమ్మ-కాలను పర్యవేక్షించేవారు. ఆయన మనుషులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు చెల్లించడం హైలైట్.

ఓ డిస్టిలరీ.. 200 కోట్ల బంగారం!

ఈ మద్యం కుంభకోణంపై చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు బృందాలుగా విడిపోయి విచారణ జరుపుతున్నారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారు న్యాయాధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో విస్తుగొలిపే విషయాలు వెలుగుచూస్తున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ నుంచి అందిన ఆదేశాల ప్రకారం బ్రూవరీస్ కార్పొరేషన్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు— విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, కసిరెడ్డి రాజశేఖరరెడ్డిలను కలిసి ఏయే డిస్టిలరీల నుంచి ఎంతెంత మద్యం కొనుగోలు చేయాలో ఆదేశాలు తీసుకునేవారు. ఈ ముగ్గురి కనుసన్నల్లోనే అంతా జరిగేదట! ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాత్ర నేరుగా ఎక్కడా కనిపించేది కాదు. కానీ, ఆదే-శాలు తాడేపల్లి ప్యాలెస్ నుంచే వచ్చేవి. డిస్టిలరీస్ నుంచి లభించిన ముడుపులను కూడా మూల విరాట్ ఆదేశాల ప్రకారం ఎక్కడకు చేర్చాలో అక్కడకు చేర్చేవారు. మద్యం మాఫియా అంటే ఇది కదా? హవాలా వ్యాపారానికే మెళకువలు నేర్పించిన మనుషులు వీళ్లు. హైదరాబాద్‌లోని ఒక డిస్టిలరీ యాజ-మాన్యం 200 కోట్ల రూపాయలతో దాదాపు మూడున్నర క్వింటాళ్లు, అంటే 350 కిలోల బంగారు నాణేలను కొనుగోలు చేసింది. పద్మావతి జ్యువెలర్స్ అనే సంస్థకు సదరు డిస్టిలరీ నుంచి 200 కోట్ల రూపాయలు చెక్కు రూపంలోనే అందాయి. ఆ డబ్బు తీసుకున్న పద్మావతి జ్యువెలర్స్ సంస్థ 350 కిలోల బంగారాన్ని నాణేలుగా మార్చి అందజేసింది. సదరు బంగా-రాన్ని అహ్మద్ అనే వ్యక్తికి ఇవ్వవలసిందిగా సదరు డిస్టిలరీ కంపెనీ ఆథరైజేషన్ లేఖను పద్మావతి జ్యువెలర్స్‌కు ఇచ్చింది. బంగారు నాణేలు తీసుకున్న అహ్మద్ అనే వ్యక్తి వాటిని ఎవ-రికి అందజేసి ఉంటారో తదుపరి విచారణలో తేలుతుంది. ఏ డిస్టిలరీ కంపెనీ అయినా ముడి సరుకు కొంటుంది. బంగారం ఎందుకు కొంటుంది? అది కూడా 200 కోట్ల రూపాయలతో దాదాపు 350 కిలోల బంగారం ఎందుకు కొంటుంది? దీన్నిబట్టి ఈ కుంభకోణంలో ఎన్ని వేల కోట్ల రూపాయలు చేతులు మారాయో అర్థం చేసుకోవచ్చు. ఒక్క డిస్టిలరీకి సంబంధించిన మొత్తం ఇంత ఉంటే మిగతా డిస్టిలరీల నుంచి ఇంకెంత మొత్తం చేతులు మారిందో ఊహించుకోవచ్చు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మొత్తం 200 కోట్లు మాత్రమే ముడుపులుగా అందాయని దర్యాప్తు సంస్థలు తేల్చాయి. ఇక్కడ ఒక్క డిస్టిల-రీనే 200 కోట్లతో బంగారం కొన్నది. అంటే కుంభకోణం ఎంత పెద్దదో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చేతులు మారాయో అంచనా వేయడం కష్టం కాదు. పేదలతో నాసిరకం మద్యాన్ని తాగించి పాపపు సొమ్ము మూటగట్టుకున్న వారికి ఆ పేదల ఉసురు తగలదా? నాసిరకం మద్యం తాగి ఎందరో మరణిం-చగా, మరెందరికో కిడ్నీలు పాడయ్యాయి. వీరి ఉసురు ఊరికే పోతుందా? ఈ పాపంలో ఎవరి వాటా ఎంతో తేలడానికి మరికొంత సమయం పట్టవచ్చు. పేదల ఉసురు మాత్రం ఊరికే పోదు. ఇందులో అవినీతి మాత్రమే కాదు.. పాపం కూడా ఉంది. పేదల శవాల మీద పేలాలు ఏరుకున్నారు. మద్యం వ్యాపారం చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడిన దాఖలాలు లేవు. విజయ మాల్యానే తీసుకుందాం. లిక్కర్ వ్యాపారానికి పర్యాయ పదంగా ఉండిన విజయ మాల్యా ప్రస్తుత దుస్థితి తెలిసిందే. అలాగే తెలుగు రాష్ట్రాలలో మద్యం వ్యాపారం చేసిన కుటుంబాలు కూడా రెండవ తరం వచ్చేస-రికి చితికిపోయాయి. అలాంటిది ఇంత దారుణంగా స్పిరిట్‌లో



> తాడేపల్లి ప్యాలెస్ నుంచి అందిన ఆదేశాల ప్రకారం బ్రూవరీస్ కార్పొరేషన్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు– విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, కసిరెడ్డి రాజశేఖరరెడ్డిలను కలిసి ఏయే డిస్టిలరీల నుంచి ఎంతెంత మద్యం కొనుగోలు చేయాలో ఆదేశాలు తీసుకునేవారు. ఈ ముగ్గురి కనుసన్నల్లోనే అంతా జరిగేదట! ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాత్ర నేరుగా ఎక్కడా కనిపించేది కాదు. కానీ, ఆదేశాలు తాడేపల్లి ప్యాలెస్ నుంచే వచ్చేవి. హైదరాబాద్‌లోని ఒక డిస్టిలరీ యాజమాన్యం 200 కోట్ల రూపాయలతో దాదాపు మూడున్నర క్వింటాళ్లు, అంటే 350 కిలోల బంగారు నాణేలను కొనుగోలు చేసింది. పద్మావతి జ్యువెలర్స్ అనే సంస్థకు సదరు డిస్టిలరీ నుంచి 200 కోట్ల రూపాయలు చెక్కు రూపంలోనే అందాయి. ఆ డబ్బు తీసుకున్న పద్మావతి జ్యువెలర్స్ సంస్థ 350 కిలోల బంగారాన్ని నాణేలుగా మార్చి అందజేసింది. ఏ డిస్టిలరీ కంపెనీ అయినా ముడి సరుకు కొంటుంది. బంగారం ఎందుకు కొంటుంది? ఒక్క డిస్టిలరీకి సంబంధించిన మొత్తం ఇంత ఉంటే మిగతా డిస్టిలరీల నుంచి ఇంకెంత మొత్తం చేతులు మారిందో ఊహించుకోవచ్చు.

నీళ్లు, రంగు కలిపి నాసిరకం మద్యం సరఫరా చేసి తాగించిన వాళ్లు మాత్రం బాగుపడతారా? డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉంటాయి. ఇంత నీచానికి, అందునా అధికా-రంలో ఉన్నవారు పాల్పడ్డారంటే అది వారి మనో వికారాలకు అద్దం పడుతోంది. అధికారంలో ఉన్నవాళ్లు ఈ స్థాయిలో వ్యవస్థీకృత నేరాలు చేయడం ఆశ్చర్యంగా ఉంది. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు వ్యక్తులకు మేళ్లు చేసి లబ్ధి పొందడం పరిపాటి అయింది. జగన్‌రెడ్డి హయాంలో మాత్రం నాసిరకం మద్యం సరఫరా చేసి కోట్లాది మంది ప్రాణాలతో చెలగాటం ఆడారు. ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకోవడం వేరు.. వారి ప్రాణాలతో చెలగాటం ఆడటం వేరు.

సాయిరెడ్డి.. రాజ్యసభ వేట!

ఇప్పుడు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారానికి వద్దాం. మద్యం కుంభకోణానికి సంబంధించి మరిన్ని వివరాలు చెప్పవలసి వస్తే భవిష్యత్తులో చెబుతానని ఆయన స్పష్టం-చేశారు. దీన్నిబట్టి ఆ కుంభకోణం నుంచి తనను తాను రక్షించుకోవడం కోసం మరిన్ని వివరాలను బయటపెట్టడానికి ఆయన సిద్ధంగా ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. ఈ కుంభ-కోణానికి సంబంధించి సిట్ అధికారులు ఇప్పటికే అనేక రుజువులు సేకరించారు. ఈ క్రమంలో విజయసాయిరెడ్డిని కూడా అధికారులు త్వరలోనే విచారణకు పిలుస్తారు. అప్పుడు ఆయన నిజంగా నోరు విప్పుతారో లేదో చూడాలి. న్యాయాధి-కారి ఎదుట అధికారులు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం ప్రస్తుతానికి విజయసాయిరెడ్డి ఈ కుంభకోణంలో ఒక నిందితుడిగా ఉన్నారు. మరిన్ని వివరాలు చెబుతానని అంటు-న్నందున విజయసాయిరెడ్డి ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారతారా? అనే అనుమానం వస్తోంది. ఈ కుంభకోణంతో తనకు ఏ సంబంధం లేదని ఆయన చెప్పలేదు. ప్రారంభంలో విజయసాయిరెడ్డి పాత్ర ఉండిందని ఇప్పటికే అధికారులు సాక్ష్యాధారాలు సేకరించారు. వాస్తవంలో కూడా అధికారం కోల్పోవడానికి రెండేళ్ల ముందు విజయసాయిరెడ్డిని ఆ వ్యవహారం నుంచి తప్పించారు. వాటాల విషయంలో విభేదాలు రావడం వల్లనే ఆయనను తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల మేరకు తప్పిం-చినట్టు చెబుతారు. ముడుపుల చేరవేతలో అప్పుడు ముఖ్య-మంత్రి కార్యాలయంలో పనిచేసిన అధికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి పాత్ర కూడా ఉంది. మద్యం వ్యవహారం నుంచి తప్పుకోవలసిందిగా ఈ ఇద్దరు అధికారులే ముఖ్య-మంత్రి తరఫున విజయసాయిరెడ్డికి సూచించారని తెలిసింది. కసిరెడ్డి రాజశేఖరరెడ్డి, మిథున్‌రెడ్డిని కూడా విచారిస్తే మరిన్ని విస్తుగొలిపే నిజాలు బయటకు రావొచ్చు. ఇంటి గుట్టు లంకకు చేటు అంటారు. ఇప్పుడు జగన్‌రెడ్డి పాలనలో చోటుచేసుకున్న పాపాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. నాడు ఆ పాపాలలో పాలుపంచుకొన్న వారే ఇప్పుడు వాటిని బయట-పెడుతున్నారు. పాపం పండుతుంది అనడానికి ఇదొక నిదర్శనం. అది విజయసాయిరెడ్డి రూపంలోనా లేక మరొకరి రూపంలోనా అని తేలడానికి మరికొంత సమయం వేచి చూడాలి. బ్రూవరీస్ కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన వాసుదే-వరెడ్డి నోరు విప్పితే మూల విరాట్ ముసుగు తొలగవచ్చు. భయం అనేది తన రక్తంలోనే లేదని విజయసాయిరెడ్డి బయటకు చెబుతున్నప్పటికీ ఆయనకు ప్రాణ భయం పట్టుకుంది. వివేకానందరెడ్డి హత్య ఉదంతంలో ఏం జరిగిందో, హత్య వెనుక ఎవరెవరు ఉన్నారో పూర్తిగా తెలుసు కనుక విజయసాయిరెడ్డి భయపడకుండా ఎలా ఉంటారు? వైఎస్ రాజశేఖరరెడ్డి సొంత సోదరుడు, జగన్ చిన్నాన్న అయిన వివేకానందరెడ్డిని అలవోకగా చంపేసిన వారికి విజయసాయి రెడ్డిపై గొడ్డలి వేటు వేయడం పెద్ద పని కాకపోవచ్చు. ఈ కారణంగా మద్యం కుంభకోణంలో మూల విరాట్ ముసుగు తొలగే వరకైనా విజయసాయిరెడ్డికి భద్రత కల్పించాల్సిన బాధ్యత చంద్రబాబు ప్రభుత్వంపై ఉంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్నవారు ఒక్కొక్కరుగా చనిపోవడం ఆశ్చర్యంగా ఉంది. ప్రస్తుతానికి ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాత్రమే ప్రాణాలతో మిగిలి ఉన్నారు. సాక్షుల మరణాలు చూస్తుంటే పరిటాల రవి హత్య కేసులో నిందితులు కూడా ఒక్కొక్కరు చనిపోవడం గుర్తు-కొస్తోంది. పరిటాల రవి హత్యలో పాల్గొన్న వారందరూ దాదాపుగా హత్యకు గురయ్యారు. బావ కళ్లలో ఆనందం చూడాలనుకున్న మొద్దు శీనును కూడా చంపేశారు. రవి హత్యకు స్కెచ్ రూపొందించిన మద్దెలచెర్వు సూరి కూడా చివరకు హత్యకు గురయ్యారు. హత్యా రాజకీయాలలో ఇదొక కొత్త మలుపు. ఇప్పుడు వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులు కాకుండా సాక్షులు చనిపోతున్నారు. ఇంతే తేడా! ఈ చావుల వెనుక ఎవరున్నారో ప్రస్తుతానికి ఆ పరమాత్ముడికే ఎరుక. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కూడా చావులు ఆగకపోవడం వింతగా ఉంది. చంద్రబాబు ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించని పక్షంలో దస్తగిరి ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడవచ్చు. అతను జీవించి ఉండని పక్షంలో వివేకా-నందరెడ్డి హత్య కేసు కథ కంచికి చేరుకుంటుంది. వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత అలుపెరుగకుండా ఆరేళ్లుగా చేస్తున్న పోరాటం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. ఈ నేపథ్యంలో మద్యం కుంభకోణం విషయంలో కూటమి ప్రభుత్వం మరింత ఆచితూచి వ్యవహరించాలి. నాటి పాపాలను బయటపెట్టడానికి సిద్ధపడిన అధికారులకు, ఇతరులకు రక్షణ కల్పించాలి. వేంకటేశ్వరస్వామి సాక్షిగా తాను నిజమే చెబుతానని విజయసాయిరెడ్డి చెబుతున్నప్పటికీ ఆయన కాకినాడ పోర్టు విషయంలో నిజాలను మింగేశారు. విజయసాయి నిజంగా నిజం చెబుతానంటే ఆయనను ఎరిగిన వారెవరూ నమ్మరు. అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే విక్రాంత్‌రెడ్డి రంగ ప్రవేశం చేసి పోర్టు యాజమాన్యం చేతులు మారే ప్రక్రియను పూర్తి చేయించారు. అయినా తనకు తెలిసి ఇందులో జగన్‌రెడ్డి ప్రమేయం లేదని విజయసాయిరెడ్డి చెబుతున్నారంటే ఆయనను నమ్మలేం. రాజకీయాలకు దూరమవుతానని ప్రకటించిన విజయసాయిరెడ్డి, ఇతర రాష్ట్రాల నుంచి రాజ్యసభ సీటును డబ్బుతో కొనుక్కోవాలని ప్రయత్నిస్తున్నారు. తమిళ-నాడులో అటువంటి అవకాశం ఉంటుందేమోనని ఆయన ఆరా తీశారు. అయితే తమిళనాట ద్రవిడ పార్టీలు డబ్బు కోసం రాజ్యసభ సీట్లు అమ్ముకోవని, పార్టీని నమ్ముకున్న వారికే ఆ సీట్లు కట్టబెడతాయని తేలడంతో ఆయన తన ప్రయత్నాలను విరమించుకున్నారు. ఇప్పుడు ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి ఆయన తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దీన్నిబట్టి విజయసాయిరెడ్డి నమ్మదగిన వ్యక్తి కాదని, మాట మీద నిలబడరని అర్థమవుతోంది. అయితే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో పాటు వైసీపీకి కూడా తను రాజీనామా చేసినప్పుడు పెద్దగా పట్టించుకోని ఆ పార్టీ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలపై స్పందించడం విశేషం. జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే విజయసాయిరెడ్డి రాజీనామా చేసేవారా? అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు? నిజమే— జగన్‌రెడ్డి వద్ద విజయసాయిరెడ్డికి అవమానాలు కొత్త కాదు. అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. అయినా మౌనంగా భరించారు. ప్రధానమంత్రి కార్యాలయంతో సంబంధాలను విజయసాయిరెడ్డి చూసేవారు. తర్వాత ఏం జరిగిందో తెలియదు గానీ, ప్రధానమంత్రిని కలవడానికి వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇకపై తన తరఫున అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్న చూసుకుంటారని ప్రధాని కార్యాలయం అధికారులతో విజయసాయిరెడ్డి సమక్షంలోనే చెప్పారు. అయినా ఆయన అప్పుడు మౌనంగానే ఉండి-పోయారు. ఆర్థిక నేరాలు చేయడంలో అవిభక్త కవలలుగా వ్యవహరించిన జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి నిజంగా విడిపోతే పాపం పండినట్టే. అవినీతి కేసులలో కాకపోయినా మద్యం కుంభకోణంలో విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారతారా? అన్నదే ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్న.

> రాజకీయాల్లో ఉన్నవారు ప్రత్యర్థుల చావు కోరుకోవడం సమర్థనీయం కాదు. తెలంగాణలో ప్రజలు ఎంత స్వచ్ఛంగా ఉంటారో రాజకీయ నాయకులూ అలాగే ఉండాలి. ఉంటారని కోరుకుందాం!

తెలంగాణలో చావు భాష!


ఆంధ్రప్రదేశ్‌లో జగన్ జమానా అరాచకాల విషయం అలా ఉంచితే, తెలంగాణ రాజకీయాలలో ఇప్పుడు చావు భాష వినిపిస్తోంది. నిన్నటివరకు ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ నాయకులు, శాసనసభ్యులు జుగుప్సాకరమైన భాషను వాడేవారు. తెలుగు ప్రజలు ఆ భాషను మౌనంగా భరిస్తూ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణలో నాయకులు భాష విషయంలో అదుపు తప్పలేదు. ఇప్పుడు తెలంగాణలో కూడా పరిస్థితి మారుతోంది. రాష్ట్రానికి సంబంధించిన అంశాలను కేంద్రం నుంచి సాధించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేయాలని, అది కూడా చచ్చే వరకు దీక్ష చేయాలని కేటీఆర్ కటువుగా అన్నారు. ఆమరణ నిరాహార దీక్ష అనడం వేరు, చచ్చే వరకు దీక్ష అనడం వేరు. కేటీఆర్ మాటలతో నొచ్చుకున్నారో ఏమో తెలియదు గానీ, ముఖ్య-మంత్రి రేవంత్‌రెడ్డి కూడా తాజాగా నోరు జారారు. కేసీఆర్ స్టేచర్ నుంచి [illegible]ర్ మీదకు వచ్చారని, ఇలాగే వ్యవహరిస్తే మార్చురీకి వెళతారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమైనప్పటికీ బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు వాడాల్సిన భాష ఇది కాదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి భాషను మాట్లాడిన వారు ఏం బావుకున్నారు? అలాంటి భాషను ప్రోత్సహించిన జగన్‌రెడ్డి కూడా 11 సీట్లకే పరిమితమయ్యారు. వైసీపీతో పాటు రాష్ట్రం కూడా దెబ్బతింది. రాజకీయాలు కలుషితమయ్యాయి. ఇప్పుడు తెలంగాణలో ఈ జాడ్యం అవసరమా? రాజకీయాలు హుందాగా ఉండాలే గానీ రొచ్చుగా మారకూడదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు

> కొత్తగా అధికారంలోకి వచ్చినవాళ్లు పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి కనీసం ఆరు నెలలు సమయం పడుతుంది. ముఖ్యమంత్రిగా పద్నాలుగేళ్ల పాటు పనిచేసిన చంద్రబాబు కూడా ఇప్పుడు పరిస్థితులను చక్కదిద్దడానికి ఆరు నెలలకు పైగా సమయం పట్టిందని చెబుతున్నారు. అలాంటిది ముఖ్యమంత్రిగా ఏ మాత్రం అనుభవం లేని జగన్‌రెడ్డి మాత్రం ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన నాటి నుంచే తాను రూపొందించుకున్న దోపిడీ స్కెచ్‌ను అమలు చేయడం మొదలుపెట్టారు. ఈ స్కెచ్ అమలులో సహకరించే అధికారులను గుర్తించి అంతే వేగంగా ఆయా స్థానాలలో నియమించారు. మద్యం కుంభకోణం సాఫీగా జరగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించారంటే ఆ స్కాం లోతు తెలుస్తోంది. ఏపీ బ్రూవరీస్ కార్పొరేషన్‌ను ప్రభుత్వ సంస్థగా కాకుండా ప్రైవేటు సంస్థలా నడిపారు. భారతి సిమెంట్‌లో పనిచేస్తున్న కిరణ్ కుమార్‌రెడ్డి అనే వ్యక్తి తన మనుషులతో మద్యం అమ్మకాలను పర్యవేక్షించేవారు. ఆయన మనుషులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు చెల్లించడం హైలైట్.

ఉన్న అక్కసును కేటీఆర్ దాచుకోలేకపోతున్నారు. ముఖ్యమంత్రి కూడా కేసీఆర్ కుటుంబంపై అంతే అక్కసుగా ఉంటున్నారు. అటు కేసీఆర్ అండ్ కో ఇటు రేవంత్‌రెడ్డి అండ్ కో ఇకనైనా పరుష పదజాలానికి దూరంగా ఉండాలి. వాద ప్రతివాదాలు వేరు, దూషించుకోవడం వేరు. ప్రజలు అన్నీ గమనిస్తుంటారు. హద్దు మీరిన వారిని తగిన సమయంలో శిక్షిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు శాసనసభ్యులుగా ప్రతిపక్షంలో కూర్చొని తమ భాషా నైపుణ్యంతో ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెట్టడమే కాకుండా సభలో నవ్వులు పూయించే వారు. ఆ ఇరువురు నాయకుల వాగ్ధాటి ముచ్చటగా ఉండేది. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉండిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కూడా వారిపై కోపగించుకునేవారు కారు. అంతే స్పోర్టివ్‌గా బదులిచ్చేవారు. దూషణ భూషణల వల్ల నాయకుల స్థాయి గానీ, ఔన్నత్యం గానీ పెరగదు. ఆంధ్రప్రదేశ్‌లో కొంత మంది మాజీ మంత్రులను ఇప్పటికీ బూతుల మంత్రులని పిల్లలు కూడా పిలుచుకోవడాన్ని తెలంగాణ రాజకీయ నాయకులు గుర్తించి తమను తాము సంస్కరించుకుంటే మంచిది. రాజకీయాల్లో ఉన్నవారు ప్రత్యర్థుల చావు కోరుకోవడం సమర్థనీయం కాదు. ఇకనైనా తెలంగాణలో ప్రజలు ఎంత స్వచ్ఛంగా ఉంటారో రాజకీయ నాయకులు కూడా అలాగే

దళిత సాహిత్యోద్యమ వేగుచుక్క

> దళిత హక్కుల తొలి దండోరా కుసుమ ధర్మన్న. వంద సంవత్సరాల క్రితమే దళిత సాహిత్య మౌలిక ఆశయాలను దశదిశలా చాటిచెప్పిన కుసుమ ధర్మన్న సృజన తత్వాన్ని, జీవన గమనాన్ని తడిమిచూస్తే ఆయన ప్రత్యామ్నాయ దృక్పథం అవగతమవుతుంది. హైదరాబాద్ కేంద్రంగా దళిత విముక్తి కోసం చారిత్రాత్మకమైన పోరాటం చేసిన భాగ్యరెడ్డివర్మ స్ఫూర్తి, ఆయన స్థాపించిన ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్, జీవరక్షా జ్ఞాన ప్రచార మండలి, మన్యసంఘాల పనితీరు, ఆ సంస్థల లక్ష్యాలు కుసుమ ధర్మన్న ఉద్యమ ప్రస్థానానికి ఎంతగానో దోహదపడ్డాయి.



జాతీయోద్యమ సందర్భంలో రాజమండ్రి వచ్చిన మహాత్మగాంధీ మాల మాదిగ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, ఒక ప్రజానాయకుణ్ణి ఆహ్వానించారు. గాంధీ పిలిచాడు కదా అని ఆ నాయకుడు మహదానందంతో అమాంతం పరుగెత్తుకుంటూ వెళ్లలేదు. 'అంటరాని ప్రజల పట్ల నిజంగా మీకు ప్రేమ ఉంటే స్వయంగా మా మాల పేటకు రావాలని' ఆ నాయకుడు గాంధీ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. గాంధీ స్వయంగా లక్ష్మీవారపుపేటకు వెళ్ళి ఆ నాయకుడిని కలుసుకున్నాడు. అంటరాని ప్రజల సంక్షేమానికి సంబంధించి ఆ నాయకుడి సూచనలు, సలహాలు తీసుకున్నాడు. అచంచలమైన అతని దీక్షాద-క్షతలను, ఆత్మగౌరవతత్వాన్ని గ్రహించిన గాంధీ అప్పటికప్పుడు అభినందన పత్రం రాసి అయనకందించాడు. సంస్కృతం, ఆంగ్లం, హిందీ, ఉర్దూ భాషల్లో అభినివేశం కలిగిన ఆ నాయకుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌తో పాటు నిజామాంధ్రలోని ప్రముఖ నాయకుల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. అణగారిన వర్గాల అభివృద్ధికి జీవితాన్ని ధారపోసిన ఆ ప్రజానాయకుడి పేరు దళిత ఉద్యమ వైతాళికుడు కుసుమ ధర్మన్న. 'హక్కులై ప్రాణమిడుట ద్రోహం-బుకాద'ని తెలుగు సాహిత్యంలో తొలిసారిగా దళిత హక్కుల దండోరా మ్రోగించిన కవి. కుల, మత, వర్గాది సనాతన వ్యాధులతో కునారిల్లుతున్న సమాజ ఆరోగ్యానికి తన రచనల ద్వారా సముచితమైన కార్యాచరణ ప్రణాళిక నందించిన అసమాన సాంస్కృతిక వైద్యుడు కుసుమ ధర్మన్న. దేశ సౌభాగ్య మూలాలను విస్మరించి స్వరాజ్య ఫలాలను ఆరగించాలని వడివడిగా పరు-గులు తీస్తున్న పోరాటయోధులకు సరైన దారి చూపిన దార్శనికుడు కుసుమ ధర్మన్న.

కవిగా, రచయితగా పత్రికా సంపాదకునిగా, బహుముఖ పాత్ర పోషించిన ధర్మన్న వెలివాడల చీకటిలో కుమిలిపోతున్న దళిత జాతిని చైతన్యభరితం చేశాడు. ఆధిపత్యవర్గాలు నిర్దేశించే ప్రధాన స్రవంతి ఉద్యమాల వెల్లువలో కొట్టు-కుపోకుండా, మొక్కవోని సంకల్పంతో 'ఆత్మగౌరవంబు నలరంగ', 'సాంఘిక సమరమ్ము సలుపంగ' కుసుమ ధర్మన్న ఆట్టడుగు బతుకు పొరల్లోకి సాగిపో-యాడు. అస్తిత్వ ఉద్యమాలు, కుల నిర్మూలనా పోరాటాలు అందించిన కొత్త అజెండా వెలుగుల్లో దళిత సాహిత్య చింతన గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా చర్చలు జరుగుతున్న ఈ సందర్భంలో దాదాపు వంద సంవత్సరాల క్రితమే దళిత సాహిత్య మౌలిక ఆశయాలను దశదిశలా చాటిచె-ప్పిన కుసుమ ధర్మన్న సృజన తత్వాన్ని, జీవన గమనాన్ని తడిమిచూస్తే ఆయన ప్రత్యామ్నాయ దృక్పథం అవగతమవుతుంది. ఆధునికాంధ్ర మహాకవులు 'హంగ్రీథర్టీస్' ప్రభావిత మహామహులు చూపుసారించని అసమ సమాజ ముఖచిత్రాన్ని కుసుమ ధర్మన్న తన రచనల్లో అద్భుతంగా ఆవిష్కరించాడు. అణగారిన వర్గాల నాయకుడిగా నిరంతరం ప్రజాజీవితంలో గడిపిన ధర్మన్న తదనుగుణమైన అనుభవాలతో, దళిత జీవన వాస్తవికతతో గొప్ప రచనలు చేశాడు.

'స్వరాజ్యం నా జన్మహక్కు' నినాదా-నికి భిన్నంగా 'సమానత్వం నా జన్మ-హక్కు' అని జాతీయోద్యమ పరిమి-తులను విమర్శించిన డాక్టర్ బాబాసా-హెబ్ అంబేద్కర్ కంటే ముందుగానే కుసుమ ధర్మన్న 1921 నుండి దళిత జాతీయ వాదాన్ని తన పాటల ద్వారా, పద్యాల ద్వారా సరళ సుందరంగా ప్రబోధించాడు. సామాజిక ప్రతిబంధ-కాల పట్ల మౌనం వహించి, స్వదేశ దాస్య బంధనాలను నిర్మూలించాలనే సందేశంతో సమకాలిన కవులందరూ ఘోషిస్తుంటే, 'స్వకులమునకాపాదించిన హైన్యతను నివారించుటయే జీవితోద్దేశము'గా కుసుమ ధర్మన్న కవితాగానం చేశాడు. స్వాతంత్ర్యోద్యమ కవులు భారతదేశ విముక్తి తత్వోపదేశాలను ప్రవచిస్తుంటే ఇందుకు భిన్నంగా కుసుమ ధర్మన్న 'నిమ్నజాతి ముక్తి తరంగిణి'యై జీవితపు సన్నని సందుల్లోకి ప్రవహించాడు. జాతీయోద్యమ కవులు, రచయితలు, భారతదేశ పౌరాణిక, చారిత్రక, సాంస్కృ-తిక వైభవప్రాభవాలను కీర్తిస్తుంటే ధర్మన్న మాత్రం సామాజిక వాస్తవికతను అర్థం చేసుకుని దళితుల చారిత్రక ఔన్నత్యాన్ని దళితుల సాంస్కృతిక ఘనతను, వారి శ్రమైక జీవన స్థితిగతులను విశదీకరించాడు. బ్రిటీష్ పాలకుల దుర్నీతిని ఎండగట్టాడు. ఒకవైపు సాటి మనుషులను కఠినంగ అణిచివేస్తూనే, మరొకవైపు తెల్లదొరల ఆధిపత్యాన్ని వ్యతిరేకించే నాయకుల ద్వంద్వ ప్రవృత్తిని ధర్మన్న విమర్శించాడు. ప్రత్యామ్నాయ వివేచనతో, అనుభవజ్ఞానంతో జాతీయోద్యమ లోపభూయిష్ట విధానాలను ఎంతో సాహసోపేతంగా ఎత్తిచూపాడు. గరిమెళ్ళ సత్యనారాయణ రచించిన మాకొద్దీ 'తెల్లదొరతనం' అనే గేయం తెలుగునాట ప్రతిధ్వనిస్తున్న సమయంలో ఖ్యాతి గాంచిన గరిమెళ్ళ గేయస్ఫూర్తికి భిన్నంగా 'మాకొద్దీ నల్లదొరతనం' అనే గీతంతో కుసుమ ధర్మన్న సాహిత్యంలో సంచ-లనం సృష్టించాడు. అణగారిన ప్రజల్లో అగ్ని పర్వతంలా పెల్లుబుకుతున్న భావావేశానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ గీతం భారతీయ సాహిత్యంలోనే విలక్షణమైనదిగా పేర్కొనవచ్చు. విప్లవాత్మకమైన మా కొద్దీ నల్లదొరతనం గీతం దళిత జాతీయవాదానికి మేనిఫెస్టోలాగా కనబడుతుంది. అవిశ్రాంతమైన శ్రమతో తమ జవసత్వాలను ధారపోసి వ్యవసాయ అభివృద్ధికి ఆధారభూతంగా నిలిచే కూలీలతో సంబంధం లేకుండా అన్నట్లుగా కేవలం రైతును మాత్రమే తెలుగు కవులు ఉన్నతీకరించారు. ఇలాంటి వేలం వెర్రి సాహిత్య తత్వాన్ని త్రోసి-రాజని బడారైతుల పెత్తనాన్ని విమర్శించి దళిత పాలేరుల కృషిని ప్రస్తుతిం-చాడు ధర్మన్న. 'కడుపు గొట్టి నీదు కష్టార్జితములాగి/ గుణముధనము జెరచి కూడు తినుచు/ గొప్పవాడననుచు నొప్పుచుండెదె? రైతు' అంటూ రైతుల ఉన్న-తికి దళితుల పతనానికి కారణాలను విశ్లేషించాడు.

హైదరాబాద్ కేంద్రంగా దళిత విముక్తి కోసం చారిత్రాత్మకమైన పోరాటం చేసిన భాగ్యరెడ్డివర్మ స్ఫూర్తి, ఆయన స్థాపించిన ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్, జీవరక్షా జ్ఞాన ప్రచార మండలి, మన్యసంఘాల పనితీరు, ఆ సంస్థల లక్ష్యాలు కుసుమ ధర్మన్న ఉద్యమ ప్రస్థానానికి ఎంతగానో దోహదపడ్డాయి. మాకొద్దీ నల్లదొరతనం గీతంలో తెలంగాణ దళిత సంస్కర్తలైన బాలముకుందు, రావి-చెట్టు రంగారావు, పల్లాట శేషయ్య ఆదయ్యలాంటి ఎంతో మంది సేవలను ధర్మన్న స్మరించుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్‌ను కుసుమ ధర్మన్న గుండెలకు హత్తుకున్నాడని, నైజాంరాష్ట్ర సంస్కర్తల గురించి ధర్మన్న లాగా తెలంగాణవాళ్లు రికార్డు చేయలేదని సంగిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నాడు.

■ డాక్టర్ కోయి కోటేశ్వరరావు

అభివృద్ధికి అడుగులు

స్టేషన్‌ఘనపూర్‌కు నిధుల వెల్లువ



ప్రజాపాలన సభకు శివునిపల్లిలో సిద్ధమైన వేదిక

జనగామ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గంలోని పలు పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి భారీ మొత్తంలో నిధులు విడుదలవగా ఆ పనులకు ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ముఖ్యంగా ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డివిజన్ స్థాయి కార్యాలయాల సముదాయం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, వంద పడకల ఆస్పత్రి సహా పలు అభివృద్ధి పనులు పట్టాలెక్కనున్నాయి. 13 శాఖలకు సంబంధించి 30 అభివృద్ధి పనులకు రూ.800 కోట్లు మంజూరవగా ఆ పనులకు రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. అలాగే 50వేల మందితో శివునిపల్లి వద్ద జరిగే 'ప్రజాపాలన' బహిరంగ సభ ద్వారా జిల్లాకు మరిన్ని వరాలు ఇస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే 'ప్రజాపాలన' సభకు వచ్చే వారు ఎండ ఇబ్బందులు పడకుండా జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు. దాహార్తిని తీర్చేందుకు మంచినీటి, మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే సభకు వచ్చే వారి వాహనాల కోసం రెండు చోట్ల పార్కింగ్ పాయింట్లను ఇచ్చారు. సీఎం పర్యటన నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి జనసమీకరణ చేస్తున్నారు. ఓవైపు కడియం శ్రీహరి, కాంగ్రెస్ శ్రేణులతో పాటు అధికారిక కార్యక్రమం కావడంతో మరోవైపు అధికారులు కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సీఎం సభ కోసం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి జనాన్ని తరలించేందుకు 260 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు.

సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా

సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌లో 2.10గంటల పాటు పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12.25గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి స్టేషన్‌ఘన్‌పూర్ చేరుకుంటారు. మధ్యాహ్నం

మిగతా 5వ పేజీలో..

- నేడు సీఎం రేవంత్ రాక.. రూ.800కోట్ల పనులకు శంకుస్థాపన
- శివునిపల్లిలో 50వేల మందితో 'ప్రజాపాలన' బహిరంగసభ
- పటిష్ఠ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం



సభా స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం, సీపీ, కలెక్టర్

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎంపీ కావ్యతో కలిసి విలేకరుల సమావేశం

5



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య



సండే స్పెషల్ SUNDAY SPECIAL

దాన ధర్మాల.. జకాత్

రంజాన్ మాసంలో ఇదో పవిత్ర కార్యక్రమం

- సంపాదనలో కొంత పేదలకు పంచాలని బోధిస్తున్న ఖురాన్
- డబ్బు, ఆస్తిపై వ్యామోహాన్ని దూరం చేయడమే పరమార్థం

కఠిన ఉపవాస దీక్షల మాసం రంజాన్. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠోర నియమనిష్టలతో రోజా పాటిస్తారు. అలాంటి పవిత్ర మాసంలో ముస్లింలు పాటించాల్సిన మరో పవిత్ర కార్యక్రమం జకాత్. అంటే ఏడాది పాటు తాము సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని పేదలకు పంచిపెట్టడం. ఈ జకాత్ చెల్లించడం వల్ల ధనం పరిశుద్ధమవుతుందని, డబ్బు, ఆస్తులపై వ్యామోహం తగ్గుతుందని ఖురాన్ చెబుతోంది. అయితే 'నిసాబ్' నిర్ణయించిన పరిమాణం మేరకు ఈ జకాజకాత్ చెల్లించాల్సి ఉండగా.. ఇందులోనూ ఇచ్చేవారు, తీసుకునే వారికి ఉండాల్సిన అర్హతలను సూచించింది. ముఖ్యంగా నిరుపేదలు, అనాథలకు తప్పనిసరిగా చెల్లించాలన్న పరమార్థం ఉందని మత పెద్దలు చెబుతున్నారు. - మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి

5

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:32 (ఆదివారం సాయంత్రం)
సహర్: 5:01 (సోమవారం ఉదయం)

వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ సత్యశారద అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థిరమైన జీవనశైలి, సరైన పరివర్తన అనే అంశంపై వినియోగదారులను చైతన్యపరిచేందుకు ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిందన్నారు. ఇండస్ట్రీయలైజేషన్, గ్లోబలైజేషన్‌తో వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు ప్రజల ఆరోగ్యానికి హానికరమన్నారు. ప్లాస్టిక్ వాడటంతో క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవించి మరణించారని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఆరోగ్యపరమైన జీవితం సాగించడానికి ప్రతీరోజు చేయాల్సిన వ్యాయామం ప్రాముఖ్యతను కూడా వివరించాలన్నారు. ఆర్థిక వ్యవస్థపై బాధ్యతతో వ్యవహరించి భవిష్యత్ తరాల కోసం ఒక మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడమే అని అన్నారు. స్థిరమైన జీవనశైలికి మారడానికి పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను వాడాలని, తాజా ఆహారాన్ని వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా జాతీయ కమిషన్ సభ్యుడు నరసింహారావు, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమారి, ఎంవీఐ శోభన్‌బాబు, ఎన్‌పీడీసీఎల్ ఎస్సీ గౌతమ్‌రెడ్డి, వ్యవసాయ అధికారి అనురాధ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ రాజు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

పరకాల నియోజకవర్గాభివృద్ధికి అధికారులు తోడ్పడాలి

- ఎన్నారైల భాగస్వామ్యం ఉండేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

హనుమకొండ కలెక్టరేట్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం పరకాల నియోజకవర్గ పరిధిలోని కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్‌మేళా నిర్వహణపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్‌టైల్‌పార్క్, పాలడెయిరీకి సంబంధించిన వివరాలను వరంగల్ జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి కౌసల్యాదేవి ఎమ్మెల్యేకు తెలిపారు. టెక్స్‌టైల్ పార్క్, పాలడెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, ఇతర అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.

అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైలు భాగస్వామ్యం అయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడిరంగంలో రాణించే విధంగా పాల డెయిరీలు ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ములుకనూరు సొసైటీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల(ఏప్రిల్) 4వ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో చిన్నతరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 3,500 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్4వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50వరకు వివిధ సంస్థలు కంపెనీలు వస్తున్నాయన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే రేవూరి పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

భక్త జనసంద్రంగా కొమ్మాల జాతర

- పోటెత్తిన భక్తులు.. లక్షమందికి పైగా దైవదర్శనం
- డీజేలతో హోరెత్తిన రాజకీయ ప్రభల జోరు
- పోలీసుల హెచ్చరికలు బేఖాతరు

గీసుగొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు రెండోరోజు బుధవారం భక్తులు పోటెత్తారు. భక్తుల తాకిడితో జాతర భక్తజన సంద్రంగా మారింది. ఉదయం నుంచి దైవదర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. సాధారణ దర్శనానికి గంటల కొద్దీ సమయం పట్టింది. దాదాపు లక్ష మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో అద్దెంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ప్రత్యేక దర్శన క్యూలైన్‌లలో కూడా భక్తుల రద్దీ కనబడింది. ఆలయ ఆవరణలో భక్తులతో కిక్కిరిసిపోయింది. వరంగల్ తదితర ప్రాంతాల నుంచి ఎడ్లబండ్లపై వచ్చిన భక్తులు రోడ్ల పక్కనే విడుదులు, విందులు చేసి నృత్యాలు చేశారు.

వెల్లువలా ప్రభ బండ్లు

కొమ్మాల జాతరలో రాజకీయ ప్రభ బండ్లు పార్టీ జెండాలు, నాయకుల కటౌట్‌లు ఏర్పాటు చేసుకొని డీజేలతో అట్టహాసంగా తరలివచ్చాయి. వరంగల్ నుంచి జాతర వరకు ఎండ్లబండ్ల ప్రవాహంలా మారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు భక్తి గుర్రం, ఏనుగు, ఒంటె వంటి ప్రభబండ్లను ప్రదర్శనగా తీసుకొచ్చారు. పోలీసులు రాజకీయ ప్రభల ముందు డీజేలను పెట్టకూడదని హెచ్చరించినా పట్టించుకోలేదు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, సంగెం మండలాలు నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంసీపీఐ, సీపీఎంలకు చెందిన రాజకీయ ప్రభలు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. డీజేలతో వరంగల్ - నర్సంపేట రోడ్డు మారుమోగింది. మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డిలకు సంబంధించిన భారీ ప్రభల ర్యాలీలు, వాటి ముందు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దీంతో ప్రధాన రహదారి వరంగల్-నర్సంపేట రోడ్డుపై మచ్చాపూర్ నుంచి గిర్నిబావి వరకు భక్తుల వాహనాలు, ప్రభలతో రద్దీగా మారింది. కాగా, వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిలో ఆలయ ఆర్చిగేటు వద్ద ప్రభలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సీఐ మహేందర్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసాచార్యులు, అర్చకులు కాండూరి రామాచారి, విష్ణు, పణీంద్ర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కడారి రాజు పాల్గొన్నారు.



జాతరకు వస్తున్న రాజకీయ ప్రభలు



ప్రత్యేక, శీఘ్ర దర్శన క్యూలైన్‌లలో భక్తులు



ఉత్సవమూర్తులు

క్రీడలకు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- సందడిగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ చాంపియన్‌షిప్

వరంగల్ స్పోర్ట్స్ మార్చి 15(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ టెన్నికాయిట్ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం సందడిగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా పోటీల జెండాను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి గురించి మాట్లాడారన్నారు. ఈ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభకనబర్చి జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. టెన్నికాయిట్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు రాజ్‌కుమార్, శ్యామ్‌లు మాట్లాడుతూ.. రెండురోజుల పాటు జేఎన్ఎస్ వేదికగా రాష్ట్రస్థాయిలో టెన్నికాయిట్ నాకౌట్‌పద్ధతిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు, 50మంది టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లు పాల్గొన్నారన్నారు. ఇక్కడ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 25నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరగనున్న జాతీయస్థాయి టెన్నికాయిట్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు, వేముల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, సాట్ కోచ్ సద్గురు, టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బీఆర్ అంబేద్కర్, కోశాధికారి జాహర్, వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ బాధ్యులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



గిర్నిబావిలో గందరగోళం

- కొమ్మాల జాతరకు ప్రభబండ్ల తరలింపులో ఘర్షణ
- బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట
- పోలీసులు లాఠీచార్జ్.. పలువురికి గాయాలు
- నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో ధర్నా

దుగ్గొండి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు తరలివస్తున్న రాజకీయ ప్రభ బండ్ల ర్యాలీలో గందరగోళం చోటు చేసుకుంది. మండలంలోని గిర్నిబావిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు చేసి ఇరు పార్టీల కార్యకర్తలను అదుపు చేసినప్పటికీ తోపులాట చోటు చేసుకొని ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో కార్యకర్తలను అదుపు చేయడానికి పోలీసులు ఒక్కసారిగా లాఠీచార్జ్ చేశారు. అదే సమయంలో కార్యకర్తలు టపాకాయలు కాల్చడంతో పోలీసుల కాల్పులుగా భావించి కార్యకర్తలతో పాటు పలువురు భయాందోళన చెందారు. పోలీసుల లాఠీచార్జీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలకు స్వల్పంగా గాయాలయ్యాయి. బీఆర్ఎస్ కార్యకర్తలైన కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, యార శ్రీనివాస్, సద్ది నర్సింహారెడ్డిలతో పాటు పలువురికీ స్వల్ప గాయాలయ్యాయి. అదేవిధంగా కాంగ్రెస్‌కు చెందిన కొంత మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న డీసీపీ అంకిత్‌కుమార్ సంఘటన స్థలం చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షణ చేశారు.


గిర్నిబావి వద్ద లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిరసన

గిర్నిబావిలో శనివారం ప్రభబండ్ల ర్యాలీలో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జ్‌ను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. కొమ్మాల జాతర నిర్వహణలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభ బండ్లకు తొలుత ఉదయం 11 గంటలకు సమయం ఇచ్చారని, తర్వాత నిరాకరించారన్నారు. పోలీసులు ఏకపక్షంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేశారని, పలువురిని గాయపరిచారని అన్నారు. లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూలేని శాంతిభద్రతలు తప్పలేదన్నారు. పోలీసులు తుపాకులతో బెదిరింపులకు పాల్పడడం సరైందికాదన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే ప్రతి చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, డివిజన్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, లాఠీ చార్జీలో గాయపడిన బాధితులు తదితరులు పాల్గొన్నారు.


రహదారిపై నిరసనలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

అవి పోలీసు కాల్పుల కావు.. : సీపీ సన్‌ప్రీత్‌సింగ్

హనుమకొండ టౌన్: దుగ్గొండి మండలం గిర్నిబావి సమీపంలో శనివారం ప్రభ బండ్లను తరలించే క్రమంలో పోలీసులకు, ప్రభ బండ్ల నిర్వాహకులకు స్వల్ప తోపులాట జరిగిందని, అయితే పోలీసు కాల్పులు జరిగినట్లుగా సోషల్ మీడియాలో ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ సీపీ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలిస్తుండగా కొంత మంది వ్యక్తులు అత్యుత్సాహం ప్రదర్శించి విధులు నిర్వర్తిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా ముందుకు వెళ్లే క్రమంలో తోపులాట జరిగినట్లు తెలిపారు. కాగా, కొన్ని ప్రచార మాధ్యమాల్లో ఈ సంఘటనలో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తల సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడాన్ని సీపీ తీవ్రంగా ఖండించారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే



సమావేశంలో మాట్లాడుతున్న క్షమాదేశ్‌పాండే

బాలసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : వినియోగదారుల రక్షణ చట్టంపై అందరు అవగాహన పెంచుకోవాలని హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. శనివారం హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని సఖీ సెంటర్‌లో జిల్లా వినియోగదారుల సలహా సంఘం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారుల రక్షణ చట్టం గురించి అవగాహన కలిగించేందుకు వివిధ రకాల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు డబ్బు చెల్లించి ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు వస్తువుల నాణ్యత లేకపోయినా, కల్తీ జరిగి నష్టపోయినా డబ్బులు చెల్లించి పొందే సేవలలో లోపాలు ఉన్నా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ద్వారా నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. కుటుంబ అవసరాలకు మహిళలు వస్తువులను కొనుగోలు చేసినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పాల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ.. వినియోగదారుల నష్టపోయినప్పుడు నేషనల్ కన్జూమర్ హెల్ప్ లైన్ నంబర్ 1915కు ఫోన్ చేసి అవసరమైన సలహాలు, సూచనలు పొందవచ్చని అన్నారు. హక్కుల దినోత్సవం సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ.. మహిళలు తమ ఇంటికి సంబంధించి ఆన్‌లైన్ మార్కెటింగ్, టెలీ మార్కెటింగ్ చేసినప్పుడు వస్తువుల నాణ్యత, ధర విషయంలో డిస్కౌంట్లు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించినప్పుడు నాణ్యమైన వస్తువులను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె.దామోదర్, సెక్రటరి యుగంధర్, హనుమకొండ సీడీపీవో విశ్వజ, సర్వోదయకు చెందిన ఇందిర, రవీందర్, సఖీ సెంటర్ అడ్మిన్ హైమావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమ, రాజ్యలక్ష్మి, సృజన, హనుమకొండ మండల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

28న టెక్నికల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ పరిధిలో టెక్నికల్ ఉద్యోగుల ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ శనివారం ప్రకటించారు. ఈ నెల 20 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ చేపడుతారు. 21న మధ్యాహ్నం 2 గంటల వరకు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. 22న మధ్యాహ్నం 3 గంటల వరకు విత్‌డ్రాకు అవకాశం కల్పిస్తారు. 22న సాయంత్రం 4.30 గంటలకు పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 24న సాయంత్రం 4గంటల వరకు పోటీల్లో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వర్సిటీ క్యాంపస్‌లోని ప్రిన్సిపాల్ కళాశాలలో ఎన్నికలు నిర్వహిస్తారు బ్యాలెట్ పేపర్లపై తమకు ఇష్టమైన అభ్యర్థులకు ఓట్లు వేయాల్సి ఉంటుంది. ఎన్నికల అనంతరం 29న సాయంత్రం 4 గంటలకు ప్రిన్సిపాల్ కార్యాలయం వద్ద కౌంటింగ్ నిర్వహించి ఎన్నికలలో గెలుపొందిన విజేతల ఫలితాలను ప్రకటిస్తామని క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్నికల అధికారి ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ స్పష్టం చేశారు. ఇతర వివరాలకు తమ ఆఫీస్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు లయన్స్ ఆధ్వర్యంలో 'సంకల్ప నివేదితం'



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి

హనుమకొండ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 'సంకల్ప నివేదితం' పేరిట జిల్లాస్థాయి లయన్స్ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాలు వేదికగా తనతోపాటు వీడీజీ - 1 డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, వీడీజీ - 2 నరహరి సుధాకర్‌రెడ్డిలతో కలిసి నిర్వహిస్తున్న ఈ లయన్స్ సమ్మేళన విశేషాలను మీడియాకు చెప్పారు. ముఖ్య అతిథిగా పూర్వ అంతర్జాతీయ డైరెక్టర్ కేజీ రామకృష్ణమూర్తితో పాటు మల్టీపుల్ నేతలు దీపక్ భట్టాచారి, ఎస్.నరేందర్‌రెడ్డి, హెచ్.రాజిరెడ్డిలతోపాటు ఉమ్మడి జిల్లాలో పూర్వ గవర్నర్లుగా పనిచేసిన లయన్స్ ప్రముఖులందరూ పాల్గొంటారని వెంకట్‌రెడ్డి చెప్పారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 73 క్లబ్‌లకు విస్తరించిన నేపథ్యంలో అన్ని క్లబ్‌ల నుంచి సుమారు 2వేల మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

హాజరు కానున్న మల్టీపుల్ నేతలు, జిల్లా ప్రతినిధులు

పురాతన క్లబ్‌లలో అగ్రగామిగా ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి చైర్‌పర్సన్ వద్దిరాజు గణేష్, కో చైర్‌పర్సన్‌గా కె.రాంగోపాల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు, కేబినెట్ సెక్రటరీగా సయ్యద్ హబీబ్, డాక్టర్ నివేదితలు నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారని వారు చెప్పారు. ఉదయం 9 గంటలకు లయన్స్ సంస్మరణ సభతోపాటు ఉమ్మడి జిల్లలోని క్లబ్‌ల బ్యానర్ ప్రజంటేషన్, ప్రిలినరీ సదస్సుతోపాటు వచ్చే యేడు ఎస్‌వీడీజీ కోసం ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

ఎన్నికల బరిలో నలుగురు

ఈసారి ఆదివారం జరగనున్న సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ కోసం జరగనున్న ఎన్నికల బరిలో నలుగురు పోటీ పడుతున్నారు. వీరిలో హనుమకొండ క్లబ్ నుంచి రేపూరి రమణారెడ్డి, స్టేషన్ ఘనపూర్ క్లబ్ నుంచి జి.హరికిషన్‌రెడ్డి, హసన్‌పర్తి క్లబ్ నుంచి డాక్టర్ అజిత్‌కుమార్, జనగామ క్లబ్ నుంచి పెద్ది వెంకటనారాయణగౌడ్‌లు పోటీ పడుతున్నారు. ఆదివారం రాత్రి వరకు ఓటింగ్ ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, ఈసారి స్పెషాలిటీ క్లబ్‌ల స్థాపనకు ప్రత్యేక శ్రద్ధ చూపామని, హనుమకొండ రెవెన్యూ కాలనీలో లయన్స్ నేత్ర వైద్యశాలను ప్రారంభింపజేసుకున్నామని, అవసరార్థులకు ఇప్పటి వరకు రూ.కోటికిపైగా వెచ్చింది సంక్షేమం నిర్వహింపజేశామన్నారు. లయన్స్ అంతా సకాలంలో సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న భోగేశ్వర్‌రావు

యూజీసీ కొత్త ముసాయిదాను ఉపసంహరించుకోవాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ భోగేశ్వర్‌రావు, మహేశ్

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ విద్యా విధానం-2020 పేరుతో విద్యా కాషాయికరణ కుట్రలకు పాల్పడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ ముసాయిదాను వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ బోగేశ్వర్‌రావు, పీడీఎస్‌యూ జాతీయ నేత పి.మహేశ్ డిమాండ్ చేశారు. శనివారం కేయూ దూరవిద్య కేంద్రంలోని ప్రొఫెసర్ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో యూజీసీ కొత్త ముసాయిదాను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ వరంగల్ జిల్లా కమిటీ నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోగేశ్వర్‌రావు, మహేశ్‌లు మాట్లాడుతూ.. వర్సిటీలకు నిధులిచ్చే యూజీసీ తన పరిధి దాటి కొత్త నిబంధనలను చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీల్లో బోధన సిబ్బందితో పాటు వీసీల నియామకాల్లోనే నిబంధనలను సడలించారని పేర్కొన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించే కుట్రలకు దిగారని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల రిజర్వేషన్లపై స్పష్టత లేదన్నారు. ఉన్నత విద్యకు బీసీ, ఇతర సామాజిక వర్గాల అభ్యర్థులు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.

విద్యను కార్పొరేటీకరణ, కాషాయికరణ చేసే కుట్ర కేంద్రం తీసుకువస్తోందని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులను వీసీలుగా నియమించేందుకు కొత్త యూజీసీ నిబంధనలను మారుస్తున్నారన్నారు. ఎన్‌టీఏ పరీక్షలను తమకు అనుకూలంగా మార్చుకుని బీజేపీ భావజాలం కలిగిన వారిని రిక్రూట్ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కొత్త యూజీసీ నిబంధనలతో ఉన్నత విద్యా రంగంలో ఫీజులు పెరిగితే విద్యార్థులు తీవ్ర ఆర్థిక భారానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐడీఎస్ఓ నేతలు మధుసూదన్, బీసీ విద్యార్థి నేత అరెగంటి నాగరాజుగౌడ్, పీడీఎస్‌యూ పూర్వ జిల్లా అధ్యక్షుడు రాచర్ల బాలరాజు, పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేశ్, కోశాధికారి పవన్, సభ్యులు గణేశ్, పండు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 22 నుంచి

పలు రైళ్లు దారి మళ్లింపు



కాజీపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రీ డెవలప్ మెంట్ పనుల దృష్ట్యా ఏప్రిల్ 22 నుంచి 27 వరకు సికింద్రాబాద్ మీదుగా వెళ్లే పలు రైళ్లను మౌలాలి, సనత్‌నగర్ బైపాస్ మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. దారి మళ్లించి నడుపుతున్న రైళ్లలో విశాఖపట్నం - నాందేడ్, విశాఖపట్నం - సాయినగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్, వాస్కోడిగామా - జసిడీస్ వీక్లి ఎక్స్‌ప్రెస్, మచిలీపట్నం - షిర్డీ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉన్నాయి. ఈ రైళ్లద్వారా ప్రయాణించే ప్రయాణికులు సికింద్రాబాద్‌లో స్టాప్ లేదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టికెట్‌లు బుక్ చేసుకోవాలని రైల్వే అధికారులు తెలిపారు.

బ్యాంకు వారు వేధిస్తున్నారంటూ ఇద్దరి ఆత్మహత్యాయత్నం

- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు
- వారిని కాపాడే యత్నంలో మరొకరికి అంటుకున్న మంటలు
- వరంగల్ జేపీఎన్ రోడ్డులో ఘటన

వరంగల్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : బకాయిల విషయమై బ్యాంకు వారు వేధిస్తున్నారంటూ వరంగల్ జేపీఎన్ రోడ్డులోని చెలుపూరు బ్రదర్స్ దుస్తుల షాపులో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇక వారి వెనుకే ఉన్న మరో వ్యక్తికి కూడా మంటలు అంటుకుని గాయాలయ్యాయి. ఈ ఘటన వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ ప్రాంతానికి చెందిన చెలుపూరు శశికిరణ్, హరీష్ ఇద్దరు వరుసకు అన్నదమ్ములు. వీరు వరంగల్ జేపీఎన్ మెయిన్‌రోడ్డులో చెలుపూరు బ్రదర్స్ పేరిట క్లాత్‌స్టోర్స్ స్థాపించి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. నాలుగేళ్లుగా వ్యాపారంలో నష్టాలు రావడంతో తమ షాపు పేరు మీద ఓ ప్రభుత్వ బ్యాంకుకు చెందిన కాజీపేట బ్రాంచ్‌లో రూ.కోటి19 లక్షలు రుణం తీసుకున్నారు. కాగా, నష్టాలు అధికం కావడంతో ఆ అన్నదమ్ములు తమ దుస్తుల షాపును కాసం ప్రశాంత్‌కుమార్ అనే వ్యక్తికి ఏడాది కిందట లీజ్‌కు ఇచ్చారు. ఆ తర్వాత కొన్ని నెలలు బ్యాంక్‌కు చెల్లించాల్సిన రుణ బకాయిలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు కోర్టు ద్వారా వారికి వేలం నోటీసు పంపించారు. ఆ తర్వాత వేలం ద్వారా మడూరు సంపత్ కుమార్ అనేవ్యక్తి షాపును దక్కించుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 11న అతడికి షాపు అప్పగించాల్సి ఉండగా.. తమకు గడువు కావాలని అసలు యజమానుల్లో ఒకరైన శశికిరణ్ తండ్రి ఆనంద్‌కుమార్ కోరడంతో రెండు రోజులు గడువిచ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత శనివారం సదరు బ్యాంక్ అధికారులు, కోర్టు ద్వారా నియమించిన అడ్వకేట్ కమిషనర్ ఎస్.కవిత, వేలంలో షాపును కొన్న మడూరి సంపత్‌కుమార్ కలిసి దుస్తుల షాపును స్వాధీనం చేసుకునేందుకు వచ్చారు. ఈ క్రమంలో చెలుపూరు హరీష్ భార్య తేజస్విని, శశికిరణ్ తండ్రి ఆనంద్‌కుమార్ తమపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అప్పటికే వారి వెనుక ఉన్న షాపు లీజుకు తీసుకున్న కాసం ప్రశాంత్‌కుమార్ వారిని ఆపే ప్రయత్నం చేయగా.. అతడికి కూడా మంటలు అంటుకుని గాయపడ్డాడు. అదే సమయంలో అక్కడ ఉన్న అట్టపెట్టెలకు మంటలు అంటుకోవడంతో భయానక వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో కొందరు స్థానికులు మంటలను ఆర్పి వారిని కాపాడగా.. ఈ లోపు అక్కడికి చేరుకున్న ఇంతేజార్‌గంజ్ పోలీసులు ఆ ముగ్గురిని వరంగల్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆనంద్‌కుమార్, తేజస్విని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్టు వైద్యులు తెలిపారు. ఇక ఈ ఘటనపై శశికిరణ్ తమకు ఫిర్యాదు చేశారని ఇంతేజార్‌గంజ్ సీఐ మహ్మద్ అబ్దుల్ షూకూర్ తెలిపారు. అయితే యూనియన్ బ్యాంక్ అధికారులు, కోర్టు ద్వారా నియమితులైన అడ్వకేట్ కమిషనర్ ఎస్.కవిత మాట్లాడుతూ తనఖా పెట్టిన చెలుపూరు బ్రదర్స్ దుస్తుల షాపును సీజ్ చేయడానికి ఈ నెల మార్చి 11వ తేదీన రాగా షాపు యజమాని తండ్రి ఆనంద్‌కుమార్, అతడి భార్య షాపును ఖాళీ చేయడానికి రెండు రోజులు గడువు కోరారని తెలిపారు. దీంతో శనివారం బ్యాంక్ అధికారులు, వేలంలో షాపును కొన్న మడూరి సంపత్‌కుమార్‌లతో కలిసి అక్కడికి రాగా చెలుపూరు హరీష్ భార్య చెలుపూరు తేజస్విని, శశికిరణ్ తండ్రి చెలుపూరు ఆనంద్‌కుమార్ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లు తెలిపారు. వారు కోర్టు ద్వారా డబ్బులు చెల్లించామని చెబుతున్నారని, కానీ అప్పటికే వేలం పూర్తయిందని, నిబంధనల ప్రకారం వేలంలో దక్కించు కున్న వ్యక్తికే చెందుతుందని స్పష్టం చేశారు. ఇక యజమానుల్లో ఒకరైన శశికిరణ్‌ను వివరణ కోరగా.. ఏడాదిన్నర కిందటే బ్యాంక్ వారికి తాము చెల్లించాల్సిన మొత్తం రూ.ఒక కోటి 19 లక్షలు కోర్టు ద్వారా చెల్లించామన్నారు. తాము లోన్ డబ్బులు చెల్లించినా కూడా వేధింపులకు గురిచేశారని, ఈ క్రమంలో తమ షాపును అక్రమంగా కొన్న వ్యక్తి మడూరి సంపత్‌కుమార్.. ఆయన కుమారులు, కోడళ్లతో కలిసి శనివారం తమ షాపు వద్దకు వచ్చి తీవ్రంగా కొట్టినట్లు శశికిరణ్ ఆరోపించారు. గడువు తీరిన తరువాత కోర్టులో డబ్బులు కట్టారని, ఆ డబ్బులు మీకు తిరిగి ఇస్తామని బ్యాంక్ అధికారులు తమను బెదిరించినట్లు వివరించారు. సీజ్ నోటీసు ఇచ్చాక కనీసం 15 రోజుల గడువు ఉంటుందని అడ్వకేట్ కమిషనర్ కవితతో తాము తెలిపినా కూడా బ్యాంక్ అధికారులతో కలిసి తమ పై దౌర్జన్యానికి పాల్పడినట్లు బాధితుడు శశికిరణ్ పేర్కొన్నారు. అధికారులు న్యాయవిచారణ చేపట్టి తమ కు న్యాయం చేయాల్సిందిగా షాపు యజమాని శశికిరణ్ విజ్ఞప్తి చేశారు. అయితే నిత్యం రద్దీగా ఉండే నగరంలోని జేపీఎస్ రోడ్డులో అందరూ చూస్తుండగానే జరగడం, ముగ్గురు వ్యక్తులు మంటల్లో కాలుతూ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే ముగ్గురు వ్యక్తులపై గుర్తుతెలియని వ్యక్తు లు పెట్రోల్ బాంబ్‌తో దాడి చేశారని సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం చర్చనీయాంశమైంది.



చికిత్స పొందుతున్న తేజస్విని, ప్రశాంత్‌కుమార్




మంటల్లో ఆనంద్‌కుమార్, అనంతరం ఆస్పత్రిలో..



WANTED
★ Wanted Female Marketing Executive's for a Reputed Pvt.Ltd Company, Salary : 12,000-20,000 Quali:- Inter/Degree, Age : 24 to 30 Contact : 7660009009, 7036229903
AJW-217369

WANTED
★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పని చేయడానికి అర్జెంట్‌గా వర్కర్ కావలెను. డిమార్ట్ పక్కన, అదాలత్, హన్మకొండ. సం॥ప్ర॥ 9032875606
AJW-226205

WANTED
★ ప్రముఖ 3 వీలర్ ఆటోషోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (అర్బన్ & రూరల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్. రుక్మిణి ఎంటర్ ప్రైజెస్, హంటర్ రోడ్, వరంగల్. సం॥ప్ర॥ 986899780, 7799181676
AJW-217365

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సం॥ప్ర॥8247771016, 8247771525
AJM-12932

WANTED
★ హన్మకొండ లోని ప్రముఖ కో-ఆపరేటివ్ బ్యాంకు నందు పనిచేయుటకు బ్యాంకింగ్ రంగంలో అనుభవం గల Accountants, Cashier, Service Managers కావలెను. అర్హత : డిగ్రీ/M.B.A. సం॥ప్ర॥ 9441863251.
AJW-226244

JOBS / WANTED
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9392290593
AJW-5781

సెక్యూరిటి గార్డ్స్ కావలెను
★ Wgl లో గల టెక్స్‌టైల్ పార్క్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అర్హత : S.S.C వయస్సు : 18 సం॥ పైన జీతం: 13,000/- నుండి 15,000/- +E.S.I, E.P.F. సం॥ప్ర॥ 9848022608, 8978459111
AJW-491

PLOT FOR SALE
★ 300 గజాల E/F ప్లాటు, 6 ఫీట్ల ఎత్తుతో చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి, 12/12 ఫీట్లతో రూము నిర్మించి GWMC ఇంటి నెంబర్‌తో గల రెడ్డిపురం పాయిక్షన్ కాలనీలో గల ప్లాటు అమ్మబడును. గజము ఒక్కంటికి రూ॥23,000/- సం॥ప్ర॥ 9395561655
AJW-226216

PLOTS FOR SALE
★ ఆరెపల్లి రింగ్‌రోడ్డు ప్రతిమా & NSR హాస్పిటల్స్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు, వ్యవసాయ భూములు అమ్మబడును.ములుగు రోడ్డు లో ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ అమ్మబడును/కొనబడును. సం॥ప్ర॥ 9281141001
AJW-4066

PLOT FOR SALE
★ వరంగల్ ఫూల్వాలగుట్ట ఎస్‌ఆర్‌రెడ్డి కాలనీ 4 Ways Road Face 34X75 సైజ్ Plot 280 Yards గల కమర్షియల్/ నివాస యోగ్యమైన క్లియర్ టైటిల్ ప్లాటు అమ్మబడును గలదు కావలసిన వారు సం॥ప్ర॥8106252007,9393822868
AJW-226429

3+2 స్కీం కలదు

FOR SALE
★ An Reputed Book Stall and xerox Shop for Sale. Near Nayeemnagar, Opposite to police Head Quarters, Hanamkonda. Contact : 8074797209
AJW-226245

SHOP FOR SALE
★ Shutter for Sale at Shapurji Complex, Ground Floor, Shop No-18, 360 Sft 12x30 Size East Face, Opp : Police Station, Kazipet. Contact : 9000935789
AJW-217363

COMMERICAL SPACE RENT
★ 2250 Sft fully Furnished Office Space Available for Rent, NGO's Colony Main Road Near Sumangali Function Hall. Cell.No: 9502299500, 9849155229
AJW-226399

KUDA PLOTS FOR SALE
★ పెద్దపెండ్యాలలో 8,500/- గజం. రాఘవాపూర్ లో 7,500/- గజం. 2 లక్షలు డౌన్‌పేమెంట్‌లో EMI సౌకర్యం గల ప్లాట్లు కలవు. సం॥ప్ర॥ 9553182182
AJW-217361

HOUSE FOR SALE
★ KU'X' Road, Tata Motors Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా, అశ్విక కాలని మెయిన్ రోడ్‌కు 200 చ॥గ॥లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును.సం॥ప్ర॥ 9849007864
AJW-217368

ఫ్లాటు అమ్మబడును
★ హనుమకొండ NIT దర్గా రోడ్డులో 266 గజాలు మరియు ప్రకాశ్‌రెడ్డిపేట షైత్రివనం కాలనీలో 300 గజాల ప్లాట్లు అమ్మబడును. నో బ్రోకర్స్. సం॥ప్ర॥ 9849362882
AJW-27809

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

TO - LET
★ హన్మకొండ చౌరస్తా వీణ బజార్ దగ్గర అన్నపూర్ణ మెస్ కిరాయికి ఇవ్వబడును. హోస్టల్లకు, హోస్టల్లీకు, గోదాములకు అనుకూలమైనది & 1st ఫ్లోర్‌లో సింగిల్ రూమ్ ఇంటకు ఇవ్వబడును. సం॥ప్ర॥ 8008795910, 9393743896
AJW-226403

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 1st floor 2BHK for family, Rent Rs.8,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-226235

కిరాయికి ఇవ్వబడను
★ భీమారం 2nd స్టేజ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పైన 2nd Floor 1800 చ॥గ॥ గల హాలు/భవనము, బిల్డింగ్‌లకు, ఏదైన ఫైనాన్, బిజినెస్ గాని ఏదైన ఆఫీస్‌లకు గాని కిరాయికి/లీజుకు ఇవ్వబడును. కావలసిన వారు సం॥ప్ర॥ 9393822868, 8106252007
AJW-226428

సీమ పందులను పెంచండి
★ నామాషి పడకుండా వ్యాపారంగా ఫామ్ పెట్టండి. 10సం॥ అనుభవం గల వారిచే సూచనలు, సలహాలు, ఇస్తూ బై బ్యాక్ అగ్రిమెంట్ కలదు. వివరాలు S.V. ఆగ్రో ఉన్నవైన్, వరంగల్. సం॥ప్ర॥ 9959426718
AJW-226237

సాయి సేవా వృద్ధాశ్రమము
★ హన్మకొండ వడ్డేపల్లి నందు అధునిక వసతులతో గత 10 సం॥ల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సం॥ప్ర॥ 9848444020, 9949189357
AJW-226395

ఉద్యోగావకాశాలు
★ పార్ట్ టైమ్ జాబ్స్ నెలకు రూ. 9,000/- మీ ప్రతిభను బట్టి అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం. కనీస అర్హత : 10వ తరగతి. సం॥ప్ర॥9606094176
AJW-226228

COACHING
★ Coaching for POLY-CET, TSRJC & ECET. Tuitions for Diploma, B.Tech and Inter Students. KALESHWARI INSTITUTE OF MATHS AND SCIENCE. MG Road, Warangal. Contact : 8125060314, 9032857572
AJW-226232

టూర్స్ & ట్రావెల్స్
★ శ్రీరంగం రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం గురువాయూర్ పొలని అరుణాచలం స్లీపర్ కోచ్ బస్ 22,500/- (20-03-2025 సాయంత్రం) పూర్తి వివరాలకు సం॥ప్ర॥ 9949758499
AJW-226095

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ నందు న్యూరో రిహాబిలిటేషన్, ట్రామాకేర్, వృద్ధుల సంరక్షణ, ట్రాకియాస్టమీ తదనంతర సేవలు, క్యాన్సర్ చికిత్స, క్రిటికల్ గాయాల సంరక్షణ, బెడ్ సోర్స్ డ్రెస్సింగ్ చేయబడును..శ్రీలక్ష్మి ivf సెంటర్ అంబేద్కర్ సర్కిల్.HNK. 9440325526, 7288069222.
AJH-13254

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

CHANGE OF NAME
★ I, RAVULA MANASA, W/o. GANTA JAYANTH REDDY (Old Name) H.No: 1-4-110/4, Shikhar Khan Gadda, Mahabubabad, Mahabubabad Dist. T.G., Pin 506 101. I have Changed my Name as GANTA MANASA W/o. GANTA JAYANTH REDDY (New Name) for all future purposes
AJW-226096

అర్జెంట్‌గా కావలెను
★ తొర్రూర్ మెయిన్ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహం నుండి బస్ డిపో వరకు 50 నుండి 100 గజాలు ప్లాటు (ఖాళీ స్థలం) అర్జెంటుగా కావలెను. పూర్తి వివరాలకు సం॥ప్ర॥ 9346630520, 8125808933
AJW-226097

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

దాన ధర్మాల.. జకాత్

సండే స్పెషల్ SUNDAY SPECIAL

రంజాన్ మాసంలో ఇదో పవిత్ర కార్యక్రమం
సంపాదనలో కొంత పేదలకు పంచాలని బోధిస్తున్న ఖురాన్
డబ్బు, ఆస్తిపై వ్యామోహాన్ని దూరం చేయడమే పరమార్థం



మహబూబాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కఠోర ఉపవాస దీక్షలతో నెల రోజుల పాటు కొనసాగే రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన పవిత్ర కార్యక్రమం జకాత్. జకాత్ అంటే తాము సంపాదించే దానిలో కొంత మొత్తాన్ని పేదలకు పంచిపెట్టడం. ముస్లింలు ఈ జకాత్‌ను తప్పనిసరిగా పాటించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆ ప్రకారం ముస్లింలు రంజాన్ మాసంలో దానధర్మాలు చేస్తుంటారు. ఉపవాసం (రోజా) శారీరక ఆరాధన కాగా, జకాత్‌ను ఆర్థిక ఆరాధనగా భావిస్తారు. జకాత్ చెల్లించడం వల్ల ధనం పరిశుద్ధ పరచబడుతుందని చెబుతారు. మానవుల్లోని ధనవ్యామోహాన్ని దూరం చేయడానికే అల్లాహ్ అతనిపై జకాత్ ఫర్జ్ (తప్పనిసరి) చేస్తారు. ఇస్లామియా (షరియత్) రీత్యా జకాత్ చెల్లించడం తప్పనిసరి. సమాజంలోని నిరుపేదల హక్కు అయిన జకాత్ చెల్లించకపోతే అది పరలోక జీవితంలో ఎంతటి విషమ పరిణామానికి గురికావాల్సి వస్తుందో ఈ హదిసు తెలియజేస్తుందని ముస్లింల నమ్మకం. జకాత్ చెల్లించడానికి అర్హులైన విశ్వాసులు తమ సంవత్సరం సంపాదనలో కొంత నిర్ణీత మొత్తాన్ని నిరుపేదలు, అనాథలకు తప్పనిసరిగా చెల్లించాలి. క్రమశిక్షణ, ఓర్పు, సహనానికి మారుపేరైన ఇస్లాం మతంలోని ముస్లింలకు ఈ నెలలో ఆ లక్షణాలు అద్దం పట్టేలా కన్పిస్తాయి.

ఎలా చెల్లించాలి ? ఎవరెవరు చెల్లించాలి ?

ధర్మశాస్త్రం (షరిషత్) 'నిసాబ్' నిర్ణయించిన పరిమాణం మేరకు యాభై రెండున్నర తులాల వెండి, ఏడున్నర తులాల బంగారం ఉండి సంవత్సరం గడిస్తే వాటి వెలకట్టి నూటికి రెండున్నర రూపాయల చొప్పున బీదవారికి చెల్లించాలి. అదే విలువల గల వెండి, బంగారాన్ని జకాత్‌గా చెల్లించవచ్చు. వెండి, బంగారాల వెలకు సరిపడు కరెన్సీ నోట్లు, నాణేలు ఉండి సంవత్సరం గడిచిపోతే వాటిపై కూడా నూటికి రెండున్నర రూపాయల చొప్పున జకాత్ తీసి పేదవారికి ఇవ్వాలి. వ్యాపారం ప్రారంభించిన తేదీ నుంచి సంవత్సరం గడిచిన తర్వాత స్టాకు విలువ, నగదు లెక్కించి ధర్మశాస్త్రం ప్రకారం జకాత్ చెల్లించాలి. వ్యవసాయోత్పత్తుల దిగుమతి ఎప్పుడవుతుందో అప్పుడే ఉష్ర్ పేరిట సంవత్సరానికి పంటలు తీసిన రెండు, మూడుసార్లు చెల్లించాలి. వర్షం, వాగువంకల ద్వారా పండే పంటలు, నదీతీరాల తేమ వల్ల పండే చిత్తడి భూముల్లోనూ ఉత్పత్తి అయ్యే ఫలసాయం నుంచి పదో భాగాన్ని ఉష్ర్‌గా చెల్లించాలి. ఆదేరీతిన కృత్రిమ కాలువలు, చెరువులు, జలాశయాలు, సాధారణ, గొట్టపు బావుల ద్వారా పండే భూములు, శ్రమద్వారా పండే భూముల్లో ఉత్పత్తి అయ్యే ఫలసాయంలో 20వ భాగాన్ని చెల్లించాలి.

జకాత్ సొమ్ముకు అనర్హులు వీరే..

జకాత్ ఎవరు పడితే వారు.. ఎవరికంటే వారికి ఇవ్వడానికి కుదరదు. ముఖ్యంగా తండ్రి, తల్లి, తాత, ముత్తాత, నాయనమ్మ, అమ్మమ్మ, అమ్మమ్మతల్లి, నాయనమ్మ తల్లి, కొడుకులు, కూతుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, మనుమల సంతానం, మనుమరాళ్ల సంతానం అంతే కాదు భర్తకు భార్య కానీ, భార్యకు భర్త కానీ జకాత్ ఇవ్వకూడదు.

జకాత్ తీసుకోడానికి అర్హులు..

- ఫకీర్ : పూటగడవని వారు, ఆస్తిపాస్తులు లేకపోగా జీవనోపాధి కోసం శ్రమించే శక్తి లేనివారు, వ్యాధిగ్రస్థులు, అనాథలు, వితంతువులు.
- మిస్కిన్ : ఇతరుల ముందు చేయిచాపని నిరుపేద, అవసరం ఉన్నప్పటికీ ఆత్మాభిమానం వల్ల ప్రజల ముందు చేయిచాపని వారు.
- రుణగ్రస్థుడు : అప్పుతీర్చలేని రుణగ్రస్థులు, ఆస్తిధ్వంసం అయిన వారు. అసాధారణ జరిమానా విధించబడిన వారు. వ్యాపారం దివాలా తీసిన వారు. విపత్తు సంభవించి సర్వం కోల్పోయిన వారు. అసాధారణ ఆపదల్లో చిక్కుకున్న వారు.
- ముసాఫిర్ (బాటసారి): ఆస్తిపరుడైనప్పటికీ ప్రయాణంలో అవసరమైనవారు.
- ఫిసబీలిల్లాహ్ : అల్లాహ్ మార్గంలో ధర్మ సంస్థాపనకు సంబంధించిన పనుల్లో ఉన్నవారు, ధార్మిక విద్యనభ్యసించే వారి సహాయార్థం.
- జకాత్ వసూలు చేసే (ఉద్యోగి) ఆమిలె సదఖాకి జకాత్ నుంచి ఇస్లామియా ప్రభుత్వం జీతం చెల్లించవచ్చు.

నిరుపేదల హక్కు ఫిత్రా..

రంజాన్ నెల రోజుల ఉపవాసాలు ముగిసిన తర్వాత షవ్వాల్ చంద్రదర్శనం జరిగిన మరుసటి రోజు ముస్లిం సోదరులు ఈదుల్ ఫిత్ర్ పండుగ ఘనంగా జరుపుకొంటారు. దీన్నే రంజాన్ అంటారు. ఫిత్రా అనే పదం ఇఫ్తార్ నుంచి వచ్చింది. ఇది ముస్లిలందరిపై విధిగా నిర్దేశింపబడింది. ఫిత్రా దానం అంటే సుమారు పావుతక్కువ రెండుసేర్లు గోధుమలు కానీ, వాటికి సమానమైన ధాన్యాలు కానీ లేక వాటి వెలకు సమానమైన నగదు కానీ, వస్త్రరూపంలో, నగదు రూపంలో చెల్లించవచ్చు. ఫిత్రా దానానికి ఆర్థిక స్థోమతతో ఎలాంటి సంబంధం లేదు. ప్రజలు పేద, ధనిక వర్గ బేధాలు లేకుండా ఫిత్రా చెల్లించాలి. కుటుంబ సభ్యులందరిపై ఫిత్రాదానం చెల్లించాల్సి ఉంటుంది. ఫిత్రాదానం ఈద్ (పండుగ) నమాజ్‌కు ముందే ఇవ్వాలి. పండుగనాడు అందరూ ఆనందోత్సాహాలతో కొత్త దుస్తులతో షడ్రసోపేతమైన భోజనాలతో, బంధుమిత్రుల కోలాహలంతో నిండి ఉంటే మరో పక్క నిరుపేదలు ఆకలితో అలమటించకుండా ఈ పండుగలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో పాటు నెల రోజుల ఉపవాసం ఉండే సమయాన సహజ దౌర్బాగ్యాల వల్ల జరిగే పొరపాట్ల నుంచి ప్రక్షాళన చేసుకోవడం కోసం ఈ ఫిత్రాదానం నిరుపేదల హక్కు అనే దృష్టితో చెల్లిస్తే దైవ ప్రసన్నతకు అర్హులవుతారంటారు.


జకాత్ చెల్లించే వారెవరంటే..

- తప్పనిసరిగా ముస్లిం అయి ఉండాలి
- జకాత్ చెల్లించే స్థోమత కలిగి ఉండాలి
- చైతన్యవంతుడైన వయోజనుడై ఉండాలి
- జకాత్ పుచ్చుకున్న వ్యక్తిని యజమానిగా చేయగలగాలి
- ఖురాన్ చూపించిన పద్ధతుల్లోనే జకాత్ చెల్లించాలి
- జకాత్ చెల్లించే వారు సంకల్ప బలంతో ఉండాలి

వారం వారం.. విష్ణు సహస్ర నామ పారాయణం

» ఐదేళ్లుగా కొనసాగిస్తున్న గిరిధర్ కృష్ణ » నేడు హైదరాబాద్‌లో సువర్ణఘంటా కంకణ ప్రదానం


పారాయణం చేస్తున భక్తులు


వెంకట గిరిధర క్రిష్ణ

హనుమకొండ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణానికి కఠోరమైన నియమాలు నిష్ఠలు లేవు. కావాల్సింది భక్తి ఒక్కటే. కుల మత వివక్ష లేకుండా అందరూ పారాయణం చేసుకోవచ్చు. ఏ సమయంలో చేసినా సత్ఫలితాలొస్తాయని నమ్మకం. పరమ రహస్యమైన పరమాత్మ తత్వమంతా ఈ వేయి నామాలలో అంతర్భాగంగా ఉందని నమ్ముతారు. విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణాలు జరిగే చోట విచారాలు, విషాదాలు, నైరాశ్యాలు, కన్నీళ్లు ఉండవని అంటారు. అలాంటి విష్ణు సహస్ర నామ పారాయణాన్ని ఐదేళ్లగా ప్రతీ శనివారం వారం వారం చేస్తూ రికార్డు సృష్టించిన ఘనత ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునికే దక్కింది. హనుమకొండ భీమారం ప్రాంతంలో నివాసం ఉంటున్న పరాంకుశం వెంకట గిరిధర కృష్ణ, శిరీష దంపతులు 2019 సెప్టెంబరు 17న తొలి పారాయణం ప్రారంభించారు. ఆయన వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన భార్య శిరీష కూడా అదే పాఠశాలలో గణితం టీచర్‌గా పని చేస్తున్నారు. గిరిధర్ కృష్ణ పాఠాలు చెప్పడంలోనే కాదు ఆధ్యాత్మిక పారాయణాల్లోనూ ఘనాపాఠీ కావడం గమనార్హం. ఆయనతో పాటు భార్య శిరీష కూడా పారాయణాల్లో పాలు పంచుకుంటున్నారు. తొలుత 11 వారాలు క్రమం తప్పకుండా చేయాలన్న ఈ పారాయణాల పరంపర 11 నుంచి 20కి, 20 నుంచి 25, 40, 50 ఇలా పొడిస్తూ.. మరో నాలుగు వారాలు అయితే ఏకంగా 300 పారాయణాలకు చేరుకోనుంది. ప్రతివారం ఏదో దేవాలయంలోనో లేక స్నేహితులు, బంధువుల ఇళ్లల్లోనే 20 నుంచి 50 మంది మహిళల, మిత్రుల సహకారంతో ప్రతి శనివారం సాయంత్రం 7 నుంచి ఈ పారాయణం కొనసాగుతూనే ఉంది. అలాగే పాపికొండలు వెళ్లినప్పుడు పడవలో, ఢిల్లీ, మధిర, బృందావనం ప్రదేశాలకు వెళ్లినప్పుడు విమానంలో శ్రీరంగం, అయోధ్య లాంటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు రైలులోనూ పారాయణాలు కొనసాగించడం విశేషం. కరోనా కష్ట కాలంలోనూ ఈ పారాయణాలను కొనసాగించారు. వందవ పారాయణం చేసినప్పుడు అఖండ పారాయణం అంటే శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి 7 గంటల వరకు నిరంతరం 120కి పైగా పారాయణాలు చేయించారు గిరిధర్. అదే విధంగా 250 పారాయణాల అనంతరం కూడా మరోసారి అఖండ పారాయణం పూర్తి చేశారు. ఇదే క్రమంలో సుదర్శన యాగం కూడా నిర్వహించారు. తిరుమల తిరుపతిని దర్శించకున్నప్పుడు జరిగిన పలు ప్రత్యక్ష సంఘటనలే తనను ఈ శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణానికి శ్రీకారం చుట్టేలా చేశాయని గిరిధర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 296 వారాలపాటు అంటే ఐదేళ్లగా ఈ పరంపర కొనసాగుతోందని, భగవంతుని కృపతో వేయి వారాలు కొనసాగిస్తామన్న నమ్మకం ఉందన్నారు.

నేడు సువర్ణ ఘంటా కంకణ ప్రదానం

హైదరాబాద్‌లోని సీవీ రామన్ అకాడమీ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో పారాయణ ఘనాపాఠి గిరిధర క్రిష్ణను శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ వైభవ రత్న బిరుదుతోపాటు సువర్ణ ఘంటా కంకణ ప్రదానం చేయనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు, అకాడమీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేశ్ వాది వెంకటేశ్వర్‌రావు చెప్పారు.

వెంకన్నకు జోరుగా మొక్కులు

» కొనసాగుతున్న ఎర్రగట్టు జాతర
» చిన్న రథచక్రాల బండ్ల ప్రదక్షిణ


స్వామివారికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు


స్వామి వారి గండ దీపానికి తైలం పోసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

హసన్‌పర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎర్రగట్టు వెంకన్న జాతర రెండోరోజు భక్తుల రాకతో శనివారం ఘనంగా సాగింది. ఈవో వెంకట్రావుతో పాటు 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం చిన్న రథచక్రాల బండ్ల ప్రదిక్షణ భక్తులను ఆకట్టుకుంది. భక్తులు వివిధ గ్రామాల నుంచి మేకలు, గొర్రెలు, ఎడ్ల బండ్ల రథచక్రాల బండ్లతో వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి పర్యవేక్షణలో కేయూ ఇన్‌స్పెక్టర్ సుంకరి రవికుమార్, ఎస్సైలు శ్రీకాంత్, రవీందర్ పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

భద్రకాళి అమ్మవారి సన్నిధిలో సినీ హీరో శ్రీకాంత్


భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీకాంత్

వరంగల్ కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీకాంత్ దర్శించుకున్నారు. శనివారం ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ ముందుగా వల్లభ గణపతిని అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు అమ్మవారి శేష వస్త్రాలను శ్రీకాంత్‌కు అందజేసి ఆశీర్వచనం చేశారు. శ్రీకాంత్ వెంట ప్రముఖ వైద్యులు డాక్టర్ పాములపర్తి రామారావు, ఆలయ సిబ్బంది కూచన హరినాథ్, ఫొటోగ్రాఫర్ శ్యామ్, అశోక్, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారి దర్శనార్థంకు వచ్చిన శ్రీకాంత్‌తో భక్తులు సెల్ఫీలు, ఫొటోలు దిగారు.

సినిమా షూటింగ్‌లకు వరంగల్ ఎంతో అనుకూలం

చారిత్రక నగరంగా పర్యాటక ప్రాంతమైన వరంగల్ సినిమా షూటింగ్‌లకు అనుకూలమైందని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ అన్నారు. తాను భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం ఇది రెండోసారి అన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ పెద్ద నగరమని ఇక్కడ అనేక చారిత్రక ప్రదేశాలు ఉన్నాయన్నారు. వరంగల్‌కు ఎయిర్‌ఫోర్ట్ కూడా మంజూరు కావడంతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగానే కాకుండా సినిమా షూటింగ్‌లకు కూడా అనుకూలమని అన్నారు. వ్యక్తిగత పనిపై వరంగల్‌కు రావడంతో అమ్మవారిని దర్శించుకున్నానని తెలిపారు.

ఎంచక్కా తాటిచెట్టు ఎక్కేయొచ్చు..



సహజంగా గౌడన్నలు తాటిచెట్లు ఎక్కుతారు. అందుకు వారు తమ సంప్రదాయ పరికరాలైన మోకులు వినియోగిస్తారు. కానీ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దత్తత గ్రామమైన ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తిలో మాత్రం ఆదివాసీలు తాటికల్లు గీస్తారు. అయితే ఇక్కడి ఆదివాసీలు మాత్రం ఇదిగో ఇలా తాటిచెట్లకు కంక బొంగులు కట్టి ఎక్కుతారు.

ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి







అభివృద్ధికి అడుగులు

(3వ పేజీ తరువాయి)


సభ స్థలిని పరిశీలిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

ఒంటి గంటకు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు, అక్కడి నుంచి కాన్వాయ్‌లో వేదిక వద్దకు చేరుకుంటారు. 1.10 నుంచి 1.20 మధ్య వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. 1.25 నుంచి 3 గంటల వరకు ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. తిరిగి 3.10 గంటలకు శివునిపల్లి హెలిప్యాడ్ నుంచి బేగంపేటకు తిరుగు ప్రయాణం అవుతారు.

వేదిక పైనుంచే రిమోట్ ద్వారా..

స్టేషన్‌ఘన్‌పూర్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వేదిక పైనుంచే శంకుస్థాపన చేయనున్నారు. నియోజ కవర్గంలో 13 శాఖలకు సంబంధించి రూ.800 కోట్లతో 30పనులకు రిమోట్ ద్వారా శ్రీకారం చుడతారు. దీని కోసం వేదికకు ఎడమ వైపున ఒకేచోట శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయగా సీఎం రేవంత్‌రెడ్డి వేదిక పైనుంచి రిమోట్ నొక్కి పనులను ప్రారంభిస్తారు.

సీఎం శంకుస్థాపన చేసే పనులు ఇవే..

జఫర్‌ఘడ్ మండలం కోనాయచలం వద్ద రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్టేషన్‌ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద రూ.5.50కోట్లతో నూతన డిగ్రీ కాలేజీ, రూ.45.5కోట్లతో -ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఘన్‌పూర్‌లో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుడతారు. రూ.148.76కోట్లతో దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా ఆర్ఎస్ ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750ఇందిరమ్మ ఇళ్లు, రూ.15కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి తాటికొండ, జిట్టగూడెం మీదుగా మల్లన్నగండి వరకు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే రూ.23.5కోట్లతో పలు బీటీ రోడ్ల నిర్వహణ పనులు, మహిళా శక్తి కింద 7 ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, బ్యాంకు లింకేజీ రుణాలకు గాను రూ.15.87కోట్లు, రూ.కోటితో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎన్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయ నిర్మాణం, రూ. 11.01కోట్లతో రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, జఫర్‌ఘడ్ మండలం సాగరం, చిల్పూరు మండలం కొండాపూర్, రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్, ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణాలు, రూ.2కోట్లతో బంజారా భవన్, రూ.12.9కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణం, రూ.245.25కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎంపీ కావ్యతో కలిసి విలేకరుల సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అందులో భాగంగానే రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు చేశారని, అందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం నిర్వహిస్తున్న ప్రజాపాలన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఎంపీ కడియం కావ్యతో కలిసి శనివారం సభా స్థలిని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి, కాంగ్రెస్, సీఎంరేవంత్ ఆహ్వానం, కార్యకర్తల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్‌లో చేరారన్నారు. పార్టీలో చేరిన తొమ్మిది నెలల కాలంలో అడిగిందే తడవుగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చి, టెండర్లు పిలిచిన తర్వాత అగ్రిమెంట్‌లు పూర్తయిన వాటికే సీఎం శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. ఈ పనులను 18 నెలల లోపు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.

15 నెలల కాలంలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి : ఎంపీ కడియం కావ్య

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌కు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన కృషితో మామునూరు ఎయిర్‌పోర్టు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, అభివృద్ధికి, కుడా మాస్టర్ ప్లాన్, కోచ్ ఫ్యాక్టరీ, అవుటర్ రింగ్ రోడ్డు అభివృద్ధికి రూ.5,500 కోట్ల నిధులు సీఎం మంజూరు చేశారన్నారు. ఇక ఘన్‌పూర్ నియోజకవర్గానికి కూడా రూ.800 కోట్లు మంజూరు చేశారన్నారు. కాజీపేట డివిజన్ కోసం కృషి చేస్తున్నామని, రైల్వే ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్లను నిలిపివేయాలని రైల్వే మంత్రి అశ్విన్‌వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందించామన్నారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, పార్టీ మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, నాయకులు అంబటి కిషన్‌రాజ్, నరేందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, అన్నం బ్రహ్మరెడ్డి, కోతి రాములు, రాజేష్‌నాయక్, రజాక్‌యాదవ్, ఇల్లెందుల విజయ్, రాపోలు శివచరణ్ రెడ్డి, పోశాల కృష్ణ, నీలం యువరాజ్, జానీపాషా, కాసాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య

టెన్షన్.. టెన్షన్!

» సీఎం పర్యటన నేపథ్యంలో పలు పార్టీల నిరసనలు
» నీటి విడుదల, హామీల అమలు, ఎండిన పంటలకు పరిహారం కోసం డిమాండ్

జనగామ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆయన రాక నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. చెరువులను నింపడం, ఎండిన పంటలకు పరిహారం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, పెండింగ్ పనులు పూర్తి కాకపోవడం లాంటి అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డిపై మూడు పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గోదావరి జలాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపకపోవడంతో జిల్లావ్యాప్తంగా పంటలు ఎండిపోయాయని సీపీఎం విమర్శిస్తోంది. ఈ క్రమంలోనే సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా శనివారం ఆందోళనలను నిర్వహించింది. ఎండిన పంటలకు ఎకరాకు రూ. 50వేల పరిహారం ఇవ్వాలని, ఈ విషయంపై ఆదివారం జరిగే సభలో ప్రకటన చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చెరువులను నింపాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో లెదర్ పార్కు, పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ పనుల పూర్తి, జనగామలో పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు వంటి డిమాండ్లను బీజేపీ లేవనెత్తుతుంది. కాగా.. మూడు పార్టీల డిమాండ్ల నేపథ్యంలో సీఎం పర్యటన ఏ విధంగా సాగుతుందన్నది చూడాల్సి ఉంది.

అంతర్జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ న్యాయనిర్ణేతగా భరద్వాజ

వరంగల్ స్పోర్ట్స్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20నుంచి 24వరకు టర్కీ దేశంలోని అంటాలియాలో నిర్వహించనున్న ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ పోటీల న్యాయ నిర్ణేతగా హనుమకొండకు చెందిన జాతీయస్థాయి జిమ్నాస్టిక్ క్రీడాకారుడు కె.భరద్వాజ ఎంపికయ్యారు. శనివారం వరంగల్ జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్‌లోని జిమ్నాస్టిక్స్ హాల్లో ఏర్పాటుచేసిన భరద్వాజ సన్మాన కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరద్వాజను శాలువాతో సన్మానించి అభినందించారు.


భరద్వాజను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాయిని

ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి ఎన్.రమేష్ రావు, ఎ.సాంబయ్య, ఉపాధ్యక్షుడు మధుసూదన్ పాల్గొన్నారు.

నేడు ట్రెడిషనల్ డే సంబురాలు

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ యూనివర్సిటీ కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ట్రెడిషనల్ డే సంబురాలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమణ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు స్టాల్స్ ప్రారంభిస్తామని, 10 గంటల నుంచి ట్రెడిషనల్ డే సంబురాలు ప్రారంభమవుతారని వెల్లడించారు. ఫొటో సెషన్స్, ఉద్యోగుల ఈవెంట్లు, డీజే సాంగ్స్ డెడికేషన్స్, స్టూడెంట్స్ ఫ్లాష్ మాబ్, వివిధ బ్రాంచ్‌ల విద్యార్థుల ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. మార్చి 17న కళాశాల వార్షికోత్సవ సంబురాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

వడ్డేపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సంస్థల వల్ల ఉపాధి కోల్పోతున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రూ.6వేల కోట్లు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ అధ్యక్షుడు కురిమిళ్ల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 సంవత్సరాలకు పైడిన విశ్వబ్రాహ్మణులకు నెలకు రూ.6వేల చొప్పున పెన్షన్ మంజూరి చేయాలని విజ్ఞప్తి చేశారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతికి విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి కలకోట శ్రీధర్, జిల్లా నాయకులు సిద్దోజు సుమన్, సలేంద్రజక్కన్న, వెలిశోజు సతీష్, సంపత్, ఉప్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

హనుమకొండ చౌరస్తా, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డికి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. హనుమకొండ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బొట్ల భిక్షపతి మాదిగ, పాలడుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వర్గీకరణ జరిగినందుకు సంతోషంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రణధీర్ మాదిగ, వినయ్ మాదిగ, శ్వేత మాదిగ, సుధాకర్ మాదిగ, మేరి మాదిగ, అనిత, రాములు, వీరేశం, పరశురాములు, శ్రీనివాస్, లక్ష్మయ్య, కృష్ణ, మురళీకృష్ణ, విక్రమ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించుతాం..

▸▸ మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రాజయ్య


రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న కుమ్మరి రాజయ్య మాదిగ

హనుమకొండ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించుతామని మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంకు ఏడో రోజుకు చేరాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజయ్య మాదిగ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న 30ఏళ్ల పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయం సాధించిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి వర్గీకరణ చేయడం ఇష్టం లేదు కాబట్టే రిజర్వేషన్లలో 2శాతం వాటా తగ్గించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు మాదిగ, నాయకులు బండారి సురేందర్, కొత్తూరి ప్రభాకర్, తిప్పారపు మల్లేష్, మంద స్వరాజ్, జూపాక రాజు, ఇనుగాల రాజు, సతీష్, రాజు, నాగరాజు, భిక్షపతి, వెంకటస్వామి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అమల్లోకి తేవాలి

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ప్రవేశపెట్టి వెంటనే అమల్లోకి తేవాలని కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎన్.సుజాత డిమాండ్ చేశారు. శనివారం కేయూలో మాదిగ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్, సుజాతలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతోందని చెప్పారు. వర్గీకకరణ బిల్లును వెంటనే అమల్లోకి తెచ్చి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పిలుపుమేరకు ఆదివారం హనుమకొండ ఏకశిల పార్కు వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలకు వర్సిటీ మాదిగ ఉద్యోగులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా వర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఎంఈఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తూరు ప్రభాకర్, బొక్క మొగిలి, డాక్టర్ సంగాల ఎఫ్రాయ్‌రాజు, రాజమౌళి, రణధీర్, విజయ్‌రావు, పున్నం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయండి

▸▸ బల్దియా వింగ్ అధికారులతో మేయర్ సుధారాణి


అధికారులతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సమగ్ర సమాచారంతో బల్దియా బడ్జెట్ రూపకల్పన చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. శనివారం బల్దియా కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతోపాటు వివిధ విభాగాల వింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025- 2026 సంవత్సరాల ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల అధికారులు వివిధ అంశాలలో ఖర్చు చేస్తున్న, కేటాయించిన ఆర్థిక అంశాలపై వివరణ ఇచ్చారు. బడ్జెట్‌కు సంబంధించిన ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కమిషనర్‌కు సూచించాలన్నారు. బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని మేయర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకర్‌లింగం, సెక్రెటరి అలివేలు, డిప్యూటి కమిషనర్ ప్రసన్నరెడ్డి, జేఏవో సిలివేరు సరిత, హెచ్‌వోలు రమేష్, లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకానికి షెడ్లు నిర్మించండి

వరంగల్ కార్పొరేషన్ : మొక్కల పెంపకానికి వీలుగా అదనంగా షెడ్లను ఏర్పాటు చేయాలని, అప్పుడే మొక్కల ఎదుగుదల ఉంటుందని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బాలసముద్రంలో బల్దియా ఆధ్వర్యంలో పెంచుతున్న రెండు నర్సరీలను మేయర్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడ పనిచేసే సిబ్బందికి, అధికారులకు తగు సూచనలుచేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం వనమహోత్సవానికి ఇప్పటి నుంచే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం మెడిసినల్, పండ్లు, పూలమొక్కలను పెంపకం చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుని షెడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. పెంచుతున్న ప్రతీ మొక్క సమాచారం రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. సుందరీకరణలో భాగంగా మీడియన్‌లలో ఏర్పాటు చేసే ఆకర్శణీయ మొక్కలను పెంచేలా చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, ప్రియాంక, అనూహ్య, అశ్విని పాల్గొన్నారు.

18న పీడీఎస్‌యూ రాష్ట్ర సదస్సుకు తరలిరావాలి

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కేయూలో ఈనెల 18న జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర వర్సిటీ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, కేయూ అధ్యక్ష, కార్యదర్శులు బి.బాలకృష్ణ, వి.కావ్య పిలుపునిచ్చారు. శనివారం కేయూ లైబ్రరీ ఎదుట వర్సిటీ విద్యార్థుల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ తెచ్చిన యూజీసీ కొత్త ముసాయిదాను వ్యతిరేకించాలని అన్నారు. వర్సిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేయూలో జరిగే రాష్ట్ర వర్సిటీ విద్యార్థుల సదస్సుకు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, అధ్యాపకులు, విద్యార్థులు వస్తారని వివరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ ఉపాధ్యక్షులు పి.అనూష, గణేశ్, సహాయకార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు సౌమ్య, శ్రీజ, చారి, నాగరాజు, పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నివారణకు పటిష్ఠ చర్యలు

వేముల చంద్రమౌళి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, కాజీపేట



ఆంధ్రజ్యోతి: గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది?

ఇన్‌స్పెక్టర్: ఒడిశా, బిహార్, విశాఖ నుంచి వస్తున్నట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి: మత్తు పదార్థాలను అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి?

ఇన్‌స్పెక్టర్: రైల్వే స్టేషన్లు, పాడుబడిన బంగ్లాలపై నిరంతర నిఘా పెట్టాం.

ఆంధ్రజ్యోతి: గంజాయి, మత్తు పదార్థాలకు ఎవరు ఎక్కువగా బానిసలవుతున్నారు?

ఇన్‌స్పెక్టర్: రోజువారి కూలీలు, టెన్త్, ఇంటర్ విద్యార్థులే ఎక్కువగా బానిసలవుతున్నారు.

ఆంధ్రజ్యోతి: అబాన్‌కిట్‌లు అంటే ఏమిటి.. ఈ కిట్‌లు ఎలా పనిచేస్తాయి?

ఇన్‌స్పెక్టర్: అబాన్‌కిట్‌ల ద్వారా రెండు, మూడు నెలల కిందట గంజాయి సేవించినా ఏ మోతాదు సేవించారు? ఎప్పటి నుంచి సేవిస్తున్నారు? అనే విషయాలను ప్రత్యేక టెస్టులు చేసి తెలుసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇన్‌స్పెక్టర్: పట్టుబడిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మత్తు పదార్థాల సరఫరా, సేవిస్తున్న వారి వివరాలు ఎవరికి తెలియజేయాలి?

ఇన్‌స్పెక్టర్: 87126 59020 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

\- కాజీపేట(ఆంధ్రజ్యోతి)

పన్నుల వసూళ్లలో వేగం పెంచండి

▸▸ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బల్దియాకు చెల్లించవలసిన పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా కార్యాలయంలో పన్నుల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుందని, మరో 15 రోజుల్లో పన్నుల వసూళ్ల వంద శాతం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. రెవెన్యూ సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యం వహించి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని అన్నారు. సిబ్బంది ఈ నెలాఖరు వరకు శక్తి వంచన లేకుండా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరెడ్డి, రాజేందర్, రమేష్‌తో పాటు టాక్సేషన్ అధికారి వై.రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌జీవోఎస్ కాలనీలో కమిషనర్ తనిఖీ

వరంగల్ కార్పొరేషన్ : గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్ ఎన్‌జీవోఎస్ కాలనీలో శనివారం బల్దియా కమిషనర్ శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి శానిటేషన్ సిబ్బంది చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా కాలనీలో సిబ్బంది చేస్తున్న పనులపై కాలనీల ప్రజలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బంది చేస్తున్న పనుల పై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి, జవాన్లు రేనుకుంట్ల సురేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్ల కినుక

▸▸ ఎల్‌ఆర్ఎస్ సమావేశం బహిష్కరణ

▸▸ తమ సేవలను వాడుకోవాలని వినతి


సమావేశాన్ని బహిస్కరించి బయటకు వచ్చిన కుడా, జీడబ్ల్యుఎంసీ లైసెన్స్‌డ్ సర్వేయర్లు

హనుమకొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తమను పిలిచి అవమానించడం పట్ల కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా), వరంగల్ గ్రేటర్ మున్సిపల్(జీడబ్ల్యుఎంసీ) లైసెన్స్‌డ్ సర్వేయర్లు కినుక వహించారు. ఎల్‌ఆర్ఎస్‌పై ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరించారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ జిల్లాలో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై హనుమకొండ కాళోజీ జంక్షన్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వరంగల్ కలెక్టర్ సత్యశారద హాజరయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ లైసెన్సుడ్ సర్వేయర్లను కూడా సమావేశానికి ఆహ్వానించారు. సమావేశంలో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షిస్తున్న సందర్భంగా ఒక అధికారి గతంలో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో లైసెన్సుడు సర్వేయర్ల సహకారాన్ని తీసుకున్నారని, అప్పుడు దరఖాస్తులు సత్వరం పరిష్కారం అయ్యాయని, ఈ దృష్ట్యా ఇప్పుడు కూడా వారి సేవలను వినియోగించుకున్నట్లయితే పథకం విజయవంతం అవుతుందని సూచిస్తుండగా కలెక్టర్ అడ్డుకున్నారు. వారి గురించి మాట్లాడుకోవలసిన అవసరం లేదని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ పథకంలో వారి పాత్ర ఏమీ ఉండదని స్పష్టం చేశారు. దీంతో కినుక వహించిన లైసెన్సుడ్ సర్వేయర్లు ఇంత మాత్రానికి తమను ఎందుకు పిలిచినట్లు అంటూ సమావేశం నుంచి బయటకు వచ్చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్‌ఆర్ఎస్ అమలులో మున్సిపల్ సర్వేయర్ల కొరత ఉన్నందు వల్ల దరఖాస్తుల పరిష్కారంలో తీవ్రజాప్యం జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో ఎల్‌ఆర్ఎస్ అమలులో లైసెన్సుడు సర్వేయర్ల సహకారం తీసుకున్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. 2007, 2010, 2013లో ఆయా ఏరియాలను సర్టిపై చేయడానికి కుడా జీడబ్ల్యుఎంసీ లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలను వాడుకున్నారని, అప్పుడు ల్యాండ్ యూజ్‌ను దృష్టిలో పెట్టుకొని మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్లాన్లను, మ్యాప్‌లను తయారు చేసి ఇచ్చినందు వల్లనే ఎల్‌ఆర్ఎస్ స్కీమ్ అమలులో విజయవంతమైందని అన్నారు. ఎల్‌ఆర్ఎస్ సత్వర అమలుకు తమ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రధాన నిందితుడి కోసం వేట

▸▸ కిలాడీ లేడీ విచారణలో విస్తుపోయే నిజాలు

▸▸ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కరీమాబాద్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): మాయమాటలతో బాలికలకు గాలం వేసి వ్యభిచార కూపంలోకి నెట్టివేసే కుట్రలు పన్నుతున్న కిలాడీ లేడీ బాగోతం ఇటీవల వెలుగులోకి రావడంతో నగరంలో చర్చనీయాంశమైంది. కిలాడీ లేడీని అదుపులోకి తీసుకున్న మిల్స్‌కాలనీ పోలీసులు రహస్యంగా విచారణ చేస్తుండగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ కిలాడీ లేడీకి సెక్స్ రాకెట్‌తో సంబంధాలు ఉన్నాయా? ఇతర రాష్ట్రాలకు అమ్మాయిలను సరఫరా చేసేదా..? అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ కిలాడీ లేడీతో పాటు ముఠాలో ఉన్నవారిని ఒక్కొక్కరిగా అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ ముఠా చేస్తున్న అరాచకాలపై కూపీ లాగుతున్న పోలీసులు వారి మూలాలను తెలుసుకుంటున్నారు. వరంగల్‌తోపాటు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని గతంలో కూడా ఇలాంటి అకృత్యాలకు పాల్పడ్డారా..? అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ కిలాడీ లేడీ వెనక ఎవరైనా ఉన్నారా? ఇతర ముఠాలతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా.. అని నిందితుల నుంచి సమాచారం తీసుకొని అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. ఈ కిలాడీ ముఠాలో ఐదుగురు నిందితులు ఉండగా, ఇందులో ప్రధాన నిందితుడిగా నర్సంపేటకు చెందిన ఓవ్యక్తి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించనట్లు సమాచారం.ఇప్పటికే అదుపులో ఉన్న కిలాడీ లేడీ, ఆమె ప్రియుడు నోరు మెదపకపోవడంతో సాంకేతికత ఆధారంగా పోలీసులు మరింత కూపీ లాగుతున్నట్లు సమాచారం. అయితే కిలాడీ లేడీ ముఠాకు చెందిన నిందితులను ఆదివారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

హైస్కూల్‌కు ఏకశిల విద్యాసంస్థల వితరణ


విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న గౌరు తిరుపతిరెడ్డి, సువిజారెడ్డి

హసన్‌పర్తి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి చేతుల మీదుగా యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుకున్నానని తెలిపారు. తనవంతు బాధ్యతగా స్కూల్ యూనిఫాం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కె.వాసంతి కోరిక మేరకు రూ.2లక్షల విలువ చేసే యూనిఫాంతో పాటు ఫర్నిచర్‌ని కూడా ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తన చిన్ననాటి గురువు వ్యాయామ ఉపాధ్యాయుడు పి.సాంబమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాన్షీరామ్ ఆశయాలను సాధించాలి


కేయూలో కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంజీవయ్య, కవిత, శ్రీదేవి, మనోహర్ తదితరులు

కేయూ క్యాంపస్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కాన్షీరామ్ ఆశయాలను సాధించాలని హనుమకొండ కేడీసీ జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అలువాల సంజీవయ్య ఉద్బోధించారు. శనివారం బహుజన విద్యార్థి సంఘం (బీఎస్ఎఫ్) 91వ జయంతి వేడుకలను నిర్వహించారు. కాన్షీరామ్ చిత్రపటానికి బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ అధ్యక్షతన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కవిత, అధ్యాపకురాలు శ్రీదేవి, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, అధ్యాపకులు డాక్టర్ రాజేందర్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వర్కాల ప్రసన్నకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

• వడ్డేపల్లి(ఆంధ్రజ్యోతి): బీఎస్పీ అధినేత దివంగత కాన్షీరాం జయంతిని శనివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రేణికుంట్ల సాంబయ్య, మేకల చేరాలు, బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షుడు కామెర లక్ష్మణ్, హసన్‌పర్తి మండల కార్యదర్శి దుర్గాప్రసాద్, గోపరాజు కుమారస్వామి, అంబాల జగన్, కృష్ణ, సోము పాల్గొన్నారు.

కొలోరెక్టల్ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

వడ్డేపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కొలోరెక్టల్ క్యాన్సర్‌పై సమాజంలోని ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కూరపాటి హాస్పటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ మురికి రోహిణి చెప్పారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత జీవన విధానంలో పెద్ద పేగు క్యాన్సర్ సైతం ఒక మహమ్మారిలా వ్యాప్తి చెందుతోందని అన్నారు. మలంలో రక్తపడటాన్ని సాధారణ పైల్స్‌గా భావించి నాటు వైద్యుల సలహాలు తీసుకోవడం, లేటుగా గుర్తించడం వలన క్యాన్సర్ బారిన పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే క్యానర్ భారి నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. కొలొరెక్టల్ క్యాన్సర్‌పై ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్

▸▸ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ


సమావేశంలో మాట్లాడుతున్న విరాహత్ అలీ

వడ్డేపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా తమ సంఘం కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కార్యవర్గ సమావేశాలు జరిగాయి. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విరాహత్ అలీ మాట్లాడారు. అక్రిడిటేషన్ల విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని జర్నలిస్టులు నమ్మవద్దని అన్నారు. అక్రిడిటేషన్లను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్ఠను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు ఈసారి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ నాలుగైదు సార్లు సమావేశమై కొత్త నియమ నిబంధనలను రూపొందించిందని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌తో తమ సంఘం పోరాడుతున్నదని పేర్కొన్నారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.లక్షతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్లపాటు నెలకు రూ.3వేల చొప్పున పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు తోట సుధాకర్, మట్ట దుర్గాప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణారెడ్డి, కంకనాల సంతోష్, పి.వేణుమాధవ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : హన్మకొండ
Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 9059882000, Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489, Kazipet SR - 8519926489
ACM - 9985411664

సండే సెలబ్రిటీ



వెంకట ప్రభు ప్రసాద్... ఈ పేరు అంతగా ఎవరికీ గుర్తుకురాక పోవచ్చు. కానీ 'సప్తగిరి' అనగానే ప్రేక్షకులు వెంటనే గుర్తుపట్టేస్తారు. సప్తగిరి చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి పదిహేనేళ్లు అవుతోంది. ఈ తరం హాస్యనటుల్లో అతి తక్కువ కాలంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్న సప్తగిరి జీవితంలో ఎవరూ ఊహించని కొన్ని కోణాలున్నాయి. కొంత గ్యాప్ తర్వాత మళ్లీ ఇప్పుడు 'పెళ్లికాని ప్రసాద్' చిత్రంతో హీరోగా వస్తున్న సప్తగిరితో 'నవ్య' ఇంటర్వ్యూ.

సినిమా... జీవితం నేర్పిన పాఠాలివే

» హాస్య నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న మీరు ఈ మధ్య తెర మీద తక్కువగా కనిపిస్తున్నారు. కారణం ఏమిటి?

నాకే కాదు పరిశ్రమలోకి వచ్చిన పది, పదిహేనేళ్ల తర్వాత ఎవరికైనా కెరీర్ పరంగా కొంత గ్యాప్ రావడం సహజం. అప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని, అడుగు ముందుకు వేస్తే మళ్లీ విజయాలు అందుకోవచ్చు. కెరీర్ పరంగా ఎలా ముందుకు వెళ్లాలా? అనే కొంత అయోమయ పరిస్థితే నా గ్యాప్‌నకు కారణం. రకరకాల కథలు, పాత్రలు నన్ను వెతుక్కుంటూ వస్తున్నాయి కానీ వాటిని 'అంగీకరించాలా? వద్దా?' అనే కన్‌ఫ్యూజన్ వల్లే ఇలా జరిగింది. చేసిన కొన్ని పాత్రలు ఫలితాన్ని ఇవ్వకపోవడం మరో కారణం. అలాగే చేసుకుంటూ పోతే కన్‌ఫ్యూజన్ పెరుగుతుందనిపించింది. అందుకే కొంత విరామం తీసుకొని, రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులను మరికొంత కాలం అలరించాలనే అభిప్రాయంతో తీసుకున్న గ్యాప్ ఇది.

» హీరో పాత్రలు, కామెడీ వేషాలు... ఈ రెండు పడవల ప్రయాణం ఇబ్బందేనా?

ఒక దశలో అలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. 'రెండు పడవల ప్రయాణం చేస్తున్నాం. ఎటూ కాకుండా ఉన్నాం. ఇలాగైతే ఎలా?' అని మదనపడిన సందర్భాలు ఉన్నాయి. పరిశ్రమలో నాకు ఎలాంటి నేపథ్యం లేదు కనుక 'ధైర్యంగా నిలబడాలి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి' అని నాకు నేనే చెప్పుకొన్నా. కొంత ఇబ్బంది పడినా చాలా మంచి కథలు వచ్చాయి. వాటిల్లో 'పెళ్లికాని ప్రసాద్' ఒకటి.

> ఏ మనిషి జీవితంలోనైనా ఒడుదొడుకులు సహజం. ఆ స్ట్రగుల్ నాకూ ఉంది. ఓపిక, సహనం ఉండాలి. సినిమా జీవితం అదే నాకు నేర్పించింది. ఇక్కడకు వచ్చి పోగొట్టుకున్నది ఏదీ లేదు.

» 'ఇక సినిమా ఫీల్డ్ వద్దు... ఇంటికి వెళ్లిపోదాం' అని ఎప్పుడైనా అనిపించిందా?

ఆ ఏడుకొండలస్వామి దయ వల్ల నాకు ఎప్పుడూ అలా అనిపించలేదు. 'ఏది ఏమైనా ఇక్కడే ఉండాలి, సాధించాలి' అని ఎప్పుడూ అనుకుంటాను. ఇది నాకు ఇష్టమైన రంగం, కష్టపెట్టే రంగం కాదు. ఇక్కడ ఎంత కష్టమైనా చాలా ఇష్టంతో ముందడుగు వేస్తాను. అందుకే 'వెనక్కి తిరిగి వెళ్లిపోదాం' అనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు, రాదు కూడా.

» మీరు స్ట్రగుల్ అయ్యే రోజుల్లో ఇబ్బంది పెట్టిన సంఘటనలు ఏవీ లేవా?

మనకు సంబంధం లేకుండా కొంతమంది మనమీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నప్పుడు చాలా బాధగా అనిపిస్తుంటుంది. 'వాళ్లను ఎలా తట్టుకోవాలి, ఆ పరిస్థితుల్ని ఎలా అధిగమించాలి?' అని అర్థం కాని రోజులు ఉన్నాయి. కొంతమంది నన్ను డీ గ్రేడ్ చేయాలని చూడడం, అవకాశాలు రాకుండా అడ్డుకోవడం కూడా జరిగింది. "హీరోగా నటిస్తున్నా కమెడియన్ వేషాలు కూడా చేస్తాను" అని ప్రకటించాను. పెద్దలను కలిసి వివరించాను. అయినా దాన్ని కూడా కొందరు చులకన చేసి మాట్లాడారు. నేను పట్టించుకోలేదు. మనం నిజాయితీగా ప్రయత్నాలు చేస్తే దేవుడి అండదండలు తప్పకుండా ఉంటాయని నమ్మాను. అలాగే అడుగులు వేస్తున్నాను.

> శత్రువులు నా జోలికి రాకుండా ఉంటే చాలు. అదే పదివేలు. నేను ఎదురు తిరిగే వ్యక్తిని కాదు, స్టేట్‌మెంట్లు ఇచ్చే రకాన్ని కూడా కాదు. "నా బతుకు నే బతుకుతాను. నా దారిన నన్ను పోనివ్వండి" అని బతిమాలుకునే మనిషిని నేను.

» హీరో కావాలనే కోరిక మీకెందుకు కలిగింది?

పదేళ్లు కమెడియన్‌గా నటించాను. వైవిధ్యం ఏదీ లేకుండా చేసిన కొన్ని పాత్రలు నాకే విసుగ్గా అనిపించాయి. 'విభిన్న పాత్రలు ఇస్తే అవి కూడా చేయగలను' అనిపించినప్పుడు, ఇతరుల నుంచి అటువంటి అవకాశాలు రానప్పుడు నన్ను నేను ప్రొజెక్ట్ చేసుకోవాలి కనుక హీరోగా నటించాలని అనుకున్నాను. సరిగ్గా అప్పుడే 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' కథలు దొరికాయి. ఎమోషన్, సెంటిమెంట్ కూడా బాగా పండించగలనే పేరు వచ్చింది. అలా నన్ను నేను నిరూపించుకోకపోతే కమెడియన్‌గా కూడా కొనసాగడం కష్టం. 'అరే... సప్తగిరి ఇవి కూడా చెయ్యగలడా? ఇతనిలో ఈ టాలెంట్ కూడా ఉందా?' అనిపించుకోవడం కోసమే హీరోనయ్యాను. కేవలం కమెడియన్ కాదు, మంచి నటుడు కూడా అనిపించుకోవాలనే తాపత్రయంతోనే అప్పుడప్పుడు హీరో వేషాలు వేస్తున్నాను. ఆ రోజు 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' చిత్రాలతో బీజం వేశాను కనుకే నాకు 'పెళ్లికాని ప్రసాద్' సినిమా వచ్చింది. హీరోగా మరో రెండు సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇన్నాళ్లుగా నేను చేయాలనుకుంటున్న హీరో పాత్ర 'పెళ్లికాని ప్రసాద్' లో దొరికింది. రెగ్యులర్‌గా కనిపించే సప్తగిరి ఇందులో ఉండడు. ఇది వినోదంతో నిండిన సినిమా. ఫ్యామిలీ ఓరియంటెడ్ చిత్రం.

» హీరోగా నటిస్తున్నప్పుడు మిస్ అయిన వేషాలు ఉన్నాయా?

నేను మిస్సయ్యాను అనడం కంటే 'మిస్ అయ్యేలా చేశారు' అని చెప్పడం బెస్ట్. నా బాధ కూడా అదే!

» అటువంటి పరిస్థితుల్లో మీకు మద్దతుగా ఎవరున్నారు?

దర్శకుడు మారుతి అన్న గురించి మొదట చెప్పాలి. నన్ను సొంత తమ్ముడిలా ఆయన చూస్తాడు. "ఏం పర వాలేదు నేనున్నా" అని ధైర్యం ఇస్తాడు. అలాగే అనిల్ రావిపూడి కూడా కొండంత అండగా ఉంటాడు.

» అనిల్ రావిపూడి సినిమాల్లో మీకు కనిపించకపోవడానికి కారణం?

మేమిద్దరం మంచి స్నేహితులం. ఆయన సినిమాల్లో నేను లేకపోవడానికి ప్రత్యేకించి కారణాలు ఏవీ లేవు. సందర్భం కుదరలేదు అంతే! అయితే ఆ లోటు కూడా త్వరలోనే తీరుతుంది. నాకు ఓ మంచి పాత్ర ఇవ్వబోతున్నాడు. మరో విషయం ఏమిటంటే 'పెళ్లికాని ప్రసాద్' బిజినెస్ విషయంలో అనిల్ చేస్తున్న సాయం అంతా ఇంతా కాదు. "ఈ సినిమా బాగుంటుంది. మీరు రిలీజ్ చేయాలి" అని శిరీష్ అన్నతో మాట్లాడాడు. స్నేహానికి అంత విలువ ఇచ్చే వ్యక్తి అనిల్ రావిపూడి.

» 'పెళ్లికాని ప్రసాద్' ఎలా ఉంటాడు?

ఇంతకాలం కమెడియన్‌గా నవ్వించాను. 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' లాంటి మెసేజ్ ఓరియంటెడ్ చిత్రాల్లో హీరోగా నటించాను. మొదటి సినిమాలో పోలీస్, రెండో సినిమాలో లాయర్ పాత్రలు పోషించాను. ఇక ఇప్పుడు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడం కోసమే చేసిన సినిమా 'పెళ్లికాని ప్రసాద్'. పల్లెటూరులో జరిగే హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఇది. అదృష్టవశాత్తూ కంటెంట్ బాగా కుదిరింది. సినిమాలో 54 సీన్లు ఉంటే అందులో 45 సీన్లలో సన్నివేశపరమైన హాస్యం అందరినీ నవ్విస్తుంది.



> 'రాజాసాబ్' చిత్రం హాస్యనటుడిగా నన్ను మళ్లీ నిలబెడుతుంది. ప్రభాస్ అన్న పక్కన దాదాపు సినిమా అంతా ఉంటా. 'పెళ్లికాని ప్రసాద్ టీజర్ రిలీజ్ చేసింది ప్రభాస్ అన్నే. సినిమాలో కొన్ని సీన్స్ చూసి ఇష్టపడి "ఈ సినిమాను నేను ప్రమోట్ చేస్తా" అని ముందుకు వచ్చారు. మహారాజు లాంటి మనస్తత్వం ఆయనది.

» హీరోగా మీకు తోటి హాస్యనటుల సపోర్ట్ ఎలా ఉంది?

అందరూ బాగా సపోర్ట్ చేస్తున్నారు. "గిరీ... నువ్వు మళ్లీ విజృంభించాలి. నువ్వు కేవలం కమెడియన్‌వి మాత్రమే కాదు, మంచి నటుడివి" అని చెబుతున్నారు. 'పెళ్లికాని ప్రసాద్' బాగా ఆడాలని కోరుకుంటున్నారు.

» 'పెళ్లి కాని ప్రసాద్' పెళ్లి ఎప్పుడు?

చెబుతా. ఈ సినిమా తర్వాత అన్నీ శుభవార్తలే వింటారు.

● వినాయకరావు

ఇంట్లో ఇంపుగా...

కొన్ని రకాల మొక్కలను ఎండ ఎక్కువగా తగిలే ప్రాంతాల్లోనే కాకుండా ఇంట్లో నీడలో కూడా పెంచుకోవచ్చు. ఇలాంటి మొక్కల వల్ల ఇంటి అందం ఇనుమడిస్తుంది. అలాంటి మొక్కల గురించి.. వాటిని ఎలా అలంకరించుకోవాలో తెలుసుకుందాం..

మొక్కలు ఇవే...

- స్నేక్ ప్లాంట్, స్పైడర్ ప్లాంట్, పీస్ లిల్లీ వంటి మొక్కలకు ఎక్కువ సూర్యరశ్మి అవసరం ఉండదు. అందువల్ల వీటిని నీడలో ఉంచినా బాగా పెరుగుతాయి.
- ఎక్కువ నీళ్లు పోయకపోయినా కొన్ని మొక్కలు పెరుగుతాయి. సక్యులెంట్స్ జాతికి చెందిన ఎఛివెరియా, లేస్ అలో, జీబ్రా హవోర్తియా మొదలైన మొక్కలు ఈ కోవకు చెందినవి. ఇవి ఇప్పుడు అన్ని నర్సరీలలో దొరుకుతున్నాయి.
- కొబ్బరి మొక్కల జాతికి చెందిన చైనీస్ ఫ్యాన్, సాగో పామ్ వంటి వాటిని బాల్కనీలలో పెట్టుకుంటే బావుంటుంది. వీటికి ఎక్కువ నీళ్లు పోయాల్సిన అవసరం కూడా ఉండదు.



అలంకరణ ఇలా...

- ఇంటి అలంకరణలో మొక్కలకు స్థానం కల్పించాలనుకున్నప్పుడు.. వ్యక్తిగత అభిరుచికి తగినట్లుగా తొట్లు ఎంచుకోవాలి. మట్టి తొట్లకు బదులుగా ఇత్తడి, రాగి లోహపు తొట్లను ఎంచుకుంటే ఆధునికత ఉట్టిపడుతుంది. పింగాణీ తొట్లను ఇష్టపడేవారు లేత రంగులను ఎంచుకోవాలి.
- ఈ మధ్యకాలంలో మొక్కలను అలంకరించుకొనేందుకు వీలుగా స్టాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని వాడి మొక్కలను వేర్వేరు ఎత్తుల్లో అమర్చుకోవచ్చు.
- వేర్వేరు ఆకారాల్లో... పరిమాణాల్లో... రంగుల్లో ఉన్న మొక్కలను ఎంచుకుంటే అవి వినూత్నంగా కనిపిస్తాయి. కాబట్టి రెండు మూడు రకాల మొక్కలను ఎంచుకుని వేర్వేరు ప్రదేశాల్లో అలంకరించుకోవాలి.
- గాజు సీసాలు, గ్లాసులు, పాత్రలను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు. వెదురు బుట్టలు, చేతి సంచులను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు.

కాలుష్యాన్ని తగ్గించే మొక్కలు

పీస్ లిల్లీ, స్నేక్ ప్లాంట్, మనీ ప్లాంట్, అలోవెరా, స్పైడర్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్స్ మొదలైనవి గాలిలో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. అందుకే వీటిని ఇంటిలోపల అలంకరించుకోవచ్చు. ఇవి గాలిలోని కార్బన్ మోనాక్సైడ్, ట్రైక్లోరోఎథిలీన్ లాంటి కలుషితాలను తొలగిస్తాయి.

ఓటీటీ విన్నర్స్



ఖాకీతో మాఫియా పోరు

తుషార్ కాంతిరే దర్శకత్వంలో శీతల్ భాటియా నిర్మించిన క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్. గతంలో వచ్చిన 'ఖాకీ: ది బిహార్ ఛాప్టర్‌కు ఇది సీక్వెల్. కోల్‌కతాలో మాఫియా చేతిలో ప్రభుత్వ అధికారులు హత్యకు గురవ్వడం, క్రిమినల్స్ అరాచకాలు పెరిగిపోవడం... శాంతి భద్రతలను కాపాడేందుకు ఐపీఎస్ అర్జున్ మైత్రా ఏం చేశాడనేది కథ. శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్స్, అవినీతి రాజకీయ నాయకుల బారి నుంచి సామాన్య ప్రజలను రక్షించేందుకు పోలీస్ వ్యవస్థ జరిపిన పోరును ఆసక్తికరంగా తెరకెక్కించారు. హిందీ, బెంగాలీ భాషల్లో తెరకెక్కిన ఈ సిరీస్‌లో జీత్, ప్రసేన్ జిత్ చటర్జీ, చిత్రాంగద సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.

కెనడాలో పంజాబీ డాన్

ఓ పంజాబీ యువకుడు కెనడా వెళ్లి డాన్‌గా ఎదిగిన కథతో తెరకెక్కిన సిరీస్ 'కన్నెడ'. తమ కలలను నిజం చేసుకునేందుకు విదేశాలకు వెళ్లే భారతీయులు అక్కడ పడే కష్టాలను ఈ సిరీస్ ఆవిష్కరిస్తుంది. 1990ల్లో కెనడా నేపథ్యంలో కథ సాగుతుంది. పంజాబ్‌కు చెందిన నిమ్మా తన పాటల ద్వారా జాతివివక్ష, జాత్యాహంకారంపై పోరాటం చేస్తాడు. కొన్ని మాఫియా శక్తులు పగబట్టి అతన్ని వేటాడతాయి. తనను మట్టుపెట్టాలని చూస్తున్న గ్యాంగ్‌స్టర్స్ బారి నుంచి కాపాడుకోవడానికి అతనే ఓ ముఠాను ఏర్పాటు చేసి డాన్‌గా మారతాడు. చందన్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో పర్మీష్ వర్మ, రణ్‌వీర్ షోరే, జాస్మిన్ బజ్వా కీలకపాత్రలు పోషించారు.



ఒక్క హిట్.. ప్లీజ్!



ప్రతి శుక్రవారం టాలీవుడ్‌లో అనేక మంది రాతలు మారిపోతూ ఉంటాయి. పెద్ద పెద్ద అంచనాలతో వచ్చిన చిత్రాలు ఫట్ మంటాయి. కథబలం ఉన్న చిన్న సినిమాలు ఆడేస్తుంటాయి. ఈ క్రమంలో కొందరు స్టార్ హీరోలు కూడా హిట్‌ల కోసం పరితపిస్తూ ఉంటారు. మళ్లీ మంచి రోజులు రాకపోతాయా అని ఎదురుచూస్తూ ఉంటారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అలాంటి హీరోలెవరున్నారో చూద్దాం..

విజయం కోసం...

పెళ్లి చూపులు, అర్జున్‌రెడ్డి, గీత గోవిందం చిత్రాల హ్యాట్రిక్ హిట్‌లతో కెరీర్ ప్రారంభించిన విజయ్ దేవరకొండకు ఈ మధ్యకాలంలో విజయాలు దక్కలేదు. లైగర్ పూర్తిగా నిరాశపరిస్తే.. ఆ తర్వాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ కూడా అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఒక స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఇది మేలో విడుదలయ్యే అవకాశముంది. వరుస ఫ్లాప్‌ల బారిన పడిన విజయ్‌ని ఈ చిత్రమైన గట్టెక్కిస్తుందో లేదో చూడాలి.

ఆరేళ్ల నుంచి...

గత ఆరేళ్లుగా హిట్ కోసం ఎదురుచూస్తున్న నటుడు వరుణ్‌తేజ్. 2019లో వచ్చిన 'గద్దల కొండ గణేశ్' తరవాత వరుణ్‌కు చెప్పుకోదగిన విజయం లభించలేదు. ఈ మధ్యనే విడుదలైన 'మట్కా' ప్రేక్షకులను బాగా నిరాశపరిచింది. ప్రస్తుతం వరుణ్ ఒక ఇండో కొరియన్ హారర్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు.

ఇంకా దక్కని అదృష్టం...

అక్కినేని కుటుంబం నుంచి భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అఖిల్‌కు ఇప్పటి దాకా ఒక్క సూపర్ హిట్ కూడా దక్కలేదు. ఎంతో శ్రమకోర్చి తీసిన 'ఏజెంట్' తీవ్ర నిరాశనే మిగిల్చింది. అఖిల్ త్వరలోనే రెండు ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని వార్తలు వినబడుతున్నాయి.

రాబిన్‌హుడ్ అలరిస్తాడా?

2020లో వచ్చిన 'భీష్మ' తరవాత నితిన్‌కి ఒక్క హిట్ కూడా లేదు. 'చెక్', 'రంగ్ దే', మాస్ట్రో, 'మాచర్ల నియోజకవర్గం' మొదలైనవన్నీ నిరాశే మిగిల్చాయి. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న రాబిన్‌హుడ్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

నిరాశలే ఎక్కువ...


గోపిచంద్‌కు 'సౌఖ్యం' తరవాత ఒక్క హిట్ కూడా పడలేదు. ఆక్సిజన్, పంతం, సీటీమార్, అరడగుల బుల్లెట్, పక్కా కమర్షియల్, రామబాణం, భీమా, విశ్వం చిత్రాలు నిరాశనే మిగిల్చాయి. తాజాగా 'ఐబీ 71', 'ఘాజీ' వంటి చిత్రాలతో గుర్తింపుతెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక చిత్రంలో నటిస్తున్నాడు. ఇది ఏ మేరకు ప్రేక్షకులకు అలరిస్తుందో చూడాలి.

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
ఇన్‌సైడ్	వెబ్‌సిరీస్	మార్చి 17
కోకోమిలన్ లేన్	వెబ్‌సిరీస్	మార్చి 17
లవ్ అండ్ హిప్‌హాప్ 3-4	వెబ్‌సిరీస్	మార్చి 18
ది అవుట్‌రన్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
ట్విస్టర్	డాక్యుసిరీస్	మార్చి 19
ఉమన్ ఆఫ్ ది డెడ్ 2	వెబ్‌సిరీస్	మార్చి 19
ది రెసిడెన్స్	వెబ్‌సిరీస్	మార్చి 20
ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్	హిందీ సిరీస్	మార్చి 20
బెట్ యువర్ లైఫ్	వెబ్‌సిరీస్	మార్చి 20
డెన్ ఆఫ్ థీవ్స్ 2: పంటేరా	హాలీవుడ్ మూవీ	మార్చి 20
వోల్ఫ్ కింగ్	యానిమేటెడ్ సిరీస్	మార్చి 20
ఆఫీసర్ ఆన్ డ్యూటీ	మలయాళ చిత్రం	మార్చి 20
గో	వెబ్‌సిరీస్	మార్చి 21



ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు



ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
లిటిల్ సైబీరియా	ఒరిజినల్ ఫిల్మ్	మార్చి 21
డ్రాగన్	తమిళ చిత్రం	మార్చి 21
సకమోటో డేస్	యానిమేషన్ సిరీస్	మార్చి 22
అమెజాన్ ప్రైమ్		
ఎ వాక్ అమాంగ్ ది టోంబ్‌స్టోన్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
పాప్‌స్టార్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
ట్విస్టర్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
లాస్ట్ ఒన్ లాఫింగ్	వెబ్‌సిరీస్	మార్చి 20
టైలర్ పెర్రీస్ డూప్లిసిటీ	వెబ్‌సిరీస్	మార్చి 20
స్పాట్‌లైట్	హాలీవుడ్ మూవీ	మార్చి 22
జియో హాట్‌స్టార్		
అనోరా	హాలీవుడ్ మూవీ	మార్చి 17

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
శారద	కన్నడ చిత్రం	మార్చి 17
గుడ్ అమెరికన్ ఫ్యామిలీ	వెబ్‌సిరీస్	మార్చి 19
కన్నెడా	హిందీ సిరీస్	మార్చి 21
టాటా ఐపీఎల్	క్రికెట్ సిరీస్	మార్చి 22
వికెడ్	హాలీవుడ్ మూవీ (హిందీలో)	మార్చి 22
ఈటీవీ విన్		
జితేందర్‌రెడ్డి	తెలుగు చిత్రం	మార్చి 20
హెచ్‌బీవో మ్యాక్స్		
ఎ బాడీ ఇన్ ది స్నో1	వెబ్‌సిరీస్	మార్చి 17
ఎ క్లీన్ షీట్	వెబ్‌సిరీస్	మార్చి 17
సింగ్ సింగ్	హాలీవుడ్ మూవీ	మార్చి 21
ఎ డీసెంట్ మాన్	వెబ్‌సిరీస్	మార్చి 22

హిందీ నేర్చుకోవాలని ఎవరినీ బలవంతపెట్టలేదు!

(మొదటిపేజీ తరువాయి)

అన్ని ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు. తమిళనాడులో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగానే ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్పడుతున్నారని విమర్శించారు. సీఎంగా స్టాలిన్ ఐదేళ్ల ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు కాబట్టే.. భాష పేరుతో, డీలిమిటేషన్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తమిళనాడులో త్రిభాష విధానం కొత్తది కాదని, గత యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా ఇదే విధానం ఉందన్నారు. నూతన విద్యావిధానం వచ్చాక మాతృభాషలోనే ఉన్నత విద్యకు ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. 'ఇంత వరకు జనాభా గణనే పూర్తికాలేదు. డీలిమిటేషన్ ప్రకారం సీట్లు తగ్గుతాయని ఎలా చెప్పగలరు? దక్షిణ భారతదేశంలో గతంలో లాగా ప్రజలను రెచ్చగొడితే ప్రజలు ఊరుకోరు. చైతన్యవంతమయ్యారు. తమిళభాషలో తీసిన సినిమాలను హిందీలోకి డబ్బింగ్ చేసి వేల కోట్లు సంపాదిస్తున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

విమానాశ్రయాల్లా రైల్వే స్టేషన్లు

కేంద్రం అధునికీకరించబోయే రైల్వే స్టేషన్లన్నీ ఎయిర్‌పోర్టుల్లా అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. బేగంపేట రైల్వేస్టేషన్‌ను మహిళా లోకానికి అంకితమివ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఈ రైల్వే స్టేషన్‌లో సెక్యూరిటీ గార్డుల నుంచి అధికారుల వరకు అందరూ మహిళా ఉద్యోగులే ఉంటారని తెలిపారు. రూ.26 కోట్లతో తొలివిడత చేపట్టిన పనులు 90 శాతం పూర్తయ్యాయని, రూ.12 కోట్లతో రెండో విడత పనులను చేపడతామన్నారు. తెలంగాణలో ఈ సంవత్సరం రూ.5,337 కోట్లతో ఆధునికీకరణ, రూ.39,300 కోట్లతో రైల్వేల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ తొలివిడత ఆధునికీకరణ పనులు రూ.715 కోట్లతో వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. నాంపల్లి రైల్వేస్టేషన్ పనులు రూ.327 కోట్లతో ప్రారంభమయ్యాయని తెలిపారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ అప్రోచ్ రోడ్డుపై నిర్ణయం తీసుకుంటే పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. నగరంపై భారం పడకుండా చర్లపల్లి నుంచి రైళ్లను పడపాలనే ప్రణాళికలు ఉన్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

పార్టీ ఎమ్మెల్యేలతో కిషన్‌రెడ్డి భేటీ

అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు కిషన్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యంపై గట్టిగా నిలదీయాలని చెప్పారు. శనివారం రాత్రి దిల్‌కుషా గెస్ట్‌హౌ‌స్‌లో బీజేపీ ఎమ్మెల్యేలతో కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎవరెవరు ఏయే విషయంపై మాట్లాడాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ప్రజల్లో అసంతృప్తి.. అందుకే డ్రామాలు



తమిళనాడులో డీఎంకేపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. అందుకే నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి కేంద్రం అన్యాయం చేయనుందని డ్రామాలు మొదలుపెట్టారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాటాడారు. సమస్యలతో సతమతమవుతున్న తమిళులు డీఎంకే ప్రభుత్వంపై కసితో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ విషయానికొస్తే.. తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ ఆ పార్టీ పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు. ఈ పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందేందుకు చూస్తున్నాయని సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పేరిట, తబ్లిగీ జమాతే సంస్థ సమావేశాల పేరిట కోట్లు ఖర్చు చేస్తున్నారని, వీటి వల్ల హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వద్ద ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపును జీర్ణించుకోలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ కొత్త ఎత్తుగడలు వేస్తున్నాయని పేర్కొన్నారు. రాజాసింగ్ వ్యాఖ్యలను తాను వినలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.


ఆ భూములు వృక్ష, పక్షి సంపదకు నిలయం


హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూమిని విక్రయించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ తరఫున ఉద్యమిస్తామన్నారు. క్యాంపస్‌లో ఉన్న 400 ఎకరాల భూమి అరుదైన వృక్ష, పక్షి సంపదకు నిలయంగా ఉందని చెప్పారు.

తెలంగాణ కులగణన విశ్లేషణలో ఫ్రాన్స్ ఆర్థికవేత్త ఎందుకు?

- సున్నితమైన సమాచారాన్ని విదేశీయులకు ఇస్తారా?
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రశ్న

న్యూఢిల్లీ, మార్చి 15: తెలంగాణలో చేపట్టిన కులగణన సమాచారాన్ని విశ్లేషించడానికి ఏర్పాటయిన నిపుణుల బృందంలో ఫ్రెంచి ఆర్థికశాస్త్రవేత్త థామస్ పికెట్టీని నియమించడాన్ని బీజేపీ తప్పుపట్టింది. కీలకమైన సామాజిక సమాచారాన్ని విదేశీయులకు ఎలా అందుబాటులో ఉంచుతారని ప్రశ్నించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు సుధాంశు త్రివేది శనివారం ఇక్కడ మాట్లాడుతూ దేశంలో చాలా మంది నిపుణులు ఉండగా, విదేశీ ఆర్థికశాస్త్రవేత్తను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నియమించిందని ప్రశ్నించారు. ఎంతో మంది భారతీయులు ఎన్నో విదేశీ సంస్థలకు ఆధిపత్యం వహిస్తుండగా, ఒక విదేశీయుడ్ని నియమించాల్సిన అవసరం ఏముందని అన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి ఆధ్వర్యంలో ఏర్పాటయిన 11 మంది సభ్యుల కమిటీలో పికెట్టీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన ఆర్థిక అసమానతలపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. పన్నుల విధానంపై ఆయన చేసిన సూచనలు ఉద్యోగులు, మధ్యతరగతి వారికి హాని కలిగించేవిగా ఉన్నాయంటూ విమర్శలు వచ్చాయని త్రివేది గుర్తు చేశారు. భారత ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేస్తున్న విదేశీ శక్తులతో కాంగ్రెస్ చేతులు కలుపుతోందని ఆరోపించారు. దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండు చేశారు. బీజేపీ నాయకుడు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ భారత్‌లో మంచేమీ లేదని చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటేనని వ్యాఖ్యానించారు. భారత్ సొంతంగా పరిపాలించుకోలేదు, సొంతంగా ఆలోచించుకోలేదు, సొంతంగా రక్షించుకోలేదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని విమర్శించారు. సున్నితమైన జనాభా సమాచారంపై విదేశీయులు వారి అవసరాలకు అనుగుణంగా తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.







వీరుడు విక్రమ్




విక్రమ్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'వీర ధీర సూరన్ 2'. ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వంలో రియా శిబు నిర్మించారు. ఎస్‌జే సూర్య, సూరజ్ వెంజరమూడు, దుషార విజయన్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 27న సినిమా విడుదలవుతోంది. శనివారం టీజర్‌ను విడుదల చేశారు. బలమైన శత్రువుతో తలపడిన సామాన్యుడి కథగా రూపుదిద్దుకున్న చిత్రవిదని తెలుస్తోంది. యాక్షన్ ఘట్టాలు, సంభాషణలు, విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్.

సమంత నిర్మాతగా శుభం



కథానాయిక సమంత చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఆమె సొంత నిర్మాణ సంస్థ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై తొలి సినిమాగా తెరకెక్కిన 'శుభం' చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రానికి వసంత్ మరిగంటి కథను అందించగా, 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. సి.మల్లిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, శ్రావణి ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రం త్వరలో థియేటర్లలో విడుదల కానుంది.

'రాబిన్‌హుడ్'లో డేవిడ్ వార్నర్



ఆస్ట్రేలియా క్రికెట్ క్రీడాకారుడు డేవిడ్ వార్నర్ తన ఆటతోనే కాదు, పలువురు టాలీవుడ్ హీరోలను అనుకరిస్తూ చేసిన వీడియోల ద్వారానూ తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. త్వరలో ఆయన తెలుగు తెరపై సందడి చేయనున్నారు. నితిన్ హీరోగా నటించిన 'రాబిన్‌హుడ్'లో వార్నర్ అతిథి పాత్ర పోషించారు. శనివారం వార్నర్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'రాబిన్‌హుడ్'లో వార్నర్‌ది అతిథి పాత్రే అయినప్పటికీ ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ, సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ 'రాబిన్‌హుడ్' చిత్రానికి ప్లస్ కానుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను త్వరలో విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు నవీన్ యర్నేని, వై. రవిశంకర్ చెప్పారు. ఈ నెల 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చిత్రంలో శ్రీలీల కథానాయిక. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ముఖ్య పాత్రలు పోషించారు. వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకుడు.

కాలం కలిపిన ప్రేమజంట



వినయ్‌కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'కాలమేగా కరిగింది' శింగర మోహన్ దర్శకత్వంలో మరే శివశంకర్ నిర్మించారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న ఈ చిత్రం విడుదల కానుంది. శనివారం చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. కలహాలే లేని ఓ ప్రేమ జంటను కాలం విడదీస్తే ఏం జరిగింది, ఆ జంట తిరిగి ఎలా కలిసింది.. అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఈ ప్లజెంట్ లవ్‌స్టోరీని పొయెటిక్‌గా, అందంగా రూపొందించినట్లు దర్శకుడు సందీప్‌రాజ్ చెప్పారు.



దొంగలొస్తున్నారు

వైవిధ్యమైన కథతో సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'రాజుగారి దొంగలు'. నడిమింటి లిఖిత సమర్పణలో బంగారు నాయుడు నిర్మించారు. లోకేశ్ రనాల్ హిటాసో దర్శకుడు. లోహిత్ కల్యాణ్, రాజేశ్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 21న 'రాజుగారి దొంగలు' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ తెలిపింది. సంగీతం: నాఫల్ రాజా, సినిమాటోగ్రఫీ: సందీప్ బీ

సందేశంతో సిద్ధం



దేశ భవిత యువత చేతిలో అనే కథాంశంతో గ్రామీణ నేపథ్యంలో రూపుదిద్దుకున్న సందేశాత్మక చిత్రం 'రైస్ విఎల్'. లౌక్య, మేఘన, హరీశ్ ప్రధాన తారాగణం. సీఎం మహేశ్ దర్శకుడు. ఎం. వంశీధర్‌రెడ్డి, శ్రీనివాస్ సాయిని నిర్మిస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది, ఏప్రిల్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. సంగీతం: సతీశ్ సాధన్, సినిమాటోగ్రఫీ: ఈదర ప్రసాద్

చిత్రజ్యోతి
SINCE 1965

శివయ్యకు కన్నప్ప స్తుతి



మంచు విష్ణు ప్రధాన పాత్రలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో మోహన్ బాబు నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఏప్రిల్ 25న విడుదల కానుంది. విష్ణు శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ గ్రామంలోనే భక్త కన్నప్ప జన్మించారని భక్తుల విశ్వాసం. తొలుత అక్కడ ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించిన విష్ణు కన్నప్ప ఇంటిని సందర్శించారు. ఆలయ అభివృదికి తోడ్పాటునందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

సమాజానికి అద్దం పట్టేలా



సప్తగిరి కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి గోపిడి తెరకెక్కించిన వినోదాత్మక చిత్రం 'పెళ్లికాని ప్రసాద్'. రోహిణి, ప్రియాంక శర్మ కీలక పాత్రలు పోషించారు. దిల్ రాజు సమర్పణలో కె.వై.బాబు, భానుప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్‌రెడ్డి ముత్యాల నిర్మించారు. ఈనెల 21న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం మీడియాతో ముచ్చటించింది. సప్తగిరి మాట్లాడుతూ "ఈ సినిమా విజయం సాధిస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. దర్శకుడు అభిలాష్ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. అందరూ పొట్టచెక్కలయ్యేలా నవ్వుకోవడం గ్యారంటీ. ఈ సినిమా ఇంటిల్లిపాదినీ అలరిస్తుంది" అని చెప్పారు. "ప్రస్తుత సమాజంలోని పరిస్థితులను ఈ సినిమా చక్కగా ప్రతిబింబిస్తుంది. అవుట్‌పుట్ బాగా వచ్చింది" అని దర్శకుడు అభిలాష్ అన్నారు. "ఈ కుటుంబ కథా చిత్రంలో మంచి వినోదం ఉంది" అని చిత్ర నిర్మాత కె.వై.బాబు తెలిపారు.

మోగ్లీ యాక్షన్



తన తొలి సినిమా 'బబుల్ గమ్'తో అందరి దృష్టినీ ఆకర్షించిన యువ నటుడు రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025' చిత్రంలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. రోషన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 'మోగ్లీ 2025'లో అతని పాత్ర స్వభావాన్ని తెలియజేసేలా ఈ పోస్టర్ ఉంది. సినిమా గ్లింప్స్‌లో రోషన్‌ను యాక్షన్ అవతార్‌లో చూపించారు. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో విడుదల కానుంది.

అనగనగా ఓ ప్రేమకథ



నూతన తారాగణంతో ఆస్ట్రేలియా గడ్డపై తెరకెక్కిన ప్రేమకథా చిత్రం 'అనగనగా ఆస్ట్రేలియాలో'. తారకరామ దర్శకత్వంలో బీటీఆర్ శ్రీనివాసరావు నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. తారకరామ మాట్లాడుతూ 'మెల్‌బోర్న్‌లో చిత్రీకరణ అంత సులువు కాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సినిమాను పూర్తి చేశాం' అన్నారు.

మ్యాట్రిమోనియల్ సైట్లలో నకిలీ ప్రొఫైల్స్‌తో అమ్మాయిలకు వల!

» పెళ్లి పేరుతో రూ.లక్షలు కొల్లగొడుతున్న మోసగాడి అరెస్ట్



వంశీకృష్ణ

బంజారాహిల్స్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మ్యాట్రిమోనియల్ సైట్లలో నకిలీ ప్రొఫైల్ పెట్టి పెళ్లి పేరుతో అమ్మాయిలను ముగ్గులోకి దింపి.. వారి నుంచి రూ.లక్షలు కొల్లగొడుతున్న మోసగాడు జూబ్లీహిల్స్ పోలీసులకు చిక్కాడు. రాజమండ్రికి చెందిన జోగాడ వంశీకృష్ణ అలియాస్ హర్ష చెరుకూరి.... తాను సంపన్న కుటుంబానికి చెందిన వ్యక్తినంటూ అమ్మాయిలతో పరిచయం పెంచుకుంటాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మిస్తాడు. అత్యవసర ఖర్చుల పేరుతో వారి నుంచి రూ.లక్షల్లో డబ్బులు దండుకుంటాడు. ఇలా తెలంగాణ, ఏపీ, కర్ణాటకలో మోసాలకు పాల్పడుతూ రూ.లక్షల్లో కాజేశాడు. ఇటీవల జూబ్లీహిల్స్ పరిధిలో ఒక మహిళా డాక్టర్‌ను మ్యాట్రిమోనియల్ సైట్లో పరిచయం చేసుకొని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె నుంచి రూ.10.94 లక్షలు కొల్లగొట్టాడు. ఆమె పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. అతడిపై మూడు రాష్ట్రాల్లో 26 కేసులున్నాయని ఏసీపీ వెంకటగిరి తెలిపారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న నిందితుడిపై 2016 నుంచి సైబరాబాద్‌లో కేసులు నమోదై ఉన్నట్టు చెప్పారు.

గ్రూప్-1 ఫలితాలు.. తెలుగు మీడియం అభ్యర్థుల కంట్లో మట్టి

» మరోమారు మూల్యాంకనం చేయాల్సిందే
» ఉర్దూ మీడియం అభ్యర్థుల.. మార్కులను బహిర్గతం చేయాలి
» మీడియం వారీగా ర్యాంకింగ్ ప్రకటించాలి
» పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ
» వ్యాపమ్‌ను మించి.. గ్రూప్-1లో స్కామ్ జరిగింది: తెలంగాణ విఠల్
» టీజీపీఎస్సీ తీరుపై విద్యావంతుల ఫైర్



సీఎం, కిషన్‌రెడ్డి, కేసీఆర్‌కు రాసిన బహిరంగ లేఖలను మీడియా ముందు ప్రదర్శిస్తున్న ప్రసన్న హరికృష్ణ, అశోక్, తెలంగాణ విఠల్ తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో తెలుగు మీడియం అభ్యర్థుల కంట్లో మట్టి కొట్టారని.. మూల్యాంకనంలో పెద్దఎత్తున లోపాలున్నాయని కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఆరోపించారు. అసలు మూల్యాంకనం చేసిన వారికున్న విద్యార్హతలు ఏమిటని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ)ను నిలదీశారు. సంబంధిత సబ్జెక్టులపై ఏమాత్రం అవగాహన లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించారని దుయ్యబట్టారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విద్యావంతులు, గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి మాట్లాడారు. గ్రూప్-2, 3లలో మాదిరిగా.. గ్రూపు-1 ఫలితాల్లో జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్ఎల్)ను ఎందుకు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. "తెలుగు మీడియం అభ్యర్థులకు మార్కులు తగ్గడం పలు అనుమానాలకు తావునిస్తోంది. ఆంగ్ల మాధ్యమంలోని బ్లూప్రింట్‌ను గూగుల్ ట్రాన్స్‌లేషన్ ద్వారా తెలుగులోకి తర్జుమాచేసి.. మూల్యాంకనం చేసేవారికి ఇచ్చారు. దీంతో.. తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగింది. అందుకే 100 మంది గ్రూప్-1 టాపర్లలో తెలుగు మీడియం విద్యార్థులు ఎంతమంది ఉన్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉర్దూ మీడియంలో మెయిన్స్ రాసిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో.. 450కి పైగా మార్కులు సాధించిన వారు ఎంతమంది ఉన్నారని కమిషన్‌ను ప్రశ్నించారు. వారిలో ఒకరికి జనరల్ ఎస్సేలో అత్యధికంగా 97.5 మార్కులు వచ్చాయని, ఇదే టాప్ స్కోర్ అని తెలుస్తోందని, దీనిపై టీజీపీఎస్సీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ""పేపర్ మూల్యాంకనం రెండు విడతల్లో వేర్వేరుగా జరిగింది. తొలి విడతలో యూపీఎస్సీ ప్రమాణాలతో పేపర్లు దిద్దారు. చాలా మంది అభ్యర్థులకు 40% మార్కులు కూడా రాలేదు. దీంతో.. రెండో విడత వాల్యుయేషన్‌లో ఉదారవాదాన్ని ప్రదర్శించారు" అని అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రూప్-1 మూల్యాంకనంపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ.. అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, విపక్ష నేత కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులకు రాసిన లేఖను మీడియా ముందు ప్రదర్శించారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు అశోక్ మాట్లాడుతూ.. 200కు పైగా గ్రూప్-1 పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. "తెలంగాణ ఉద్యమ పేపర్‌లో విద్యార్థులకు తక్కువ మార్కులు రావడంపై అనుమానాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల అధ్యాపకులతో మూల్యాంకనం చేయడం వల్ల ఈ దారుణం జరిగింది. రీకౌంటింగ్ కాదు.. 20,100 సమాధాన పత్రాలను అర్హులతో రీ-వాల్యుయేషన్ చేయించాలి" అని డిమాండ్ చేశారు. వ్యాపమ్ కుంభకోణాన్ని మించి గ్రూప్-1 నిర్వహణలో స్కామ్ జరిగిందని తెలంగాణ విఠల్ తీవ్రంగా ఆరోపించారు. పలువురు గ్రూప్-1 అభ్యర్థులు ఈ సందర్భంగా తమ గోడు వెల్లబోసుకున్నారు. నిరుద్యోగుల ఉసురుతోనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిన విషయాన్ని కాంగ్రెస్ విస్మరించొద్దన్నారు.

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండలం నసీరాబాద్‌లో రైతు మల్లయ్య విద్యుదాఘాతంతో చనిపోయాడు. పొలంలో విద్యుత్ వైరును తాకడంతో ఈ ప్రమాదం జరిగింది.

పురపాలక సంఘ కార్యాలయము, మణికొండ: రంగారెడ్డి జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్

నోటీసు నెం.ఇ1/476/2024-25, తేది: 15.03.2025

మణికొండ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం.ఇ1/476/2024-25, తేది: 15.03.2025, రూ. 1005.00 లక్షలు (3) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ కింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ దారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు తదుపరి వివరాలను పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది:24.03.2025, మ.03.30 గం.వరకు.

సం/- మునిసిపల్ కమిషనర్, మణికొండ మున్సిపాలిటి

DIPR RO No.11486-PP/CL/ADVT/1/2024-25,Dt.15.03.2025

తెలంగాణ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్), హైదరాబాద్

పత్రికా ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. ఈ పథకం క్రింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హత మరియు ఆసక్తి కల గిరిజన నిరుద్యోగులు OBMMS ఆన్‌లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హతా ప్రమాణాలు, పథకాలు మరియు ఇతర వివరములు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ నందు పొందుపరచ బడినవి. ఈ నమోదు ప్రక్రియ తేది.17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ప్రాజెక్టు అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ITDA) మరియు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (DTDO) కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- కమిషనర్ & మేనేజింగ్ డైరెక్టర్ ట్రైకార్, హైదరాబాద్

DIPR RO No.11538-PP/CL/ADVT/1/2024-25, తేది: 15.03.2025

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ,హైదరాబాద్

పత్రికా ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన **"రాజీవ్ యువ వికాసం పథకం"** ప్రకటించింది. ఈ పథకం క్రింద ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. కావున అర్హత మరియు ఆసక్తిగల వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా OBMMS ఆన్‌లైన్ పోర్టల్ **https://tgobmmsnew.cgg.gov.in** ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హతా ప్రమాణాలు, పథకాలు మరియు ఇతర వివరములు **https://tgobmms.cgg.gov.in** వెబ్‌సైట్ నందు పొందుపరచబడినవి. ఈ నమోదు ప్రక్రియ తేది: 17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో వుంటుంది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ, హైదరాబాద్

DIPR RO No.11537-PP/CL/ADVT/1/2024-25,Dt: 15.03.2025

తెలంగాణ ప్రభుత్వం

రహదారులు & భవనాల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No.08/SE/R&B/BKGM/2024-25 తేది: 11.03.2025, 1) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11 నం.ల అత్యవసర మరమ్మతు పనుల (ప్యాకేజ్ పనులు) కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 2) ఔత్సాహిక బిడ్డర్లు టెండరు షెడ్యూలును ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది 22.03.2025న లేదా అలోగా మ.3.30 గం. వరకు. 3) తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్&బి) సర్కిల్ : భద్రాద్రి కొత్తగూడెం

DIPR RO No.11519-PP/CL/ADVT/1/2024-25, Dt: 15.03.2025

తెలంగాణ ప్రభుత్వము

పురపాలక సంఘ కార్యాలయము:నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూల్

ఫైల్ :A1/11/2025 | **బహిరంగ వేలము ప్రకటన** | తేది:13/03/2025

ఇందుమూలముగా సమస్త పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా! 2025-26 సంవత్సరమునకు పురపాలక సంఘం నాగర్ కర్నూల్ యందు ఈ క్రింద కనబరిచిన వాటికి తేది: 25.03.2025 మంగళవారం రోజు ఉదయం 11:00 గంటలకు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము జరుపబడును.

క్ర.సం.	వేలము వివరములు	చెల్లించవలసిన డిపాజిట్
1	బైబజార్	5,00,000/-
2	మేకలు, గొర్రెలు వధశాల ఫీజు	25,000/-

పైన చూపిన వేలము యందు పాల్గొనదలచిన ప్రతి డిపాజిట్‌కు పైన చూపబడిన దబ్బును బ్యాంకు డ్రాఫ్టును కమిషనర్ పురపాలక సంఘం నాగర్ కర్నూల్ గారి పేరిట SBI బ్యాంకు/ ఏదేని జాతీయ బ్యాంక్ నాగర్ కర్నూల్ బ్రాంచి యందు డిమాండ్ డ్రాఫ్టులు తేది:24.03.2025 లోగా చెల్లించాలి. అదే రోజు సా.5.00గంటల వరకు పురపాలక సంఘం కమిషనర్ కార్యాలయము నందు దాఖలు చేసిన వారు మాత్రమే తేది:25.03.2025 మంగళవారం రోజు జరుగు వేలంలో పాల్గొనుటకు అర్హులు.

// వేలం యొక్క నిబంధనలు //

1. పై చూపబడిన వేలము డిపాజిట్ల డి.డి.లు తేది:24.03.2025 తర్వాత వచ్చినవి స్వీకరించబడవు. 2. వేలములో పాల్గొనువారు పురపాలక సంఘంకి ఎలాంటి బకాయిలు ఉండరాదు. 3. వేలము నందు పాల్గొనువారు తేది:24.03.2025 రోజున డ్రాఫ్ట్‌తో సహా పురపాలక సంఘంనకు వారి పేరిట ఉండబడిన ఆస్తి విలువ ధృవీకరణ పత్రము ఇతర ఆస్తి యున్న దస్తావేజులు పురపాలక సంఘం నాగర్ కర్నూల్ పరిధిలో ఇండ్లు లేక ఆస్తి విలువ రూ.30,00,000/- లు గల పత్రములు కమిషనర్ గారికి సమర్పించవలయును. పురపాలక సంఘం నాగర్ కర్నూల్ పరిధిలో ఇండ్లుకాని లేని వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు. 4. వేలము నందు పాట నిలిపిన గుత్తేదారుని డిపాజిట్ పైకము మొదటి త్రైమాసిక వాయిదా క్రింద పురపాలక సంఘం నిధులకు జమచేసుకోనబడును. వేలములో అందరి కంటే ఎక్కువ వేలం పాడిన అట్టి గుత్తేదారు వేలం డబ్బు మొత్తం (3) మూడు రోజులలో చెల్లించి తగు రశీదు పొందవలెను. గడువు లోపల చెల్లించక పోయినచో డిపాజిట్ చేసిన డబ్బు జప్తు చేసుకొని తిరిగి వేలం జరుపబడును. 5. వేలం డబ్బును మొత్తం (3) రోజులలో చెల్లించనిచో రెండవ పాటదారునికి అట్టి గుత్త ఇస్తూ మొదటి పాటకు తక్కువైన డబ్బులను మీ డిపాజిట్‌లో నుండి తీసికొని రెండవ పాటకు మొదటి దానితో సమానము చేయబడును. అట్టిదానికి ఎలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు. 6. అట్టి వేలం నందు రెండవ పాటదారు కూడా నమ్మతించనిచో రెండవ పాట కూడా రద్దు చేస్తూ మీ యొక్క డిపాజిట్స్ ఇవ్వకుండా,తిరిగి వేలం వేయబడును. 7. ఏదైనా కారణం చేత గుత్తేదారునికి గుత్త నష్టము వచ్చిన అందుకు, పురపాలక సంఘం బ్యాధత వహించదు. పూర్తి బాధ్యత గుత్తేదారునిదే యుండును. 8. వేలము ఆమోదించడము లేక రద్దు పరచు అధికారము పురపాలక సంఘంనకు ఉండును. దీనిపై ఎలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు. 9. బైబజారు ఫీజు వసూలు చేయు పుస్తకాలు గుత్తేదారు తన సొంత ఖర్చులతో ప్రింటింగ్ చేయించుకొనవలెను. 10. అట్టి వేలం గడువు తేది:01.04.2025 నుండి 31.03.2026 వరకు ఉండును. 11. బైబజారు వేలము రేట్లు ఈ క్రింద చూపబడిన రేట్ల ప్రకారం గుత్తేదారు వసూలు చేయవలెను. అంతకంటే ఎక్కువ రేట్లు వసూలు చేసినచో చట్ట ప్రకారం చర్య తీసుకొనబడును.

సం/- కమిషనర్ పురపాలక సంఘం నాగర్ కర్నూల్

DIPR RO No.11491-PP/CL/ADVT/1/2024-25, తేది:15.03.2025



మిథిలా స్టేడియంలో జరుగుతున్న నిర్మాణ పనులు

'నవమి' నాటికి షెడ్లు నిర్మించలేం

» అధికారులకు నివేదించిన కాంట్రాక్టర్లు

భద్రాచలం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలోని మిథిలా స్టేడియం ప్రాంగణంలో చేపట్టిన షెడ్ల నిర్మాణం శ్రీరామనవమి నాటికి పూర్తి చేయలేమని కాంట్రాక్టర్లు కలెక్టరుకు నివేదించినట్లు సమాచారం. రూ.1.60 కోట్లతో ప్రసాద్ పథకంలో భాగంగా గతేడాది అక్టోబరులో ఈ పనులు ప్రారంభమయ్యా యి. ఏప్రిల్ 6న శ్రీరామనవమికి సీతారాముల కల్యాణం ఇదే స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఇటీవల కలెక్టరు జితేష్ వి.పాటిల్ పనులను వేగంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అయితే షెడ్ల నిర్మాణ పనులు పునాది స్థాయి వరకు చేసి శ్రీరామనవమి అనంతరం మళ్లీ చేపడతామని కాంట్రాక్టరు చెప్పినట్లు సమాచారం.

64 మంది మావోయిస్టుల లొంగుబాటు

వారికి పునరావాసం కల్పిస్తాం: మల్టీజోన్ ఐజీ

కొత్తగూడెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్ జిల్లాలకు చెందిన 64 మంది మావోయిస్టులు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి.. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం కింద వారు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు జీవనోపాధి, పునరావాసం కల్పిస్తామని, ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్‌లలో ఉన్న పార్టీ సభ్యులు తమ ఆయుధాలను విడిచిపెడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు 122మంది మావోయిస్టు సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ఐజీ తెలిపారు.

PM SHRI KENDRIYA VIDYALAYA NIZAMABAD & BODHAN

WALK IN INTERVIEW

(FOR APPOINTMENT OF CONTRACTUAL TEACHERS FOR SESSION 2025-26)

Interview for the following post of teachers will be conducted on 19.03.2025 in the premises of PM SHRI Kendriya Vidyalaya Nizamabad to prepare a panel for the year 2025-26

Date & Time of Interview	Post	Venue for interview
19.03.2025 (Wednesday) 08:00AM NWARDS	PRT, Computer Instructor, Sports Coach	KENDRIYA VIDYALAYA NIZAMABAD Opp. Mini Tankbund, Near Quilla Ramalayam, Nizamabad PIN -503001
19.03.2025 (Wednesday) 12:00 PM ONWARDS	TGT (Hindi, English, Sanskrit, Science, Social - Science and Mathematics), Special Educator	

The appointment will be on purely temporary contractual basis

For qualification and further details, please visit

website: https://bodhantown.kvs.ac.in https://nizamabad.kvs.ac.in

PRINCIPAL

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)

(Formerly Central Institute of Plastics Engineering & Technology)

(Department of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)

IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051

Ph: 040 – 27263750 / 27264040 Email: hyderabad@cipet.gov.in Website : cipet.gov.in

CIPET Admission in Diploma Level Programs for the academic year 2025 – 26

CIPET ADMISSION TEST 2025

AICTE Approved Courses | Excellent Placement Track Record

Apply Online: https://cipet25.onlineregistrationform.org /CIPET/

S.No.	Name of Course	Course Duration	Entry Qualification
1	Diploma in Plastics Mould Technology (DPMT)	3 Years	10th Std.
2	Diploma in Plastics Technology (DPT)	3 Years	10th Std.
3	Post Graduate Diploma in Plastics Processing &Testing (PGD-PPT)	2 Years	3 Years Degree in Science
4	Post Diploma in Plastics Mould Design with CAD / CAM (PD-PMD with CAD/CAM)	1 1/2 Years	Diploma in Mechanical / Plastics / Polymer / Tool / Tool & Die Making / Production / Mechatronics / Automobile / Petrochemicals / Industrial / Instrumentation Engineering / Technology or DPMT / DPT or Equivalent

*Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses

*Candidates who have passed Intermediate / ITI can join in Diploma 2nd year (Lateral Entry) directly

No Age Bar I Eligible for Govt. Scholarship I Separate Hostel Accommodation for Boys & Girls

CIPET ADMISSION TEST (CAT)		
	Date of opening for CAT Online application submission	07.02.2025
	Date of closure for CAT application submission	29.05.2025
	Date of CAT all over India	08.06.2025
	Date of commencement of courses	14.07.2025

Further Details Please contact

8093140230, 9440486355, 8374064444, 9494844571, 9618677011

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావాలెను



★ కుల పట్టింపు లేదు / Widow / 40y / ఆంధ్ర / Govt. Employee/ Own House / Agriculture Land / పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను.(డైరెక్ట్ సంబంధం కుదుర్చబడును) / ఫోన్: 9581155315 AJH-003123

★ కుల/ఆస్తి ప్రసక్తి లేదు / Widow / 45y / హైదరాబాద్ /ఫ్యామిలీ పెన్షనర్ / Own House / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను.(డైరెక్ట్ సంబంధం కుదుర్చబడును) / ఫోన్: 8374476725 AJH-003123

★ బ్రాహ్మణ / 36y/5'4" / 1st మ్యారేజ్ / Qua:- Inter, Pvt. Job / Own House / No Siblings / పౌరోహిత్యం also OK / 2nd మ్యారేజ్ also OK / వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003124

★ కుల పట్టింపు లేదు / 40y/ Widow / ఆంధ్ర / Govt. టీచర్ /మంచి జీతం/ సొంత ఇల్లు / పిల్లలు లేరు / ల్యాండ్స్ / చదువు ప్రసక్తి లేదు / అందమైన వధువుకు వరుడు కావలెను. గుంటూరు (Hyd OK) ఫోన్: 7075948409 AJH-003124

★ బ్రాహ్మణ వధువు / 25y / 1st మ్యారేజ్ / Qua: 10th Class / Own Business / శాఖ పట్టింపు లేదు / పౌరోహిత్యం also OK / 2nd మ్యారేజ్ also OK / వరుడు కావలెను. ఫోన్: 8317685804 AJH-003124

★ కుల పట్టింపు లేదు / 52y / Widow/ ఆంధ్ర /బ్యాంక్ మేనేజర్ / మంచి జీతం/ ఆస్తి ప్రసక్తి లేదు / ఒక పాప settled UK / వధువుకు వరుడు కావలెను. వరంగల్ OK, Hyd. OK.ఫోన్: 9989350417 AJH-003124

★ వైశ్య విడో Govt. 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి పట్టింపు లేదు / వయస్సు:45, కలర్:తెలుపు / సొంత వ్యాపారము కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 8125076013 AJH-003123

★ కుల పట్టింపు లేదు / 58y / Widow / G.V.T. / R.T.D. / మంచి జీతం/ Own House / Rents / పిల్లలు లేదు / ఏలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను ఫోన్: 9182070372 AJH-003123

★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / 30y / 5'5"/ డాక్టర్ / ఓన్ క్లినిక్ / ల్యాండ్ / ఓన్ హౌస్ / వధువుకి ఏసీ జాబ్ or బిజినెస్ ఉన్న హిందూ వరుడు కావలెను. వాట్సాప్: 9951641627 AJH-003068

★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ / 2nd మ్యారేజ్ / 42 / 5'6" / డాక్టర్ కార్డియాలజిస్ట్ మంచి ఆస్తి గల వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 7286832067 AJH-003068

★ రాజుల / సూర్యవంశం / చంద్ర వంశం / బత్రాజులు / మొదటి సంబంధం / 26 సం. to 36 సం.లు ఉన్న అమ్మాయిలకు సాంప్రదాయ వరులు కావలెను.ఫోన్ : 8374364076 AJH-003125

★ చౌదరి (కమ్మ) /1st మ్యారేజ్ / 26 సం. / డిగ్రీ to B.Tech ఉన్న అమ్మాయిలకి ఏదయినా జాబ్ లేదా బిజినెస్ ఉన్న వరులు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ గౌడ్స్ / 25 సం.లు మొదటి సంబంధం / డిగ్రీ / 5.4 / సొంత ఇల్లు / స్థిరాస్తి. ఫాదర్ వ్యవసాయం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ పద్మశాలి / 1st మ్యారేజ్ / 5.4 / 26 సం.లు / డిగ్రీ / సొంత ఇల్లు / ఫాదర్ చీరల వ్యాపారం. స్థిరాస్తి ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ ఆర్యవైశ్య / కళింగ వైశ్య / మొదటి సంబంధం / 26 సం.లు / 30 సం.లు, అలాగే రెండవ సంబంధం 32 నుండి 40 సం.లు ఉన్న అమ్మాయిలకి సాంప్రదాయ వరులు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ ఆచారులు (విశ్వబ్రాహ్మణ్స్) / 25 సం.లు / Inter / టైలరింగ్. ఫాదర్ గోల్డ్ వర్క్, సొంత ఇల్లు ఉన్న అమ్మాయికి సాంప్రదాయ వరుడు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ యాదవ్స్ (ఎర్రగొల్ల, అల్లగొల్ల, పూజగొల్ల) 26 సం.లు / సొంత ఇల్లు, డిగ్రీ, 5.3, ఫాదర్ వ్యవసాయం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ నాయి బ్రాహ్మణ్స్ / 25 సం.లు / Inter / సొంత ఇల్లు టైలరింగ్ బ్రదర్, ఫాదర్ కులవృత్తి. ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్ : 8374364076 AJH-003125

★ ఆర్యవైశ్య / 21y & 23y & 26y & 28y & 30y & 31y & 33y & 34y & 36y & 37y & 38y & 39y & 41y & 42y & 44y & 46y & 48 & 50y & 51y & 53y & 55y & 57y & 58y & 59y / డి. సుష్మా గుప్తా "మాపేట" (Since 1998) : PH/WA: 9291503949 AJH-003125

★ సెకండ్ మ్యారేజ్, వయస్సు 40 సం., కాపు వధువుకి తగిన డైవర్సీ / విడో / సెకండ్ మ్యారేజ్ వరుడు కావలెను. ఫోన్: 9160826515 AJH-003125

★ 58/ రెండవ పెళ్లి / విడో / ఫెయిర్ / Govt ఫ్యామిలీ పెన్షనర్ / సొంత ఇల్లు రెంట్/ పిల్లలు లేరు / ఏలాంటి బాదరబందీ లేని ఏకైక వధువుకి వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003125

★ 60/ రెండవ పెళ్లి / విడో / ఫెయిర్ / Govt ఫ్యామిలీ పెన్షనర్ / సొంత ఇల్లు, భూములు / పిల్లలు లేరు /వెల్ సెటిల్డ్ / ఏలాంటి బాదరబందీ లేని అందమైన ఏకైక వధువుకి వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్:9000658658 AJH-003125

★ రెడ్డి 2nd మ్యారేజ్/ కుల, ఆస్తి ప్రసక్తి లేదు / డిగ్రీ. Age: 31 / సొంత బిజినెస్ గల అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st, 2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్: 9032596676 AJH-15120

★ రెడ్డి విడో / కుల, ఆస్తి ప్రసక్తి లేదు / Age: 35 / B.Com. Pvt. Job గల అందమయిన వధువుకి వరుడు కావలెను. అన్ని కులాల వారికి Intercaste వివాహాలు చూడబడును. ఫోన్: 7207510801 AJH-15120

★ ఆస్తి కుల పట్టింపు లేదు / కమ్మ / 25y / B.Tech / పెద్ద స్థిరాస్తి కలిగి యాక్సిడెంట్‌లో పేరెంట్స్‌ను కోల్పోయిన వధువుకు వరుడు కావలెను. మీ ఫోటో డీటెయిల్స్ వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 8142060040 AJH-15120

★ రెడ్డి 2nd మ్యారేజ్ (కుల, ఆస్తి) ప్రసక్తి లేదు / 31y / Q:BCom / Business & Properties / గల అందమైన వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9515579827 AJH-15120

★ Kamma / 28 Years /Unmarried / 5'4" Height / Dermatologist / మంచి ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9676585199 AJH-15120

★ క్రిస్టియన్ మాల / వెల్ సెటిల్డ్ / B.Sc / Agri / C. Govt. / టెక్నికల్ Asst. / FCI / మంచి జీతం / 5'4" ఎత్తు / 25 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9908222406 AJH-15119

★ గౌడ / M.Tech, NIT / C. Govt. డిప్యూటీ మేనేజర్ / రైల్వేస్ / మంచి జీతం / 5'5" ఎత్తు / 26 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618008271 AJH-15119

★ పద్మశాలి /ఏకైక కుమార్తె/ M.Sc / C. Govt. Jr. Asst. / ఇన్‌కమ్ ట్యాక్స్ Dept / మంచి జీతం / 5'5" ఎత్తు / 25 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8297439565 AJH-15119

★ పద్మశాలి / B.Tech / Govt. Jr. అకౌంటెంట్ / మంచి జీతం / 5'5" ఎత్తు / 26 సం. ల అందమైన వధువుకు అందమైన వరుడు కావలెను. ఫోన్: 8790689274 AJH-15119


★ ముదిరాజ్ / M.Tech / C.Govt. గ్రూప్- B గెజిటెడ్ ఆఫీసర్ / మంచి జీతం / 5'5" ఎత్తు / 27 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861 AJH-15119

★ SC మాదిగ / ఏకైక కుమార్తె/ B.Tech / C.Govt. Asst. మేనేజర్ / యూనియన్ బ్యాంక్ / మంచి జీతం / 5'5" ఎత్తు / 27 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15119

★ కమ్మ / BE / C. Govt. Asst. Exq. ఇంజనీర్ / ట్రాన్స్‌కో / మంచి జీతం / 5'5" ఎత్తు / 27 సం. ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7032058965 AJH-15119

★ కుల పట్టింపు లేదు / విడో / 60 Y / Retd. Govt. Doctor / ఓన్ హాస్పిటల్ / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 99490 92259 AJB-935

వధువు కావలెను



★ కులం కట్నం చదువు అందంతో పని లేదు. / నాకు 45 సం.లోపు వధువు కావలెను. / K.V. ప్రసాద్ / 22వార్డు / మారీసుపేట / తెనాలి / డైరెక్ట్: 9494604396 AJH-003068

★ నాయక్ (లంబాడ) /44y / 5'7"/ లేట్ మ్యారేజ్ / టింబర్ బిజినెస్ వరునికి అదే కులానికి చెందిన / కుల పట్టింపు లేని తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. 9494906136 AJH-003125

★ 2వ పెళ్లి; కాపు, 59yrs, Govt. ఎంప్లాయి, మంచి జీతం, వరుడుకి వధువు కావలెను. ఫోన్: 9848023736 AJH-15120

★ కాపు / 42y / 5'3" / USA / SWE / రెండవ పెళ్లి / వరునికి USA లో ఉన్న 1st/2nd వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్: 9390297429 AJH-15120

★ యాదవ /BE, M.Tech / C. Govt. సైంటిఫిక్ ఆఫీసర్ / NPCIL / మంచి జీతం / 5'11" ఎత్తు / 29 సం. ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 8297439565 AJH-15119

★ డైరెక్ట్ /కుల పట్టింపు లేదు / 48Y / 2వ పెళ్లి /మంచి జీతం / డిగ్రీ, ప్రై.జాబ్ HYD లో స్వంత ఇల్లు & ప్రాపర్టీ ఉన్న వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618346855 AJH-00121

★ వధువు కావాలి. Age No Bar. First / Second. కట్నం లేదు. Avoid Agent. 6304751936 AJH-46465

★ డైవర్సీ కాపు 44 సం॥ వరుడుకు అదే కులానికి చెందిన ఏ బాదరబందీ లేని మంచి మనస్సుగల ఒంటరి వధువు (కాపు) కావలెను. సంప్ర॥ సెల్: 8179513154 AJO-211347

★ 5'6", 29 Yrs., B.Tech., Software Engineer మృగశిర నక్షత్రం, వృషభరాశి అందమైన వరుడుకి అందమైన వధువు కావలెను. సెల్ : 99633 75877, 93980 72793 AJT - 5133

కళ్యాణ వేదిక

★ కమ్మ చౌదరి, రెడ్డి మ్యారేజ్ బ్యూరో/ హైరేంజ్ / హైక్లాస్ / Engineer's & Doctors / ఇండియా మరియు అబ్రాడ్, లేట్, 1st & 2nd సంప్ర:9394002999 AJH-15120

★ Reddy, Kamma & Kapu ELITE decent matches for India/Aborad Prasad Reddy & RKR ELITE MATRIMONY 9866363357 / 9100324999 AJH-003068

★ Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Madhavi Sharma Ph: 7032018248 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003067

★ Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles. ★ Shyam. Ph: 8500688938 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003067

★ Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Shyam Ph: 8500688938 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003067

★ Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ ★ Madhavi. Ph: 7032018248 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003067

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE/ Govt. / Doctors/ MNC/ Matches/ Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103/ 9533608887 (Whatsapp) AJH-003125

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025 న/ Kamala Nagar, Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103/ 9533608887 Whatsapp No. AJH-003125

★ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ, తెనాలి (గుంటూరు జిల్లా) వారి 14వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 20-04-2025, ఆదివారము ఉ.9 గం.ల నుండి ఫోన్ : 9963924665 / 9849851322. AJT - 5137

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్థులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705588313 AJH-002915

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-003125

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. 9985921380, 9985921386, 9703618806.

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

PRASAD REDDY & R.K.R. ELITE MATRIMONY

Contact: P.No.9866363357, 9100324999

వధువు కావలెను

★ REDDY / US CITIZEN/ RICH / 28 / 5'11" / FAIR / RESIDENCY DOCTOR / SEEKS REDDY GIRL FROM WELL TO DO FAMILY. PH: 8520010434

★ REDDY / RICH / 29 / 5'9" / FAIR / MBA(ISB) / BUSINESS / SEEKS IIT, IIM / GOOD LOOKING BRIDE / CAST NO BAR. PH: 8520010434

★ REDDY / 25 / 6'1" / FAIR / B.TECH / BUILDER / 100 CR / SEEKS PRETTY GIRL / GOOD FAMILY / CAST NO BAR. PH: 8520010434

★ KAPU / 35 /5'10" / FAIR / B.TECH (IIT) / I.R.T.S / 25 CR / SEEKS S.W.E / DOCTOR / GOOD FAMILY / CAST NO BAR. PH: 8520010434

★ KAMMA /27 / 6'0" / FAIR / BS (SINGAPORE) / BUSINESS / 500 CR / SEEKS GOOD FAMILY / FAIR, 100 CR / 5'6". PH: 9100324999

★ KAMMA / 27/ FAIR / 5'11" / MBA / BUSINESS / 500 CR / SEEKS / FAIR / DECENT FAMILY / 5'4" / 100 CR .ANY P.G. PH: 9100324999

★ KAMMA / 28 / FAIR / 6'0" / DR .SURGEON / 200 CR / SEEKS / S.W.E / DOCTOR / 5'5" / DECENT FAMILY / 100 CR. PH: 9100324999

★ KAMMA / 28 / FAIR / 5'11" / B.TECH / S.W.E. / 65 L P/A. / 50 CR / SEEKS / B.E / FAIR / 5'4" / DECENT FAMILY / 20 CR. PH: 9100324999

★ KAMMA / DIVORCE / 31/ FAIR / 6'1" / B.B.A / 50 CR / SEEKS / 27 / FAIR / 5'5" / GOOD FAMILY / 25 CR. PH: 9100324999

★ KAMMA / DIVORCE / 35 / FAIR / 5'11" / DM DOCTOR / 6 CR / SEEKS / S.W.E / P.G DOCTOR / GOOD FAMILY / 5'4" / 3CR. PH: 9100324999

వరుడు కావలెను

★ REDDY / RICH / 28 / 5'8" / FAIR / M.S(UK) / SEEKS BUSINESS / SMART BOY / WELL TO DO FAMILY / CAST NO BAR. PH: 8520010434

★ REDDY / RICH / 29 / 5'4" / FAIR / MBBS / PHARMA BUSINESS / BUSINESS BACK GROUND FAMILY / CAST NO BAR. PH: 8520010434

★ REDDY / 24 / 5'8" / FAIR / AG (BSC) / 100 CR / SEEKS BELOW 30 (Y) 6'0" / EDUCATED FAMILY / WELL SETTLED BUSINESS / CAST NO BAR. PH: 8520010434

★ KAPU / 28 / 5'3" / FAIR / M.S(US) / 200K / 20 CR / SEEKS KAPU / GOOD LOOKING USA GROOM / WELL TO DO FAMILY. PH: 8520010434

★ KAPU / 28 / 5'2" / PRETTY / M.S(UK) / JOB IN HYD /25 CR / SEEKS CAST NO BAR / SMART BOY / WELL SETTLED BUSINESS FAMILY. PH: 8520010434

★ KAMMA / 25 / 5'4" / FAIR / M,S(US) / 75 CR / SEEKS S.W.E/ BUSINESS / WELL SETTLED BUSINESS BACK GROUND FAMILY. PH: 9100324999

★ KAMMA / 25 / 5'2" / FAIR / P.G DOCTOR / 50 CR / SEEKS BUSINESS / P.G Dr. / 29 / 5'8" / 70 CR. / GOOD FAMILY. PH: 9100324999

★ KAMMA / 28 / 5'6" /FAIR / MS / 45 L P/A / 25 CR / SEEKS / S.W.E / BUSINESS / BELOW 31 (Y) / 30 CR+ GOOD FAMILY. PH: 9100324999

★ KAMMA / 24 / FAIR/ 5'4" / B.TECH / S.W.E / 50 CR / SEEKS S.W.E / BUSINESS / GOOD FAMILY / 100 CR / BELOW 28(Y) PH: 9100324999

★ KAMMA / DIVORCE / 37 /5'4" / FAIR / B.TECH / S.W.E / 30 CR / SEEKS S.W.E / BUSINESS. / GOOD FAMILY / 50 CR. PH: 9100324999

214 మంది పాక్ సైనికులను చంపేశాం

» బలోచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన

ఇస్లామాబాద్, మార్చి 15: పాకిస్థాన్‌లో రైలును హైజాక్ చేసిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) సంచలన ప్రకటన చేసింది. తమ వద్ద బందీలుగా ఉన్న మొత్తం 214 సైనికులను చంపేశామని, పాకిస్థాన్ ఆర్మీకి తామిచ్చిన గడువు ముగిసినందున ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. బీఎల్ఏ వద్ద బందీలుగా ఉన్న అందర్నీ విడుదల చేశామన్న పాక్ ఆర్మీ ప్రకటనను ఖండించింది. ఈ మేరకు బీఎల్ఏ అధికార ప్రతినిధి జీయాంద్ బలోచ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "యుద్ధ ఖైదీల మార్పిడికి మేమిచ్చిన 48 గంటల గడువును పాక్ దళాలు పట్టించుకోలేదు. ఫలితంగా 214 సైనికులకు మరణ శిక్ష విధించాల్సి వచ్చింది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పుతిన్ ఆటలు సాగనివ్వం: బ్రిటన్ ప్రధాని స్టార్మర్

లండన్, మార్చి15: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ చిత్తశుద్ధితో లేరని, ఆయన ఆటలు కొనసాగనివ్వబోమని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ చెప్పారు. 25 దేశాల అధినేతలతో స్టార్మర్ వర్చువల్‌గా సమావేశమై తాజా పరిణామాలపై చర్చించారు. సమావేశానికి ఈయూ కమిషన్, నాటో, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఉక్రెయిన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఉక్రెయిన్‌పై దాడులు ఆపి శాంతి ఒప్పందాన్ని అంగీకరించాలని స్టార్మర్ పుతిన్‌కు సూచించారు. మరోవైపు జీ-7 దేశాలు తాజా సంక్షోభంపై స్పందించాయి. కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించకపోతే రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తామని హెచ్చరించాయి.

కేజ్రీవాల్ లాగే స్టాలిన్ కూడా జైలుకే: తంబిదురై

చెన్నై, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మద్యం అవినీతి కేసులో ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ బాటలోనే తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా జైలుకెళ్తారని అన్నాడీఎంకే ఎంపీ తంబిదురై వ్యాఖ్యానించారు. తిరుపత్తూర్ జిల్లా జోలార్‌పేటలో శనివారం అన్నాడీఎంకే బూత్ కమిటీల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టాస్మాక్‌లో రూ.1,000 కోట్లకు పైగా అవినీతి చోటుచేసుకుందని ఈడీ ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటికే 2జీ స్పెక్ట్రమ్ కేసులో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయని తెలిపారు. మద్యం అవినీతి కేసులో ఆమ్ ఆద్మీకి చెందిన సిసోడియా, కేజ్రీవాల్ జైలు కెళ్లారని, ఆ కోవలోనే మంత్రి సెంథిల్ బాలాజీ, ఆ తర్వాత స్టాలిన్ జైలుకెళ్లడం ఖాయమన్నారు.

'నిర్బంధ హిందీ'పై మాట మార్చిన పవన్:కనిమొళి

చెన్నై, మార్చి 15(ఆంధ్రజ్యోతి): జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్న డీఎంకే నేతలపై పిఠాపురంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ సీనియర్ నాయకురాలు కనిమొళి కౌంటర్ ఇచ్చారు. 2017లో ఆంధ్రజ్యోతి పత్రికలో చలసాని నరేంద్ర 'హిందీ గో బ్యాక్' పేరుతో రాసిన వ్యాస క్లిప్పింగును సామాజిక మాధ్యమాల్లో జత చేసి, 'ఉత్తర భారత రాజకీయ నాయకులు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవాలి, గౌరవించాలి' అని పవన్ కల్యాణ్ అప్పట్లో ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌ను కనిమొళి గుర్తు చేశారు. బీజేపీకి మద్దతు ఇవ్వక ముందు నిర్బంధ హిందీని వ్యతిరేకించి, బీజేపీతో చేతులు కలిపిన తర్వాత నిర్బంధ హిందీకి మద్దతుగా మాట్లాడుతున్నారంటూ కనిమొళి ఆరోపించారు.

ఓటుకు ఆధార్ లింక్‌పై 18న ఈసీ భేటీ

న్యూఢిల్లీ, మార్చి 15: నకిలీ ఓటరు కార్డులకు చెక్ పెట్టేందుకు వాటికి ఆధార్‌ను లింక్ చేయడంపై ఈనెల 18న కేంద్ర హోంశాఖ, యూఐడీఏఐ సీఈవో, శాసన వ్యవహారాల విభాగం కార్యదర్శితో ఎన్నికల సంఘం(ఈసీ) సమావేశం నిర్వహించనుంది. అయితే, ఈ సమావేశం కేవలం కంటి తుడుపు చర్యేనని, నకిలీ ఓటరు కార్డులపై వస్తున్న ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు ఓటరు కార్డుకు ఆధార్ లింక్ అంటూ దానిపై సమావేశం పెడుతోందని టీఎంసీ ఆరోపించింది. మరోవైపు, ఆధార్, ఓటరు కార్డు లింక్ చేయడంపై మార్చి 30లోగా సలహాలివ్వాలని అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలను ఈసీ ఇప్పటికే కోరింది.

ఎవ్వరినీ వదిలిపెట్టం

» నాపై తప్పుడు కేసులు పెట్టినవారి పేర్లు బయటపెడతా.. ప్రత్యర్థులంతా జైలుకే

» నమ్మకద్రోహులను తరిమేస్తాం: ట్రంప్

» రాజధాని వాషింగ్టన్ రోడ్లపై గుంతలు

» వాటిని మోదీ, ప్రపంచ దేశాధినేతలు చూడకూడదనుకున్నానని వ్యాఖ్య



వాషింగ్టన్/న్యూయార్క్, మార్చి 15: తనపై క్రిమినల్ కేసులు పెట్టిన వారందరి పేర్లు బయటపెడతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శపథం చేశారు. తన రాజకీయ ప్రత్యర్థులంతా జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. శుక్రవారం అమెరికా న్యాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అవినీతిపరులు, నమ్మకద్రోహులను తమ ప్రభుత్వం నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. వారి దారుణమైన నేరాలు, తీవ్రమైన దుష్ప్రవర్తన గురించి ప్రజలకు తెలిసేలా వారి చర్యలను బట్టబయలు చేస్తామన్నారు. 2021లో అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా దళాల ఉపసంహరణ దేశ చరిత్రలోనే అత్యంత అవమానకరమైన క్షణంగా ఆయన అభివర్ణించారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న వ్యక్తులు, బైడెన్ ప్రభుత్వంలోని అధికారులను జైల్లో పెట్టాలని ట్రంప్ వ్యాఖ్యానించారు. బైడెన్ ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా న్యాయశాఖను ఒక ఆయుధంగా వాడుకుందని, న్యాయ శాఖను అన్యాయశాఖగా మార్చిందని ఆరోపించారు. ఆ రోజులు ముగిసిపోయాయని, అవి ఎప్పటికీ తిరిగిరావని పేర్కొన్నారు. అమెరికాలో న్యాయాన్ని పునరుద్ధరించడమే తన ప్రాధాన్యమని ప్రకటించారు. న్యాయశాఖను నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా ఉంచుతామని చెప్పారు. తనకు వ్యతిరేకంగా కేసుల్లో పాల్గొన్న ప్రాసిక్యూటర్లు, అధికారుల పేర్లను ఆయన ప్రస్తావించారు. వారందరినీ పనికిమాలిన జనంగా అభివర్ణించారు. కాగా, అమెరికా అధ్యక్షుడు న్యాయశాఖను సందర్శించడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి.


సుందర నగరంగా వాషింగ్టన్ డీసీ

వాషింగ్టన్ డీసీలోని రోడ్లపై గుంతలు, గుడారాలు, గోడలపై రాతలు భారత ప్రధాని మోదీకి, ఇతర ప్రపంచ నాయకులకు కనిపించకూడదని భావించానని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మేం మా నగరాన్ని శుభ్రం చేస్తున్నాం. రాజధానిని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే ఇక్కడున్న గుడారాలను తొలగిస్తున్నాం. గోడలపై రాతలను చెరిపివేస్తున్నాం' అని తెలిపారు. రాజధానిని ప్రక్షాళన చేయడంలో వాషింగ్టన్ డీసీ మేయర్ మురియల్ బౌసర్ చక్కటి పనితీరును కనబరిచారని ట్రంప్ ప్రశంసించారు. 'స్టేట్ డిపార్ట్‌మెంట్ ఎదురుగా చాలా గుడారాలు ఉన్నాయని చెప్పిన వెంటనే వాటిని తొలగించారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకొనేలాంటి రాజధానిని మేం కోరుకుంటున్నాం' అని ఆయన స్పష్టం చేశారు. 'భారత ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, యూకే ప్రధాని వీరంతా ఇటీవల నన్ను కలవడానికి అమెరికా వచ్చారు. ఆ సమయంలో వాషింగ్టన్‌లో రోడ్లపై గుంతలు, గోడలపై రాతలు, గుడారాలు, విరిగిన బ్యారికేడ్లు వారికి కనిపించడం నాకు ఇష్టం లేదు. అందుకే అవేమీ లేకుండా నగరాన్ని సుందరంగా మార్చేశాం. రాజధానిని నేరరహితంగా మార్చనున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

41 దేశాలపై ట్రంప్ 'ప్రయాణ నిషేధం'!

అనేక దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశాన్ని ట్రంప్ ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనికి సంబంధించిన ఒక అంతర్గత మెమో తాజాగా వెలుగు చూసింది. అయితే ఈ జాబితా తాత్కాలికమేనని, విదేశాంగ మంత్రి రూబియో ఆమోదం తర్వాత దీనిలో మార్పుచేర్పులకు అవకాశం ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని అమెరికా ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వివరించారు. ఆ మెమోలో ఉన్న సమాచారం ప్రకారం.. ట్రావెల్ బ్యాన్ విధించాలని భావిస్తున్న 41 దేశాలను మూడు కేటగిరీలుగా విభజించారు. మొదటి విభాగంలో ఉన్న పది దేశాలకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేస్తారు. ఈ జాబితాలో ఆఫ్ఘానిస్థాన్, క్యూబా, ఇరాన్, లిబియా, ఉత్తర కొరియా, సోమాలియా, సూడాన్, సిరియా, వెనిజులా, యెమన్ ఉన్నాయి. ఇక రెండో విభాగంలోని ఐదు దేశాల వారికి పాక్షిక వీసా సస్పెన్షన్ అమలు చేస్తారు. పర్యాటక, విద్యార్థి, మరికొన్ని వీసాల జారీపై దీని ప్రభావం ఉంటుంది. ఈ జాబితాలో ఎరిత్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ ఉన్నాయి. అలాగే మూడో విభాగంలో ఉన్న 26 దేశాలు నిర్దిష్ట కాలవ్యవధిలోగా అమెరికా సూచించిన సమస్యలను పరిష్కరించుకోకపోతే వాటి పౌరులకు వీసాల జారీని పాక్షికంగా నిలిపివేస్తారు. ఈ జాబితాలో పాకిస్థాన్, భూటాన్, కాంబోడియా, చాద్, గాంబియా, వనవాటు తదితర దేశాలు ఉన్నాయి.

లోకం తీరు



హెచ్-1బీ నిబంధనలు మరింత కఠినం!

» అమెరికా విదేశాంగ మంత్రి రూబియో



న్యూఢిల్లీ, మార్చి 15: హెచ్-1బీ వీసా నిబంధనలను అమెరికా మరింత కఠినతరం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి రూబియో వలస విధానానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. వీసాలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు భిన్నంగా ఉంటాయని, అవి 'విదేశీ వ్యవహారాల' కింద ఉండాలని ఆయన పేర్కొన్నారు. అంటే దీనర్థం, వారు ప్రజల అభిప్రాయాలు, కొత్త నియమాల తయారీ ప్రక్రియలో మార్పును ప్రకటించే సమయంలో ఇవ్వాల్సిన నోటీసును విస్మరించొచ్చు. దీని వలన అమెరికాలో పనిచేయాలని, చదువుకోవాలని, ఆ దేశంలో పర్యటించాలని అనుకొనే భారతీయులు భారీ మార్పులను చవిచూసే అవకాశం ఉంది. వీసా ఆమోదాలు, పునరుద్ధరణ విషయంలో యాజమాన్యాలు, ఉద్యోగస్తులు అంతరాయం ఎదుర్కొనే అవకాశం ఉన్న నేపథ్యంలో హెచ్-1బీ నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియపై అనిశ్చితిని పెంచుతుంది. 'అమెరికా సరిహద్దుల గుండా ప్రజల ప్రవేశం, నిష్క్రమణను, వస్తువులు, సేవలు, డేటా, టెక్నాలజీ, ఇతర వస్తువుల బదిలీని నియంత్రించడానికి ఫెడరల్ ప్రభుత్వంలోని ఏ ఏజెన్సీ అయినా నిర్వహించే అన్ని ప్రయత్నాలను.. అడ్మినిస్ట్రేటివ్ ప్రొసీజర్ యాక్ట్, 5 యూ.ఎస్.సీ. 553, 554 ప్రకారం విదేశీ వ్యవహారాల విధిగా నిర్ణయిస్తున్నాను' అని రూబియో శుక్రవారం ఫెడరల్ రిజిస్టర్‌లో పబ్లిష్ చేసేందుకు షెడ్యూల్ చేసిన నోటీసులో పేర్కొన్నారు. ప్రస్తుతం, ఏదైనా ముసాయిదా నిబంధనలపై ఆసక్తి గలవాళ్లు అభిప్రాయాలు వెల్లడించేందుకు 30-60 రోజుల వరకు సమయం ఉంది. రూల్స్ ప్రకారం.. నిబంధనల ప్రకారం ఫెడరల్ ఏజెన్సీలు ఆ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని, తుది నిబంధనల్లో వారు లేవనెత్తిన అంశాలపై స్పందించాల్సి ఉంటుంది.

ఎట్టెట్టా.. గ్రహణాలు తారుమారు!

న్యూఢిల్లీ, మార్చి 15: సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి అడ్డుగా ఉంది కనుక భూమి నీడ చంద్రుడిపై పడి.. సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించింది. కానీ...'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుడిపై ఉంది. సూర్యుడికి భూమి అడ్డుగా రావడంతో ల్యాండరుకు సూర్యగ్రహణ దర్శన భాగ్యం కలిగింది. ఏదైనా చూసే చూపును బట్టి ఉంటుంది. దృష్టికోణాన్ని బట్టి ఉంటుంది గ్రహణం! అమెరికా కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున 2.25 గంటలకు సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి రావడంతో.. చంద్ర గ్రహణం ఏర్పడింది. చంద్రుడిపైనున్న 'బ్లూ ఘోస్ట్' లూనార్ ల్యాండర్.. చంద్రుడికి, సూర్యుడికి మధ్య భూమి రావడంతో ఏర్పడ్డ సంపూర్ణ సూర్య గ్రహణ దృశ్యాలను చిత్రీకరించింది. అయితే.. చంద్రుడి నుంచి కనిపించే సూర్య గ్రహణాన్ని చిత్రీకరించడం ఇది మొదటిసారి కాదు. 1967లో 'సర్వేయర్-3' లూనార్ మిషన్ కూడా అనేక చిత్రాలను భూమికి పంపింది. కాగా.. తాజా చంద్ర గ్రహణం అమెరికా, ఆఫ్రికా, న్యూజిల్యాండ్, రష్యా, ఐరోపా దేశాల్లో కనిపించింది.

సునీతను తీసుకువచ్చేందుకు నింగిలోకి ఫాల్కన్-9



వాషింగ్టన్, మార్చి 15 : దాదాపు తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోనే ఉండిపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ అతి త్వరలో భూమికి తిరిగి రానున్నారు. సునీతా విలియమ్స్‌తోపాటు ఐఎస్ఎస్‌లో ఉన్న బచ్ విల్మోర్‌ను భూమికి తీసుకువచ్చేందుకు నాసా, స్పేస్‌ఎక్స్ తలపెట్టిన క్రూ-10 మిషన్‌లో తొలి అడుగు విజయవంతంగా పడింది. ఈ మిషన్‌లో భాగంగా ఫాల్కన్9 రాకెట్.. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌తో భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4;33 గంటలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌లో మెక్‌క్లెయిన్, నికోల్ ఆయర్స్, టకుయా ఒనిషీ, కిరిల్ పెస్కోవ్ అనే నలుగురు వ్యోమగాములు ఉన్నారు. వీరు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో ఐఎస్ఎస్‌కు చేరుకుంటారు. ఐఎస్ఎస్‌లో ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న బాధ్యతలను కొత్తగా వచ్చిన బృందంలోని వారికి అప్పగించిన తర్వాత సునీత, విల్మోర్ అదే డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో భూమికి తిరుగు ప్రయాణమవుతారు. మరోవైపు, స్టార్‌షిప్ రాకెట్ ద్వారా 2026 చివరిలో అంగారక యాత్ర చేపట్టనున్నట్లు స్పేస్ ఎక్స్ సీఈవో మస్క్ ప్రకటించారు. అందులో టెస్లాకు చెందిన మానవరూప 'రోబోట్ ఆప్టిమస్' ఉంటుందని చెప్పారు. 2029లో మానవ సహిత యాత్ర ఉంటుందన్నారు.

తూర్పు ఆఫ్రికాకు పాలస్తీనియన్లు!

తరలించే ప్రయత్నాల్లో అమెరికా, ఇజ్రాయెల్

న్యూఢిల్లీ, మార్చి 15: పాలస్తీనా ప్రజలను తూర్పు ఆఫ్రికా ప్రాంతానికి తరలించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ ప్రయత్నాలు ప్రారంభించాయి. దీని కోసం సూడాన్, సోమాలియా, సోమాలిల్యాండ్ దేశాలతో రహస్యంగా దౌత్య చర్చలు జరుపుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా, ఇజ్రాయెల్ అధికారులు నిర్ధారించినట్టు ఒక ఆంగ్ల వార్తా సంస్థ తాజా కథనంలో వెల్లడించింది. వీటిలో సోమాలీల్యాండ్ ప్రత్యేక దేశంగా ఇంకా గుర్తింపు పొందలేదు. ఇది సోమాలియా నుంచి విడిపోయిన ప్రాంతం. పాలస్తీనా ప్రజలను ఇక్కడికి తరలించేందుకు అంగీకరిస్తే.. ప్రత్యేక దేశంగా గుర్తింపు విషయంలో సాయం చేస్తామని అమెరికా హామీ కూడా ఇచ్చినట్టు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా చేసిన ఆ ప్రతిపాదనను తిరస్కరించామని సూడాన్ అధికారులు తెలిపారు. సోమాలియా, సోమాలిల్యాండ్ అధికారులు మాత్రం ఆ విషయం ఇంకా తమ దృష్టికి రాలేదన్నారు. కాగా, ఈ మూడూ అంతర్యుద్ధాలతో అతలాకుతలమవుతున్న దేశాలే కావడం గమనార్హం. గాజా నుంచి పాలస్తీనియన్లను తరలించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫిబ్రవరి మొదట్లో ప్రకటించిన విషయ తెలిసిందే.

రంజనీ శ్రీనివాసన్ అమెరికా వీసా రద్దు

» హమాస్ అనుకూల కార్యక్రమాలపై చర్యలు

వాషింగ్టన్, మార్చి 15: కొలంబియా యూనివర్సిటీలో చదువుతున్న భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసాను అమెరికా ప్రభుత్వం వారం క్రితం రద్దు చేసింది. ఉగ్రవాద సంస్థ హమాస్‌కు అనుకూలంగా ఆమె వ్యవహరించిన కారణంగా అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆమె స్వచ్ఛందంగా స్వదేశానికి మంగళవారం తిరిగి వెళ్లారని హోమ్‌ల్యాండ్ భద్రతా శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించి ఎయిర్‌పోర్టులో ఆమె విమానం ఎక్కుతున్నప్పటి ఓ వీడియోను విడుదల చేసింది.

హిజాబ్ అమలుపై డ్రోన్లతో నిఘా

» నిర్బంధం పెంచిన ఇరాన్

టెహ్రాన్, మార్చి 15: హిజాబ్ చట్టాల అమలును ఇరాన్ తీవ్రతరం చేసింది. దీని కోసం అత్యాధునిక నిఘా సాంకేతికతల వినియోగాన్ని పెంచింది. డ్రోన్లు, ఫేషియల్ రికగ్నిషన్, మొబైల్ యాప్ తదితరాలను ప్రభుత్వం దీని కోసం వినియోగిస్తోంది. ఐక్యరాజ్యసమితి శుక్రవారం విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలు ఉన్నట్టు ఒక ఆంగ్ల వార్తాసంస్థ తెలిపింది. కఠినమైన డ్రెస్ కోడ్ పాటించని మహిళలను గుర్తించి, శిక్షించేందుకు ఇరాన్ డిజిటల్ సాధనాలపై ఆధారపడటం ఎక్కువైంది. ముఖ్యంగా మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకొని అసమ్మతిని అణచివేసేందుకు కృత్రిమమేధ, ఇతర నిఘా పరికరాలపై ఆధారపడుతోంది. 2024 సెప్టెంబరు నుంచి అంబులెన్సులు, ట్యాక్సీలు, ప్రజారవాణా వాహనాల్లోనూ హిజాబ్ అమలును తప్పనిసరి చేశారు. అమీర్‌కబీర్ యూనివర్సిటీలో హిజాబ్ ధరించని విద్యార్థినులను గుర్తించేందుకు నిఘా కెమెరాలతోపాటు ప్రవేశ ద్వారం వద్ద ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నారు. అంతర్జాతీయంగా చర్చనీయాంశమైన నేపథ్యంలో ప్రతిపాదిత 'హిజాబ్ అండ్ చాస్టిటీ' చట్టాన్ని 2024 డిసెంబరులో ఇరాన్ నిలిపివేసినప్పటికీ, పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉందని ఐరాస నివేదిక స్పష్టం చేసింది.

కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం

అమరావతిలో వైభవోపేతంగా శ్రీవారి కల్యాణోత్సవం

» తిరుమలను తలపించిన వెంకటపాలెం

» స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు దంపతులు

గుంటూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి కల్యాణ మహోత్సవం ఏపీ రాజధాని అమరావతిలో కనులపండువగా జరిగింది. వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో తొలిసారిగా శ్రీనివాసుడి కల్యాణాన్ని శనివారం సాయంత్రం టీటీడీ వైభవోపేతంగా నిర్వహించింది. విద్యుత్ కాంతుల ధగధగలతో వెలుగులీనుతున్న ప్రాంగణంలో కల్యాణ మహోత్సవాన్ని చూస్తూ భక్తజన సందోహం పులకరించిపోయింది. అన్నమయ్య సంకీర్తనలు, వేద మంత్రోచ్ఛరణలతో రాజధాని ఆధ్యాత్మిక నగరి తిరుమలను తలపించింది. కల్యాణ మహోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు సంప్రదాయబద్ధంగా పట్టు పంచె ధరించి సతీ సమేతంగా హాజరయ్యారు. అధికారులు ప్రకటించిన షెడ్యూల్ కంటే 17నిమిషాలు ముందుగానే, సాయంత్రం 5:43 గంటలకే వెంకటపాలెంలోని ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మంత్రులు, టీటీడీ సిబ్బందితో కలిసి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు, గవర్నర్ తిరునామధారణ చేయించుకున్నారు. అనంతరం శ్రీవారి ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ చంద్రబాబు దంపతులు ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు పట్టువస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారు.

శోభాయమానంగా వేదిక

శ్రీవారి కల్యాణ వేదిక విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా విరాజిల్లింది. ఎస్వీబీసీ ప్రసారాలు, ఆలయంలో జరిగే కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలను భక్తులు తిలకించేందుకు వీలుగా 18 పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. కల్యాణానికి ముందు చెన్నైకి చెందిన ప్రముఖ గాయకులు నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సోదరిమణులు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలతో భక్తులు తన్మయత్వం చెందారు. గ్యాలరీల్లో వేచి ఉన్న వేలాది మంది భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు అందించారు. అదేవిధంగా శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తకం, ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఉన్న బ్యాగ్‌లను దాదాపు 1,500 మంది శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తీసుకువచ్చిన 50 వేల చిన్న లడ్డూలను భక్తులకు అందించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ ఫౌండేషన్ సంస్థ 40వేల పులిహోర ప్యాకెట్లు, 40వేల పెరుగన్నం, 40వేల రవ్వకేసరి, 40వేల స్వీటు ప్యాకెట్లను పంపిణీ చేసింది. కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, టీటీడీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అమరావతిలోని వెంకటపాలెంలో విద్యుద్దీప కాంతుల వెలుగుల్లో వేంకటేశ్వరస్వామి ఆలయం



అమరావతిలో వేంకటేశ్వర స్వామి కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న చంద్రబాబు దంపతులు

పెళ్లి వేళ పసిడి వెలవెల

(మొదటిపేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాల ప్రజల ఇళ్లలో జరిగే పెళ్లిల్లో బంగారానికి ఉన్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడికి పెట్టే బంగారంపై ఆయా కుటుంబాల్లో పెద్ద చర్చ జరగాల్సిందే. కొన్ని ఇళ్లలో అయితే పెళ్లాయ్యాక ఫలానా పండుగకు అబ్బాయికి ఇంత బంగారం పెడతామని, అమ్మాయికి ఫలానా నగ చేయిస్తామనే ఒప్పందాలు కూడా జరుగుతాయి. కానీ ఇప్పుడా ఆ పరిస్థితి లేనేలేదు సరికదా.. తమ ఇంట్లో గతంలో జరిగిన వివాహాలప్పుడు ఎంత బంగారం పెట్టామనే విషయాన్ని పెళ్లి మాటల్లో బయటకు చెప్పడానికి కూడా కొందరు సాహసించడం లేదు. పండుగలు, ఇతర శుభకార్యాల అప్పుడు బంగారం పెట్టడం అనే మాటే చాలా ఇళ్లలో అసలు రావడం లేదు.

బంగారం బదులుగా డబ్బులు..!

పెరిగిన రేట్ల వల్ల సామాన్యులు తమ పిల్లల పెళ్లిళ్లకు నాలుగు నుంచి ఆరు తులాలు పెట్టడమే కష్టంగా భావిస్తున్నారు. పిల్లల పెళ్లి కోసం ఎప్పట్నించో ప్రణాళికతో పొదుపు చేసిన వారిని మినహాయిస్తే.. చాలా మంది బంగారం అంశంలో మమ అనిపిస్తున్నారు. బంగారం బదులు నగదు, ఇతర కానుకలు ఇస్తూ పెళ్లివారిని శాంతింపజేస్తున్నారు. మరికొందరు బంగారానికి సరిపడా ధర ఉండే భూములను ఇస్తున్నారు.

కరోనా తర్వాత నుంచి మొదలు..!

ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రూ.89,790 దాకా ఉంది. ఏదైనా ఆభరణాలు చేయించుకుంటే తయారీ చార్జీలు, తరుగు, పన్నులు అని ఇది రూ.లక్ష దాటేస్తోంది. నిజానికి, కరోనా రాకముందు బంగారం ధరలు అన్ని వర్గాలకు కాస్త అందుబాటులో ఉండేవి. 2019లో 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.35,220 (జీఎస్టీతో కలిపి) ఉండేది. అయితే, లాక్‌డౌన్ సమయంలో, లాక్‌డౌన్ ఎత్తేసిన తర్వాత బంగారం ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరికొద్ది రోజుల్లోనే 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరేలా ఉందని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.



పడిపోయిన వ్యాపారం

పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండడంతో బంగారం దుకాణాల్లో వ్యాపారాలు భారీగా తగ్గిపోయాయి. ఒకప్పుడు రెండు, మూడు తులాలు కొనుగోలు చేసిన వారు కూడా ప్రస్తుతం మూడు, నాలుగు గ్రాములతో సరిపెడుతున్నారని చాలా మంది వ్యాపారులు వాపోతున్నారు. అక్షయ తృతీయ సమయంలో తప్పితే.. ఇతర సందర్భాల్లో మధ్య తరగతి కస్టమర్ల నుంచి గిరాకీ ఉండడంలేదని ముషీరాబాద్‌కు చెందిన సత్యనారాయణ అనే వ్యాపారి తెలిపారు.

తగ్గేదేలే అంటున్న సంపన్నులు..

ముగ్గురు ఆడపిల్లల తండ్రైన సికింద్రాబాద్‌కు చెందిన వెంకటేశ్వర్లు అనే రైల్వే ఉద్యోగి.. ఎనిమిదేళ్ల క్రితం పెద్ద కూతురికి పెళ్లి చేసినప్పుడు 8తులాల బంగారం పెట్టాడు. నాలుగేళ్ల క్రితం రెండో కూతురి పెళ్లి చేసినప్పుడు కూడా 8తులాలు ఇచ్చాడు. గత నెల చిన్న కుమార్తెకు పెళ్లి చేసినప్పుడు 4తులాలు ఇచ్చాడు. ఇక, కూకట్‌పల్లికి చెందిన కృష్ణారావు అనే ఓ ప్రైవేటు ఉద్యోగి తన మనవడికి మొదటి పుట్టినరోజున బంగారు గొలుసు కానుకగా ఇద్దామని దుకాణానికి వెళ్లగా 10గ్రాముల గొలుసు ధర రూ.80,500 ఉండడం చూసి అవాక్కయ్యాడు. పెరుగుతున్న ధరలను చూసి వెంకటేశ్వర్లు, కృష్ణారావు వంటి సామాన్య, మధ్య తరగతి ప్రజలు బంగారం అంటేనే వామ్మో అంటుంటే.. సంపన్నులు మాత్రం తగ్గేదేలే అంటున్నారు. తమ ఇళ్లల్లో జరిగే పెళ్లి వేడుకలప్పుడు కిలోల లెక్కన బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఆడవాళ్లు ఆపాదమస్తకం రకరకాల నగలు ధరిస్తుంటే.. మగవారు కూడా నగలు ధరించి హడావుడి చేస్తున్నారు. సంపన్నులు కదా మరీ..!!

-హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి)

అమ్మకాలు సగానికి సగం తగ్గాయి..

బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో అమ్మకాలు సగానికి సగం తగ్గాయి. పెళ్లిళ్లలో పెళ్లి కూతురికి పెట్టే బంగారాన్ని సగం వరకు తగ్గిస్తున్నారు. ఒకప్పుడు పది తులాల బంగారు పుస్తెలను చాలా ఈజీగా పెట్టేవారు. ఇప్పుడు అతి కష్టం మీద 5 తులాలు పెడుతున్నారు. డబ్బు రూపంలో మాకు ఎక్కువ మొత్తం వస్తున్నప్పటికీ.. మేము ఇచ్చే బంగారం పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ఇదే సమస్యగా మారింది.

- ఆనంద్ పాటిల్, బంగారు, వెండి వర్తకుడు, సికింద్రాబాద్

తెలంగాణలో సంగీత దర్శకులు లేరా?

- 'జయజయహే తెలంగాణ' ఆంధ్రా వ్యక్తితోనా?
- సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు
- ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తున్నారు
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): 'జయజయహే తెలంగాణ' గీతానికి ఆంధ్రా వ్యక్తితో సంగీతం చేయిస్తారా? ఇది సరి కాదు, తెలంగాణలో సంగీత దర్శకులు లేరా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడం బాగాలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి లేరని, అందుకే ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన నిర్ణయాలు ఉండటం లేదని, ముఖ్యమంత్రికి తెలంగాణ ఆత్మ లేదని విమర్శించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం వ్యవహరిస్తున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై శాసనమండలిలో కవిత మాట్లాడుతూ.. రికార్డు స్థాయిలో వరి పండిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారని వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే 2.6 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ముందు కేవలం 64 మెట్రిక్ టన్నుల వరి పండేదని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోందని, మేడిగడ్డను బూచిగా చూపించి మొత్తం తెలంగాణ పంటలను ఎండబెట్టడం సబబుకాదన్నారు. ఇప్పటికీ సంపూర్ణ రుణమాఫీ కాక అనేక రైతు కుటుంబాలు బాధ పడుతున్నాయని, రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తేనే రైతులందరికీ రుణమాఫీ పూర్తి అవుతుందని, కానీ కేవలం రూ.20 వేల కోట్లతో రుణమాఫీ పూర్తయిందని గవర్నర్‌తో చెప్పించి ఆయనను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. కళ్యాణలక్ష్మీ పథకం కింద తులం బంగారం ఇవ్వకుండానే మహాలక్ష్మీ పథకం ఎలా పూర్తవుతుందని ఆమె ప్రశ్నించారు. మహిళలకు గ్యాస్ సబ్సిడీ సరిగా అందడం లేదని దీనిపై ప్రభుత్వం సమీక్షించాలని ఆమె కోరారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతోందని, ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ నివేదికను అసెంబ్లీలో ఎందుకు పెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు.

న్యూసెన్స్ పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలి: కవిత

శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యుల వ్యవహారశైలిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూసెన్స్ చేస్తున్నారా?.. అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును ఛైర్మన్ అనడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తప్పు పట్టారు. న్యూసెన్స్ వ్యాఖ్యను రికార్డు నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను ఆమె కోరారు. నూసెన్స్ వ్యాఖ్య అన్‌పార్లమెంటరీ అయితే అప్పుడు తొలగిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు.

జగదీశ్‌పై సస్పెన్షన్ ఎత్తేయండి: బీఆర్ఎస్ఎల్పీ

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. సీనియర్ ఎమ్మెల్యే అయిన జగదీశ్‌రెడ్డి స్పీకర్ పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదని తెలిపారు. సభా సంప్రదాయాలను ఆయన ఉల్లంఘించలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాసయాదవ్, మాధవరం కృష్ణారావు, కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద శనివారం స్పీకర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. జగదీశ్ సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్‌ల అభిప్రాయం గానీ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుడి వివరణ గానీ తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు.

అప్పులు చేయలేదని నిరూపిస్తే రాజీనామా చేస్తా

- రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారు: జూపల్లి



బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేయలేదని నిరూపిస్తే తాను మంత్రి పదవి సహా అన్ని పదవులకు రాజీనామా చేస్తానని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ చేశారు. శాసన మండలిలో ప్రత్యేక ప్రస్తావన కింద బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడంతో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ కారణంగా నెలకు రూ. 6500 కోట్ల చొప్పున ఏటా సుమారు రూ.75వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 64 ఏళ్లలో 19మంది సీఎంలు దాదాపు 65వేల కోట్లు అప్పులు చేస్తే కేవలం పదేళ్లలో కేసీఆర్ రూ.7.11 లక్షల కోట్లు అప్పులు చేశారని వివరించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు ఒక్క సారిగా సీట్ల మీది నుంచి లేచి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అప్పులపై చేసిన వాఖ్యలు వాస్తవం కాదని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని జూపల్లి ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు చొచ్చుకు వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా అధికార పార్టీ సభ్యుడు బల్మూరి వెంకట్ కలుగజేసుకున్నారు. అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించడంతో ప్రజలు బీఆర్ఎస్‌ను అధికారం నుంచి తరిమివేశారన్నారు. దీంతో మండలిలో కొంత సేపు గందరగోళ పరిస్థితి నెలకొంది.

ఎంఐఎం-కాంగ్రెస్‌ది ఫెవికాల్ బంధం

- మోదీతో రేవంత్ దోస్తీ.. మాతో కుస్తీ: బీజేపీ ఎమ్మెల్యేలు

అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని బీజేపీ ఎమ్మెల్యేలు విమర్శించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, సూర్యనారాయణ మాట్లాడారు. తమ నియోజకవర్గాల్లోని సమస్యలపై సీఎం, మంత్రులను కలిసినా పట్టించుకోలేదని.. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అడిగిన వెంటనే సీఎం స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన తెలంగాణకు ముఖ్యమంత్రినా..? లేక ఎంఐఎంకా..? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం, వరంగల్ టెక్స్ టైల్ పార్కు, వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం నిధులిచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారని.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తోందని ఆయన మాటల్లోనే స్పష్టమైందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానితో దోస్తీ చేస్తూ ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రి తమతో కుస్తీ పడుతున్నారని అన్నారు. ఆర్టీసీకి రూ.5వేల కోట్ల బకాయిలు చెల్లించామని ప్రభుత్వం అబద్ధం చెబుతోందని, నెలవారీ జీతాల కోసం ఉద్యోగులు అడుక్కోవాల్సిన దుస్థితి ఉందని బీజేపీ ఎమ్మెల్యేలు వివరించారు.

బీసీలకు బడ్జెట్ పెంచాలి: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులు పెంచాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు. అసెంబ్లీ లాబీలో శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ వచ్చేలా చేసింది తానేనన్నారు. బీసీ వాదాన్ని ఎవరు ఎత్తుకున్నారన్నది ముఖ్యం కాదని, ఆ వాదం బలపడాలన్నదే ముఖ్యమని అన్నారు.

కాంగ్రెస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

హరీష్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడితే ఉత్తమ్ పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. పీజేఆర్ తప్ప తెలంగాణ కాంగ్రెస్ నాయకులెవరూ పోతిరెడ్డిపాడును వ్యతిరేకించలేదని అన్నారు. 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేశామని, మంత్రి పదవులు వదులుకున్నామని ప్రస్తావించారు. ఉత్తమ్ చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారన్నారు. సెక్షన్ 3ని సాధించింది కేసీఆరేనని, 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద స్టే తెచ్చింది బీఆర్ఎస్ అన్నారు. ప్రస్తుతం నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెసేనని ఆరోపించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మంకి నీళ్లు వస్తున్నాయని చెప్పారు. ఉత్తమ్ హుజూర్‌నగర్‌కి అన్యాయం చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారన్నారు.

అప్పులపై తప్పుడు ప్రచారం

మేం చేసిన అప్పు 1,58,041 కోట్లు.. పాత అప్పులు, వడ్డీలకే 1,53,359 కోట్లు చెల్లించాం

- నికరంగా మేం చేసిన అప్పు 4,682 కోట్లే
- ఢిల్లీకి వెళ్లి ఆర్ఆర్ఆర్, మామునూరు విమానాశ్రయం, రక్షణ భూములు సాధించా
- ప్రాజెక్టుల సాక్షిగా తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసిన కేసీఆర్
- మార్చురీకి వెళ్తుందన్నది బీఆర్ఎస్‌నే
- కేసీఆర్ ఆరోగ్యంగా ప్రతిపక్షంలో ఉండాలి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు రూ.1,53,359 కోట్ల అప్పులు చేసిందని, కానీ.. ఇందులో ఎక్కువ మొత్తం గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు, వాటి వడ్డీలు చెల్లించేందుకే ఖర్చు చేశామని తెలిపారు. అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని తాము నడపదలుచుకోలేదని, చేసింది చేసినట్లు చెబుతామని, చేయనిది ఏదైనా ఉంటే ఎలా చేస్తామో చెబుతామని స్పష్టం చేశారు. శనివారం శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్ మాట్లాడారు. రాష్ట్రానికి ఉన్న అప్పుల గురించి వివరిస్తూ, "2023 డిసెంబరు 1 నాటికి అప్పులు రూ.6,69,257 కోట్ల అప్పులు ఉన్నాయి. చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు రూ.40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు రూ.1,09,740 కోట్లు ఉన్నాయి. ఇవి మొత్తం కలిపితే మాజీ సీఎం కేసీఆర్ 2023 డిసెంబరు 7న అధికారాన్ని బదలాయించిన నాటికి అప్పులు రూ.8,19 ,151 కోట్లు అయ్యాయి. గత ప్రభుత్వం ఆస్తులు సృష్టించిందంటున్నారు. ఆస్తులతోపాటు పెండింగ్‌లో పెట్టిన కాంట్రాక్టర్ల బిల్లులు, విద్యుత్తు బిల్లులు ఇతరత్రా ఉన్నాయి. మేం రూ.1,52,000 కోట్లు అప్పు తెచ్చామంటున్నారు. కానీ, అది తప్పు. 2023 డిసెంబరు 1 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు మేం తెచ్చింది రూ.1,58,041 కోట్ల అప్పు. ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పునకు చెల్లించింది రూ.88,591 కోట్లు. 2023 డిసెంబరు 1 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు చెల్లించిన మిత్తీలు రూ.64,768 వేల కోట్లు. అసలు, మిత్తి కలిపి దాదాపు రూ.1,53,359 కోట్లు 15 నెలల్లో చెల్లించాం. నికరంగా మా ప్రభుత్వం చేసిన అప్పు రూ.4,682 కోట్లు. గత ప్రభుత్వం చేసిన అప్పులు చెల్లించేందుకు మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి వచ్చింది" అని సీఎం రేవంత్ వివరించారు.

లెక్క పక్కాగా ఉంది..

అప్పుల విషయంలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు కన్‌ఫ్యూజన్ అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. తమ వద్ద లెక్కా పక్కాగా ఉందన్నారు. హరీశ్‌రావు వాదన కరెక్ట్ అయితే రూ.6,69,257 కోట్ల గత అప్పునకు.. తాము చేసిన అప్పు రూ.1,58,41 కోట్లు కలిపి మొత్తం అప్పు రూ.8,27,298 కోట్లు ఉండాలన్నారు. కానీ, ప్రస్తుతం రాష్ట్రం అప్పు రూ.7,38,707 కోట్లు ఉందని తెలిపారు. కురుక్షేత్ర యుద్ధంలో దుర్యోధనుడు మడుగులో దాక్కుంటే శ్రీకృష్ణుడు బయటకు తెచ్చాడని, అదే విధంగా ఓటమి భయంతో ఫాంహౌస్‌లో దాక్కున్న కేసీఆర్‌ను అవసరమైనప్పుడు తాము బయటకు రప్పిస్తామని వ్యాఖ్యానించారు.

ఢిల్లీ వెళ్లింది గోళీలాడేందుకు కాదు..

ప్రతిపక్షాలు తాను పదేపదే ఢిల్లీ వెళ్తున్నానంటూ ప్రచారం చేస్తున్నాయని, అయితే తాను ఢిల్లీ వెళ్లేది గోళీలు ఆడేందుకు కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీ వెళ్లానని, భవిష్యత్తులో 300 సార్లు వెళ్తానని చెప్పారు. 32 సార్లు ఢిల్లీ పర్యటనలో మూడుసార్లు ప్రధాన మంత్రిని కలిశానని, అందరు కేంద్ర మంత్రుల్ని కలిశానని తెలిపారు. ప్రధాన మంత్రిని కలిసి నివేదిక ఇచ్చి.. సంబంధిత మంత్రులకు ఫైల్ పంపించి, మంత్రులతో ఫాలోఅప్ చేసి ఐఏఎస్ ఆఫీసర్, క్లర్క్ కంటే ఎక్కువగా ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి తెలంగాణకోసం ప్రయత్నం చేశానని వివరించారు. వరంగల్ ఎయిర్‌పోర్టు, కంటోన్మెంట్‌లో డిఫెన్స్ ల్యాండ్స్ విషయంలో రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి పరిష్కరించానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సత్సంబంధాలు మరిచిపోతే ఎలా? అని ప్రశ్నించారు. దేశ ప్రధాన మంత్రిని గౌరవించే సంస్కృతి తనకు ఉందన్నారు. "బడేబాయ్ అంటున్నారు.. దేశ ప్రధాని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికైనా పెద్దన్నలాంటివారే. రాష్ట్రాల కూడికనే కేంద్రం. ప్రధాన మంత్రి తీసుకునే నిర్ణయాలు రాష్ట్రాలకు ఉపయోగపడతాయి. ఇందులో రాజకీయం ఏముంది? పార్టీ వేదిక పైకి వచ్చినప్పుడు నా పార్టీ విధానాలు మాట్లాడతాను. ఏప్రిల్‌లో జరిగే భారత్ సమ్మిట్‌లో ప్రపంచంలో 100 దేశాల ప్రతినిధుల్ని ఆహ్వానించామని, అందుకు కేంద్రం సహకారం కోరామని తెలిపారు. మే 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించబోతున్నామని చెప్పారు. 140 దేశాల ప్రతినిధులు, 3 వేల టీవీ చానళ్ల ప్రతినిధులు నెల రోజులు తెలంగాణలో ఉంటారని, వాటికి సంబంధించిన క్లియరెన్స్‌లు తీసుకునేందుకు వెళ్లానని అన్నారు.

ప్రాజెక్టుల సాక్షిగా మరణశాసనం..

కృష్ణా జలాల సాక్షిగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నదీ జలాల్లో 811 టీఎంసీల నీటి వాటా ఉందని గుర్తుచేశారు. అయితే అప్పటి సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కలిసి.. నాటి కేంద్రమంత్రి ఉమాభారతి, ఏపీ సీఎం చంద్రబాబు వద్ద మోకరిల్లి నీటి వాటాల్లో 512 టీఎంసీలను ఏపీకి ఇచ్చారని ఆరోపించారు. తెలంగాణకు మాత్రం 292 టీఎంసీలు చాలునని సంతకం పెట్టారని తెలిపారు. కృష్ణా పరీవాహక ప్రాంతాన్ని లెక్కగడితే.. 68 శాతం నీళ్లు తెలంగాణకు, 32 శాతం నీళ్లు ఏపీకి దక్కాలని, ఈ మేరకు గతంలో చేసిన ఒప్పందాలను తిరగరాయాల్సిందేనని కేంద్రాన్ని కోరామని తెలిపారు. "2004లో వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాయిని నర్సింహారెడ్డి ఉన్నారు, హరీశ్‌రావు ఎమ్మెల్యే కాకపోయినా మంత్రి అయ్యారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలోనే 4వేల క్యూసెక్కులుగా ఉన్న పోతిరెడ్డిపాడులో 44 వేల క్యూసెక్కులకు పెంచిన మాట వాస్తవం కాదా? అప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు పోతిరెడ్డిపాడును అడ్డుకుని ఉంటే తెలంగాణకు అన్యాయం జరిగేది కాదు" అని రేవంత్ అన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని అడ్డుకున్నది కాంగ్రెస్ వారే..

2011-12లో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం, నిధులతోపాటు జూరాల నుంచి రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించడం కోసం నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిపై అప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న డీకే అరుణ, చిన్నారెడ్డి, మల్లు రవి ఒత్తిడి చేశారని సీఎం రేవంత్ తెలిపారు. కృష్ణా పరీవాహకంలో ఉమ్మడి ఏపీ హయాంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులు పూర్తికాలేదు. లిఫ్టులు, పంపులు, మోటార్ల కోసం కాంట్రాక్టులు, కమీషన్లకు కక్కుర్తిపడి.. జూరాల నుంచి తీసుకోవాల్సిన నీటిని శ్రీశైలం బ్యాక్ వాటర్‌కు తరలించడంతో ప్రాజెక్టు వ్యయం అంచనా రూ.16 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్లకు పెరిగింది. 2020లో ఏపీ సీఎం జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలుచుకుని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అనుమతినిచ్చింది కేసీఆర్ కాదా? పోతిరెడ్డిపాడు, మాల్యాల, ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ కలిసి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 600 టీఎంసీలు తరలించుకోవడానికి అవకాశం ఇవ్వడంతో మనకు అన్యాయం జరిగింది" అని ముఖ్యమంత్రి వివరించారు. కేసీఆర్ ఏపీ మంత్రి రోజా ఇంటికి వెళ్లి.. రొయ్యల పులుసు తిని వచ్చి పాలమూరు గుండెల మీద కొట్టారని ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఎస్ఎల్‌బీసీని రూ.2వేల కోట్లతో ప్రారంభించి, 20 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వారని తెలిపారు. కానీ, తెలంగాణ వచ్చిన తరువాత టన్నెల్‌ను పక్కనపెట్టి నల్లగొండ జిల్లా రైతుల మరణాలకు కేసీఆర్ కారణమయ్యారని ధ్వజమెత్తారు. ఇపుడు టన్నెలలో జరిగిన ప్రమాదానికీ బీఆర్ఎస్సే కారణమన్నారు.

కేసీఆర్ వందేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి..

తెలంగాణలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా తండ్రి, కొడుకు, అల్లుడు పైశాచికానందం పొందుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. ఇది మంచిపద్ధతి కాదన్నారు. "బీఆర్ఎస్‌ను స్థాపించి 25 ఏళ్లు అయింది. అప్పటి పాలకులు బీఆర్ఎస్‌ను ఓడించాలనుకున్నా.. ప్రజలు గెలిపించారు. మొన్నటి ఎన్నికల్లో ఓడించారన్న కారణంగా ఇప్పుడు ప్రజలను తిడుతున్నారు. ప్రజలు విజ్ఞులు.. ఎప్పుడు ఎవరికి ఎలా చెప్పాలో వారికి బాగా తెలుసు. వారికి స్టేచర్ పట్ల ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ పట్ల లేదు. ప్రజలు వారికి 2014లో అధికార పార్టీ స్టేచర్, 2023 డిసెంబరులో ప్రతిపక్ష స్టేచర్, 2024 పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారు. అందుకే బీఆర్ఎస్ మార్చురీలో ఉందన్నాను. దానిని ఎవరినో ఉద్దేశించి అన్నట్టుగా కేటీఆర్, హరీశ్ చిత్రీకరిస్తున్నారు. ప్రజలు నన్ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు, కేసీఆర్ దగ్గరున్న ప్రతిపక్ష కుర్చీ కోసం నేనెందుకు వెళ్తాను? ఆ కుర్చీ కేటీఆర్‌కు, హరీశ్‌కు కావాలి. దాని కోసం వారింట్లోనే నలుగురు పోటీ పడుతున్నారు. వందేళ్లు కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రతిపక్షంలో ఉండాలి. నేను ఇక్కడే ఉండాలి" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

రూ.57 లక్షల జీతం తీసుకున్న కేసీఆర్..

ప్రతిపక్ష నేతగా కేసీఆర్ శాసనసభకు రెండుసార్లు మాత్రమే వచ్చారని, కానీ ఇప్పటివరకు 15 నెలల పాటు ఆయన రూ.57,84,124 జీతం తీసుకున్నారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ ప్రధాన ప్రతిపక్ష నేత, ప్రజలను గాలికి వదిలేసి, తెలంగాణ రాష్ట్రాన్ని ఖర్మకు వదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సెక్యూరిటీ గురించి కాంగ్రెస్ సభ్యులు ప్రస్తావించగా.. ఆయనకు కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, అందుకే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకుని, చుట్టూ పోలీసు పహారాలో దూరంగా ఉంటున్నారని అన్నారు. ఇక కాంగ్రెస్ కార్యాలయంలో గవర్నర్ ప్రసంగాన్ని రూపొందించారన్న బీఆర్ఎస్ సభ్యుల వాఖ్యలపై సీఎం స్పందిస్తూ, మంత్రివర్గంలో చేసిన తీర్మానం మేరకే గవర్నర్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. కేంద్రంలో కూడా క్యాబినెట్ ఆమోదించిన దానినే పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగిస్తారని గుర్తుచేశారు.

డ్రగ్స్ పెడ్లర్ల ఇళ్లకు నీరు, కరెంట్ బంద్..

కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకంలో రైతుల ప్రీమియంను చెల్లించాలన్న డిమాండ్‌ను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ విషయంలో ఎవరినీ వదిలిపెట్టబోమని అన్నారు. డ్రగ్స్ పెడ్లర్స్‌కు, వినియోగదారులకు నీళ్లు, కరెంటు బంద్ చేయాలన్న ఆలోచన ఉందన్నారు. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ చేసిన డిమాండ్లపై సీఎం స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. నగరంలో ప్రతి రోజూ 1600 కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని, వాహన రద్దీ గురించి అందరం కలిసి చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు మల్టీ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్‌ను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఆటోలు, ఇతర వాహనాలన్నింటినీ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. 15 ఏళ్లు దాటి, ఎక్స్‌పైర్ అయిన వాహనాలను నగరంలోకి రానివ్వబోమని ప్రకటించారు. లాల్ దర్వాజ మందిరం కోసం రూ.20 కోట్లను విడుదల చేస్తూ జీవో జారీ చేస్తామన్నారు. కాగా, తాము భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పారు.

రూ.70 వేల కోట్లు ఖర్చు చేయలేకపోయాం

రాష్ట్రానికి ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంతో ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో సుమారు 70 వేల కోట్ల వరకు ఖర్చు చేయలేకపోయామని సీఎం తెలిపారు. శనివారం శాసనమండలిలో సభ్యులు తీన్మార్ మల్లన్న, మహేశ్‌కుమార్ గౌడ్, జీవన్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈసారి బడ్జెట్‌ను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించాలని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కను కోరినట్టు చెప్పారు. గత ఏడాది బీసీలకు బడ్జెట్‌లో 3,915 కోట్లు కేటాయించి కేవలం 2,914కోట్లు మాత్రమే ఖర్చు చేసిన అంశంపై వివరణ ఇస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్‌లకు కక్కుర్తి పడి దొరికిన కాడికి అప్పులు చేయడంతో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత వడ్డీలకే పెద్దమొత్తంలో చెల్లించాల్సివస్తోందని తెలిపారు. నెల నెలా ఉద్యోగులకు ఒకటో తేదీన జీతభత్యాల చెల్లింపులకు రూ.4 వేల కోట్లు ఆర్‌బీఐ నుంచి సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. రిటైర్డ్ ఉద్యోగులకు సుమారు రూ.8 వేల కోట్ల వరకు బకాయిలున్నాయని, ఒక్కో నెలకు రూ.300 కోట్ల చొప్పున సర్దుబాటు చేస్తున్నామని చెప్పారు. 2026 ఏప్రిల్ నాటికి రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో చెల్లిస్తామని ప్రకటించారు. ఉద్యోగులకు అదనంగా ఆర్థిక పరమైన ప్రయోజనాలు అందించే పరిస్థితి లేదన్నారు. ఉద్యోగులు అదనంగా పని చేసి రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని పెంచితే.. పంచడానికి తాను సిద్ధమని ప్రకటించారు. ఇక గడిచిన పదేళ్లలో రాజకీయ కక్షతో నమోదు చేసిన కేసులను రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ పలు సందర్భాల్లో కోర్టులు అంగీకరించడం లేదని గుర్తు చేశారు. అయినా.. సమీక్షించి రాజకీయ కక్షసాధింపు చర్యగా నమోదైన కేసులను రద్దు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.

రెండో సారీ నేనే సీఎం!

- మొన్న బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓటేశారు
- రెండోసారి మాపై ప్రేమతో ఓటేస్తారు

నిజం చెప్పడానికే అప్పుల వెల్లడి: రేవంత్

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తాను ఐదేళ్ల పాలన తర్వాత మళ్లీ గెలిచి రెండోసారి ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శనివారం శాసన మండలిలో సమాధానం ఇచ్చిన తర్వాత ఆయన విలేఖర్లతో చిట్‌చాట్ చేశారు. మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని, రెండోసారి మాత్రం తమపై ప్రేమతో ఓటేస్తారని ధీమాగా చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని, తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎలాంటి పోరాటం చేశానో ఇప్పుడు సీఎంగా అదే పోరాటం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. సీఎం అయిన తర్వాత భద్రతాసిబ్బంది పెరిగారు తప్ప తానేమీ మారలేదన్నారు. చేసిందే చెబుతానని, చేయగలిగిందే చెబుతానని ప్రకటించారు. ప్రభుత్వం ప్రారంభించిన పథకాలన్నీ పక్కాగా ముందుకు వెళుతున్నాయన్నారు. ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు నిజం చెప్పడం కోసమే శాసన సభలో అప్పుల వివరాలను వెల్లడించామని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, రాష్ట్ర భవిష్యత్తే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తించిందని, కుటుంబానికి నలుగురిని లెక్క వేసుకున్నా కోటి మంది ఓటర్లు ఈ విధంగా లబ్ధి పొందారని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తామని ప్రకటించారు. వారంతా ఇప్పుడు మాట్లాడక పోయినా ఓట్లు మాత్రం తమకే వేస్తారన్నారు. జనగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను బడ్జెట్ అంచనాలు అడిగిందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 2026లో జన గణనను పూర్తి చేసి, 2027లో జనాభా లెక్కలను ప్రకటించే అవకాశం ఉందని చెప్పారు. ఈ జనాభాను ఆధారంగా చేసుకుని, లోక్‌సభ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టవచ్చని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

నీ కుటుంబాన్ని అదుపులో పెట్టుకో!

(మొదటిపేజీ తరువాయి)



వారికి చెక్ చెప్పడం కోసం అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని శనివారం సభాముఖంగా ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సభలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తన ఇంటి ఆడపడుచులను నీచమైన భాషలో నిందిస్తూ మాట్లాడించి, వాటిని ఆడపిల్లల సోషల్ మీడియా ఖాతాల ద్వారా పోస్టింగులు చేయించడంపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా కట్టడికి సంబంధించి సభలో ఒకరోజు చర్చ జరపాలని పిలుపునిచ్చారు. పెయిడ్ ఆర్టిస్టుల్ని పార్టీ ఆఫీసులో పెట్టి, తిట్లను రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టిన వారిపై పోలీసులు కేసులు పెడితే బీఆర్ఎస్ వారికి ఎందుకు దుఃఖం వస్తోందని ప్రశ్నించారు. ఇదే కేసీఆర్ 2014-15 మధ్యకాలంలో కొత్త ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు టీవీ 9, ఏబీఎన్‌లలో చిన్న సన్నివేశం ప్రసారం చేస్తే ఏకంగా ఏడాది కాలం బ్యాన్ చేశారని గుర్తు చేశారు. జర్నలిస్టుల ముసుగు వేసుకున్న కొందరు వ్యక్తులు తమ ఎకౌంట్లలో పెడుతున్న భాష వింటుంటే తన రక్తం మరుగుతోందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నామని వ్యాఖ్యానించారు. "సీఎం కుటుంబ సభ్యుల్ని అంత మాటలంటున్నారంటే మీరు మనుషులేనా? మీకు భార్యబిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, చెల్లినో, భార్యనో ఈ రకంగా మాట్లాడితే వింటావా? అరెస్టును ఖండిస్తూ ట్విటర్ పోస్టును పెట్టిన వారిని(కేటీఆర్) ప్రశ్నిస్తున్నా. నా భార్యను, నా బిడ్డను తిడితే నాకు నొప్పి అయితది. ఒక ఆడబిడ్డను అవమానిస్తే మీకు నొప్పి కాదా? మనం ఏ సంస్కృతిలో ఉన్నాం" అని విపక్షాన్ని నిలదీశారు. ప్రజాజీవితంలో ఉన్న నేతలను విమర్శించడంలో తప్పులేదని, దాన్ని వదిలేసి, ఇంట్లో ఉండే ఆడోళ్ల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి నేర్చుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ పోరాట సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని తెచ్చి, నోటికొచ్చింది మాట్లాడించి పోస్ట్ చేస్తున్నారన్నారు. "వారు తిట్టిన తిట్లకు నా పేరు తీసేసి మీ పేరు రాసుకోండి అక్కడ. మీకు అన్నం తినబుద్ధి అయితదో నేను చూస్తా" అని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి బలహీనుడు కాదని, ఓపిక పట్టి, మర్యాద కోసం ఉంటున్నానని గ్రహించాలని చెప్పారు. "కేసీఆర్, మీ పిల్లలకు బుద్ధి చెప్పండి. ఇది మంచిది కాదు. మాట జారితే దాని ఫలితం ఎలా ఉంటదో అనుభవిస్తారు. ఆత్మగౌరవాన్ని చంపుకుని పదవికోసం లాలూచీ పడి దిగజారే రాజకీయాలు చేయను. ఉన్నంత కాలం నిటారుగా ఉంటా. ఏదీ పడితే అది మాట్లాడితే ఇక నుంచి ఊరుకోను. కోర్టుకు పోతే బెయిలొస్తది, చేతనైనంత వరకు మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలనుకుంటున్నారేమో. అవసరమైతే చట్టాన్ని సవరిస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి ఆడపిల్లలే వాళ్ల ప్లాట్‌ఫామ్‌లలో పోస్టు చేయడం మంచిదా? తెలంగాణలో ఇలాంటి సాంప్రదాయం ఎప్పుడైనా ఉందా? ఉద్యమ సమయంలోనూ ఈ తరహా భాషాప్రయోగం జరగలేదు" అన్నారు.

జర్నలిస్టులెవరో గుర్తించండి

రాష్ట్రంలో జర్నలిస్టులెవరో మీడియా సంఘాలే గుర్తించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వాళ్ల లిస్టులో ఉన్న జర్నలిస్టులు తప్పు చేస్తే ఏ శిక్ష వేయాలో సంఘాలే చెప్పాలని కోరారు. జాబితాలో లేనివాడు జర్నలిస్టు ముసుగు వేసుకొని వస్తే కిమినల్స్‌కు ఎలా జవాబు చెప్పాలో గట్లనే చెబుతామని, గుడ్డలు ఊడదీసి కొడతా అని ఘాటుగా హెచ్చరించారు. తానూ మనిషినేనని, చీమూ నెత్తురూ ఉందని, సీఎం కుర్చీలో ఉన్నందుకు అన్నింటినీ భరిస్తాననే భ్రమలు పెట్టుకోవద్దని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో చట్ట పరిధిలోనే అన్ని శిక్షలూ పడేట్లు చూస్తామని చెప్పారు. "ఈ విశృంఖలత్వాన్ని ఆపాలి. భవిష్యత్తులో ఇది తెలంగాణకు చీడ పురుగులా మారుతుంది. దీనిపై సభలో చర్చిద్దాం. ఒక చట్టాన్ని చేద్దాం. సభాపతి ఆదేశిస్తే సంబంధిత మంత్రి జర్నలిస్టు సంఘాలను పిలిచి మాట్లాడతారు. ఒక మంచి సంప్రదాయానికి తెలంగాణ వేదిక కావాలి. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమే" అన్నారు.

దుబాయ్ రికార్డులు ఉన్నాయ్

ఫాంహౌస్‌ల్లో డ్రగ్స్ పార్టీలు, కోళ్ల పందాలు సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జన్వాడ ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీలు,

ఫాంహౌస్‌ల్లో కోళ్ల పందాలు నిర్వహించిందెవరో తెలుసునన్నారు. దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకుని చనిపోయిన వ్యక్తి ఎవరికి మిత్రుడని సీఎం సీఎం ప్రశ్నించారు. మిత్రుడు చనిపోతే శవాన్ని కూడా ఇక్కడికి తీసుకురాకుండా దుబాయ్ వెళ్లి పైరవీలు చేసి అక్కడే దహనం చేయించిన చరిత్ర ఎవరిది అని అడిగారు. సదరు వ్యక్తి సభకు వస్తే అన్ని వివరాలు అప్పుడు చెబుతానన్నారు. మొత్తం రికార్డులు దుబాయ్ నుంచి తెప్పించానని, అన్ని గుట్లు, మట్లు తన దగ్గర ఉన్నాయని వ్యాఖ్యానించారు. సమయం, సందర్భం వచ్చినప్పుడు అన్నీ ముందు పెడతానని చెప్పారు.

అబద్ధాలు తిని బతుకుతున్నారా?

కేసీఆర్ కుటుంబం మొత్తం అబద్ధాల మీదే బతుకుతోందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా చిన్న సంఘటన జరిగితే దాన్ని తీసుకుని చిలువలు పలువలు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడైనా ఎవరైనా చనిపోయారని టీవీలు, పేపర్లలో వస్తే తలుపులు మూసుకుని తాండవం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేసే ఖర్చులకు పక్కాగా లెక్క ఉంటుందని రేవంత్ అన్నారు. కేసీఆర్ దేవుళ్లకు మొక్కుకుంటే వ్యక్తిగత విషయానికి ప్రభుత్వ సొమ్ము నుంచి మొక్కులు చెల్లించారని, కిలోల కొద్దీ బంగారం ఇచ్చారని ప్రస్తావించారు. కేసీఆర్ ఎక్కడికెళ్లినా చార్టెడ్ ఫ్లైట్‌లోనే తిరిగారని చెప్పారు.

భట్టివి తప్పుడు లెక్కలు

» రుణమాఫీ లెక్కలు నిజమని నిరూపిస్తే రాజీనామాలు చేస్తాం

» బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వేముల, పల్లా సవాల్

» కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యే మధ్య లోపాయికారి ఒప్పందం: వివేకానంద

» బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్





హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గాల వారీగా జరిగిన రుణమాఫీ ఇదంటూ అసెంబ్లీలో చెప్పిన వివరాలపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భట్టివి తప్పుడు లెక్కలని ఆక్షేపించారు. రుణమాఫీ లెక్కలు నిజమని నిరూపిస్తే తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామాలు చేస్తామని సవాల్ చేశారు. శాసనసభ, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు వేముల, పల్లా శనివారం మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో రూ.29 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని, కాంగ్రెస్ నాలుగు విడతల్లో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసిందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహించే బాల్కొండ నియోజకవర్గంలో కేసీఆర్ హయాంలో ఇచ్చిన రుణమాఫీ కంటే ఇప్పుడు ఎక్కువ రుణమాఫీ చేశామని ప్రభుత్వం నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాలు చేశారు. ఆరు గ్యారెంటీలు, హామీల అమలుపై ముఖ్యమంత్రి ప్రసంగంలో స్పష్టత ఇవ్వలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తవుతున్నా. గత. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇంకా ఎందుకు ఏడుస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ చావును కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ప్రతిపక్షనేతను సంప్రదించకుండా పీఏసీ ఛైర్మన్ పదవిని పార్టీ మారిన ఎమ్మెల్యేకి ఎలా ఇస్తారని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇక, జనగామ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలోనైనా సరే వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే అక్కడికక్కడే ముక్కునేలకు రాసి, శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రభుత్వం మార్చేసిందని.. ఇప్పుడు కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను రాజముద్ర నుంచి తీసెయ్యాలని చూస్తుందని.. అలా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహాలను మారుస్తామని, రాజముద్రను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీలు రూ.8వేల కోట్లు ఉండగా, 15 నెలల్లో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిందని వివరించారు. జర్నలిస్టులు రేవతి, తన్వియాదవ్‌పై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కల్పించుకొని.. ఆ వీడియోలను శాసనసభలో ప్రదర్శిద్దామని, సభ్యులు ఆ వీడియోను సమర్థిస్తే కేసులు తొలగిద్దామని బదులిచ్చారు. ఇక, బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య లోపకాయిరి ఒప్పందం ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న రేవంత్ రెడ్డి సభలో సీఎంగా కాకుండా పీసీసీ నేతలా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాగా, గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్‌గా మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి మాట్లాడాకా... తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే హరీశ్ రావు కోరగా స్పీకర్ అవకాశం ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

'పునర్విభజన'పై అన్ని పార్టీలతో చర్చిద్దాం

» జానారెడ్డితో భేటీలో డిప్యూటీ సీఎం భట్టి

» త్వరలో వేదిక, సమయం ఖరారు



మాజీ మంత్రి కే జానారెడ్డితో భేటీ అయిన ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని పార్టీలతో చర్చిద్దామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ అంశంపై చర్చించే వేదిక, సమయాన్ని ఖరారు చేయడానికి శనివారం ఆయన మాజీ మంత్రి కే జానారెడ్డి ఇంటికి వెళ్లి భేటీ అయ్యారు. ఇరువురు కొంత సేపు చర్చించుకున్నారు. అఖిలపక్ష సమావేశం నిర్వహణకు సచివాలయం లేదా పూలే ప్రజా భవన్‌లో ఏదో ఒక దానిని ఖరారు చేయాలన్న యోచనకు వచ్చారు. పునర్విభజనపై అఖిల పక్షంతో చర్చించే బాధ్యతలను భట్టివిక్రమార్క, జానారెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డి అప్పగించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఈ భేటీ జరిగింది. వీరిద్దరూ కలిసి ఇప్పటికే రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ కూడా విడుదల చేశారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని పార్టీల నాయకులతో చర్చించి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలన్న నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకులతో శనివారమే ఫోన్‌లో మాట్లాడారు. వేదిక, సమయంపై వారి అభిప్రాయాలు తీసుకున్నారు. వీటిని త్వరలోనే ఖరారు చేస్తామని వెల్లడించారు.

కేంద్రం ఇళ్లు ఇచ్చినా ఇవ్వకున్నా సంతోషమే..!

» ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంతైనా భరిస్తాం

» 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి పొంగులేటి



హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం రాష్ట్రానికి ఇళ్లు ఇస్తే సంతోషమని.. ఇవ్వకపోయినా డబుల్ సంతోషమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం అసెంబ్లీ ఆవరణలో మంత్రిని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన అంశంపై మాట్లాడారు. కేంద్రం ఇళ్లను ఇచ్చినా ఇవ్వకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని చెప్పారు. ఈ విషయంలో ఏ మాత్రం వెనుకడుగు వేసేది లేదన్నారు. పేదల కోసం ఎంత భారమైనా భరిస్తామని స్పష్టం చేశారు.

హైవేలకు అటవీ అనుమతుల్లో జాప్యంపై సీఎంవో ఆరా!

హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అటవీ అనుమతుల్లో జాప్యంతో దాదాపు 13 జాతీయ రహదారుల పనులకు అంతరాయం కలుగుతోందంటూ శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'అటవీ అనుమతుల్లో జాప్యం' కథనంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఆరా తీసింది. సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకుంది. అనుమతుల కోసం ఎదురుచూస్తున్న పెండింగ్ ప్రాజెక్టుల వివరాల జాబితాను తెప్పించుకుంది. ఏ ప్రాజెక్టు విషయంలో ఏయే రకమైన అనుమతులు పెండింగ్ ఉన్నాయి, వాటి కోసం ఎంత సమయం పడుతుందనే దానిపై చర్చించినట్టు సమాచారం. అలాగే అటవీ అనుమతుల కోసం మరోమారు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖలను సంప్రదించి, అనుమతులు వచ్చేలా మార్గం సుగమం చేసుకునే మార్గలపై దృష్టి కేంద్రీకరించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

పథకాల సమాచారం వెల్లడిస్తాం

సమగ్ర వివరాలతో ప్రజల ముందు ఉంచుతాం.. బీఆర్‌ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనం

» ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం: భట్టి

» ట్రోల్స్ చేసేవారిని మా కార్యకర్తలు చూసుకుంటారు: వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమగ్ర సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతామని, శాసన సభ ప్రాంగణంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. శనివారం శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు భట్టి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వర్సిటీలు, విద్యా వ్యవస్థను గాలికొదిలేశారని మండిపడ్డారు. తాము 15 నెలల్లో 11 వేల మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామని, 12 మంది వీసీలను నియమించామని వెల్లడించారు. హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ ఛార్జీలను, 200 శాతం కాస్మెటిక్ ఛార్జీలను పెంచామని తెలిపారు. చాకలి ఐలమ్మ యూనివర్సిటీని ప్రపంచంలోనే గొప్ప వర్సిటీగా తీర్చిదిద్దనున్నామని, రూ.15 కోట్లతో చారిత్రక భవనాలను పునరుద్ధరిస్తూ, రూ.540 కోట్లతో కొత్త భవనాలను కడుతున్నామని వెల్లడించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా గురుకులాలను కడుతున్నామని చెప్పారు. 2018లో రూ.లక్ష రుణమాఫీని ఐదు వాయిదాల్లో చేస్తే.. తాము రూ.2 లక్షలదాకా రుణమాఫీని ఏకకాలంలో చేశామని చెప్పారు. ప్రధానంగా విపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో 2018లో ఎంత రుణమాఫీ జరిగింది..? రూ.2 లక్షల దాకా రుణమాఫీ కింద తాము ఎంత మేలు చేశామనే అంశాన్ని గణాంకాలతో సహా వివరించారు. శాసనసభ ప్రాంగణంలో రైతు రుణమాఫీ, రైతు భరోసాకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం వివరాలను లెక్కలతో సహా ఎమ్మెల్యేలకు ఇస్తామని భట్టి తెలిపారు.

జగదీశ్‌రెడ్డి హావభావాలు అహంకారపూరితం: శ్రీధర్‌బాబు

ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అసెంబ్లీ ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్‌రెడ్డి మాట్లాడిన రికార్డులను పరిశీలించావని.. ఆయన మాటతీరు, హావభావాలు అహంకారపూరితంగా ఉన్నాయని అన్నారు. అందుకే తమ సభ్యులు అభ్యంతరాలు తెలిపారని చెప్పారు. శాసన సభ సభ్యుడిపై అనర్హత వేటు అన్నది స్పీకర్ తీసుకునే నిర్ణయమని అన్నారు. కాగా, ఫార్ములా-ఈ రేసును హైదరాబాద్‌లో నిర్వహించడాన్ని తాము ఎన్నడూ తప్పు పట్టలేదని, రేసుకు చెల్లింపులు జరిపిన విధానాన్నే తప్పుబట్టామన్నారు. హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు ఏప్రిల్ 19న ప్రకటిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న భారత్ సమ్మిట్.. ఏప్రిల్ నెలాఖరులో జరిగే అవకాశం ఉందన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీల కంటే మెరుగ్గా ప్రభుత్వ కాలేజీలను నడుపుతామని సభలో శ్రీధర్‌బాబు ప్రకటించారు. బీఆర్ఎస్ సర్కారు ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో రూ.8 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ తాము ప్రణాళికాబద్ధంగా చెల్లింపులు చేస్తున్నామని చెప్పారు.

విందులిచ్చి.. నీళ్లొదిలేశారు: ఉత్తమ్

బీఆర్ఎస్ చేతకానితనం, అసమర్థత వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శాసన సభలో విమర్శించారు. ప్రగతి భవన్‌లో విందులు చేసుకుని శ్రీశైలం నుంచి ఏపీకి నీటి తరలింపునకు అంగీకారం తెలిపారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిగిందని, పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 88 వేల క్యూసెక్కులకు పెంచుకున్నారని విమర్శించారు. ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తే.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 299 టీఎంసీలు తెలంగాణకు చాలని, 512 టీఎంసీలు ఏపీకి తీసుకెళ్లేలా సంతకాలు చేసింది ఎవరని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కృష్ణా నీటి కోసం కృష్ణా ట్రైబ్యునల్‌లో న్యాయ పోరాటం చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎక్కడా బయటపెట్టలేదని వెల్లడించారు. తాము శాస్త్రీయంగా కులగణన చేశామని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామని ఉత్తమ్ వెల్లడించారు.





మేం చేసిన అప్పు 4,500 కోట్లే: వెంకట్‌రెడ్డి



సోషల్ మీడియాలో తమపై ట్రోల్స్ చేసేవారి సంగతి ఇకపై తమ కార్యకర్తలే చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. శ్రీశైలంలో చిన్న మాట దొర్లితే ఉద్దేశపూర్వకంగా తనను ట్రోల్ చేశారని చెప్పారు. ఆ రోజు తాను చిన్న సమోసా తప్ప ఏమీ తినలేదనీ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ ప్రసంగంలో అప్పులు, వడ్డీ లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారని అన్నారు. ఈ 15 నెలల్లో తాము చేసిన అప్పు రూ.4,500 కోట్లేనన్నారు. కాగా, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఏకకాలంలో రూ.21 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని మంత్రి వెంకట్‌రెడ్డి సభలో మాట్లాడారు.

శ్రీధర్‌బాబు వస్తుంటే సీఎం వచ్చినంత హంగామా

మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీకి వస్తుంటే సీఎం వచ్చినంత హంగామా ఉంటోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సరదాగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి శ్రీధర్‌బాబు వచ్చిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన శ్రీధర్‌బాబుపై సరదా వ్యాఖ్య చేశారు. దీంతో అక్కడ ఉన్న అసెంబ్లీ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా నవ్వారు. 'వెంకన్న నాపై అభిమానంతో అలాగే అంటారు.. మీరు పట్టించుకోవద్దు..' అని శ్రీధర్ బాబు సరదాగా వారినుద్దేశించి అన్నారు.

సోషల్ మీడియాకు కట్టడి అవసరం : సీతక్క

సోషల్ మీడియాకు కట్టడి అవసరమని మంత్రి సీతక్క అన్నారు. ఈ మీడియా ద్వారా బీఆర్ఎస్ చల్లిన బురదను కడుక్కోవడమే తమ వంతు అవుతోందన్నారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే కష్టమని, అలాంటిది ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చిన తమను సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి సభలో మాట్లాడటం తమకు ఎంతో ఊరట ఇచ్చిందన్నారు. సోషల్ మీడియాలో తన ఫొటోలను మార్ఫింగ్ చేసి, మానసికంగా ఇబ్బంది పెట్టారని అన్నారు.



సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుర్చీలు

నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు ముఖ్యమంత్రి రేవంత్

» రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

» 50 వేల మందితో సభ.. అధికారుల ఏర్పాట్లు

జనగామ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆదివారం రానున్నారు. నియోజకవర్గంలో రూ. 800 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నాయి. సీఎం సభ కోసం జనాన్ని తరలించేందుకు అధికారులు 260 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేస్తున్నారు. సభకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు సీఎం రేవంత్ చేరుకుంటారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేస్తారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. వీటితో పాటు రూ.245.25 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీని ప్రారంభిస్తారు. అనంతరం 3.10 గంటలకు శివునిపల్లి హెలీప్యాడ్ నుంచి బేగంపేటకు తిరుగు ప్రయాణమవుతారు.

కొత్త బడ్జెట్ 3.10-3.15 లక్షల కోట్లు?

ప్రస్తుత బడ్జెట్‌కు 7% మేర పెంచి రూపకల్పన

» వాస్తవ రాబడుల ఆధారంగా తుదిరూపు



హైదరాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రానున్న ఆర్థిక సంవత్సరానికి (2025-26) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ రూ.3.10 లక్షల కోట్ల నుంచి రూ.3.15 లక్షల కోట్ల మధ్యలో ఉండొచ్చని సమాచారం. ప్రస్తుత (2024-25) బడ్జెట్‌కు దాదాపు 7 శాతం మేర పెంచి ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది. వివిధ ప్రభుత్వ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలు, డిమాండ్లు, పథకాల వారీగా ఆవశ్యకత, ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు, గ్యారెంటీలు వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ భారీ పద్దుకు రూపకల్పన చేసింది. ఇప్పటికే మంత్రులు, అధికారులు బడ్జెట్ వాస్తవాల ఆధారంగా ఉంటుందంటూ ప్రకటించారు. అంటే.. వాస్తవ రాబడులు, అప్పులను పరిగణనలోకి తీసుకుని, బడ్జెట్‌కు రూపమిచ్చారు. 2024-25లో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కానీ, ఈ జనవరి నాటికి రూ.1,78,947 కోట్లు వ్యయమయ్యాయి. మొత్తం అంచనా వ్యయం రూ.2,54,431 కోట్లలో ఇది 70.33 శాతం. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.2.20 లక్షల కోట్ల వరకు ఉందని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ వాస్తవ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత బడ్జెట్ రూ.2,91,159 కోట్లను రూ.2.75 లక్షల కోట్లకు సవరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అందుకే ఈసారి బడ్జెట్‌ను కూడా ఆచితూచి రూపొందించినట్లు ఆ వర్గాలు వివరించాయి. వాస్తవ రాబడులు ఎంత మేర ఉంటాయి, జీఎస్‌డీపీ ఎలా ఉంటుంది, అప్పులు ఎంత మేర తీసుకునే అవకాశం ఉంటుందన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత బడ్జెట్‌కు 7 శాతం మేర పెంచి రూ.3.10 - 3.15 లక్షల కోట్ల మేర రూపొందించిందని సమాచారం. ఇందులో ప్రధానంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలకే పెద్దపీట వేసినట్లు తెలిసింది. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతు భరోసా, రైతు బీమా, వరి పంటకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ వంటి పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, దాని అనుబంధ శాఖలకు రూ.70 వేల కోట్ల మేర నిధులను కేటాయించింది. కానీ... ఈసారి రైతు పంటల రుణమాఫీ వంటి భారీ పథకం ఉండదు. దీనికే ప్రభుత్వం రూ.20 వేల కోట్లకు పైగా వ్యయం చేసింది. ఈసారి ఈ భారం ఉండకపోయినా వ్యవసాయ శాఖ పరిధిలోని పథకాలకు నిధులను సర్దాల్సి వస్తోంది. పైగా వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న సాగునీటి పారుదల శాఖ ఈసారి రూ.26 వేల కోట్లు కేటాయించాలంటూ ప్రతిపాదించింది. ఈ దృష్ట్యా వ్యవసాయం, దాని అనుబంధ శాఖలకు భారీగానే కేటాయింపులు ఉండనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా సంక్షేమ శాఖలకూ ఎప్పటి మాదిరిగానే భారీగా నిధులు కేటాయించాల్సి వస్తోంది. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలుమార్లు అధికారులను ఆదేశించారు. ఈ దృష్ట్యా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కు ప్రాధాన్యమిస్తూ నిధుల కేటాయింపు ఉంటుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టింది. బీసీలు 56 శాతానికి పైగా ఉన్నట్లు సర్వేలో తెలిసింది. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయబోతోంది. ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ పరిధిలో పలు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖకు ఈసారి భారీ కేటాయింపులు ఉంటాయని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. ఇవి కాకుండా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, రీజినల్ రింగు రోడ్డు, మెట్రో రైలు రెండో దశ వంటి ప్రతిష్ఠాత్మక పథకాలకూ ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశాలున్నాయి. రీజినల్ రింగు రోడ్డుకు రూ.1,525 కోట్లను రోడ్లు భవనాల శాఖ ప్రతిపాదించింది. ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో ఈ నిధులు కేటాయించనుంది. మెట్రో రైలు రెండో దశ పనుల కోసం ప్రభుత్వం తన వాటా కింద 30 శాతం నిధులు కేటాయించాలన్న ఆలోచనలో ఉంది. ఇందులో భాగంగా కొత్త బడ్జెట్‌లో కొంతమేర నిధులు కేటాయించే అవకాశాలున్నాయి.

రాయలసీమ ఎత్తిపోతలకు.. పర్యావరణ అనుమతి నిరాకరణ

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖలు రాశారు. నేరుగా కలిసి, ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. దీంతో.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతిని నిరాకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను అక్రమంగా తరలించడానికి చేపట్టిన ఈ పథకానికి పర్యావరణ అనుమతి నిరాకరించడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమంటూ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. "ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కృష్ణా జలాలపై ఏ ప్రాజెక్టును నిర్మించాలన్నా.. కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) డీపీఆర్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) క్లియరెన్స్, టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ(టీఏసీ) సాంకేతిక అనుమతి, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరి. నీటి కేటాయింపులు లేకుండా ఏ విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడతారు?" అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాలపై విచారణ కీలక దశలో ఉన్న సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి తెలంగాణ నీటి వాటాను కాపాడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతలకు వ్యతిరేకంగా ఎన్‌జీటీలోనూ పోరాటం చేస్తున్నామని, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించడానికి ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలను వినిపిస్తున్నామని వివరించారు. తెలంగాణ వాదనతో అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదం చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం రాష్ట్రాలవారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుందని, ఇది కూడా పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. "రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కలిశాం. వాస్తవాలను వివరించాం. ఎన్‌జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి, రాయలసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మిస్తోందనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం వల్లే.. పర్యావరణ అనుమతి ఆగిపోయింది. రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకోకపోతే తెలంగాణలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తేవి" అని వ్యాఖ్యానించారు.

ఫ్యూచర్ సిటీకి సమీపంలో..

మరో 821 ఎకరాల భూసేకరణ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ఫ్యూచర్ సిటీని నిర్మాణానికి వడివడిగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం.. ప్రతిపాదిత గ్రామాలకు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూసేకరణ చేపడుతోంది. ఫ్యూచర్‌సిటీ పరిధిలోని కందుకూరు మండలం తిమ్మాయిపల్లిలో 366.04 ఎకరాలు, కొంగర కుర్ధులో 277 ఎకరాలు కలిపి.. మొత్తం 643 ఎకరాల భూసేకరణకు జిల్లా కలెక్టర్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. తాజాగా ఫ్యూచర్ సిటీకి సమీపంలోని యాచారం మండలం మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు కోసం 821.11 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో అధికశాతం అసైన్డ్ భూములే ఉన్నాయి. సర్వే నంబరు 19, 127లతోపాటు సమీపంలోని మరికొన్ని సర్వేనంబర్లలో భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులో సింహభాగం సర్వేనంబరు 19లో 375.27 ఎకరాలు, సర్వేనంబరు 68లో 188.3 ఎకరాలు, సర్వేనంబరు 127లో 113.34 ఎకరాల భూములు ఉన్నాయి. వీటి చుట్టుపక్కల పట్టాభూములు కలిపి.. పలు సర్వే నంబర్ల నుంచి కూడా మరికొంత భూమిని ప్రభుత్వం సేకరిస్తోంది. ఫ్యూచర్ సిటీకి ఆనుకుని ఉన్న మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు భారీ భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన సర్కారు.. త్వరలో ఈ గ్రామాన్ని కూడా ఫ్యూచర్ సిటీలో కలిపేయోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇటీవలే మొండిగౌరెల్లికి చెందిన నేతలు కొందరు తమ గ్రామాన్ని కూడా ఫ్యూచర్ సిటీలో కలపాలంటూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కాగా.. ఫ్యూచర్ సిటీ పరిధిలో మరింత భూసేకరణకు నోటిఫికేషన్లను సిద్ధం చేస్తున్నారు. త్వరలో కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో 600 ఎకరాలు, పంజాగూడలో 300ఎకరాల భూసేకరణకు అధికారులు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.